ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

21-2-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 21, పేజీలు : 10+4 వెల : 6.50


తారకరత్నకు కన్నీటి వీడ్కోలు

మహాప్రస్థానంలో ముగిసిన అంత్యక్రియలు



6లో



## యుద్ధభూమి ఉక్రెయిన్‌లో
# జోబైడెన్ పర్యటన

**క్యీవ్, ఫిబ్రవరి 20:** రష్యా దండయాత్రతో రక్తమోడుతున్న దేశంలో హఠాత్తుగా అగ్రరాజ్యం అధ్యక్షుడు జోబైడెన్ పర్యటించడంప్రపంచ దేశాలను ఒక్కసారిగా ఆశ్చర్యపరిచింది. హఠాత్తుగా ఉక్రెయిన్ అధ్యక్ష భవనంలో ప్రత్యక్షం అయిన జోబైడెన్ జెలెన్‌స్కీతో చర్చలు జరిపారు. అంతేకాకుండా 50కోట్ల డాలర్ల అమెరికా సాయం ప్రకటించారు. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా జోబైడెన్ పర్యటించి జెలన్‌స్కీకి తమ మద్దతునుప్రకటించడంతోపాటు భవిష్యత్తులో కూడా ≫2



# మోడీకి మేఘాలయ సిఎం షాక్!
## ప్రధాని ఎన్నికల ర్యాలీకి అనుమతి నిరాకరణ

**షిల్లాంగ్, ఫిబ్రవరి 20:** ప్రధాని నరేంద్ర మోడీకి మేఘాలయ ప్రభుత్వం షాకిచ్చింది. ఫిబ్రవరి 24న టురలో పిఎం సంగ్మా స్టేడియంలో నిర్వహించే ఎన్నికల ర్యాలీకి అనుమతి నిరాకరించింది. ఈ స్టేడియంలో ఇంకా పనులు పూర్తి కాలేదని, కన్‌స్ట్రక్షన్ మెటీరియల్ కూడా అక్కడే ఉందని పేర్కొంది. ప్రధాని సభకు జనం భారీగా తరలివస్తారు కాబట్టి ఈ స్టేడియానికి ఆ సమర్థ్యం లేదని, మెటీరియల్‌కు కూడా భద్రతా ఉండదని వివరణ ఇచ్చింది. మోడీ సభకు వేదికను మార్చుకుంటే అనుమతి ఇస్తామని మేఘాలయ క్రీడా శాఖ చెప్పింది. అలోత్‌గ్రే క్రికెట్ స్టేడియంలో ర్యాలీ నిర్వహించుకోవచ్చని పేర్కొంది. ఈ వ్యవహారంపై బిజెపి జాతీయ కార్యదర్శి ఈశాన్య ≫2


## హైదరాబాద్‌లో గ్లాండ్ ఫార్మా
# రూ. 400కోట్ల పెట్టుబడి
### మంత్రి కెటిఆర్‌తో సమావేశం అనంతరం సంస్థ ఎండి ప్రకటన


మంత్రి కెటిఆర్‌తో గ్లాండ్ ఫార్మ ఎండి

**హైదరాబాద్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని జినోమ్ వ్యాలీలో ప్రముఖ ఫార్మా కంపెనీ గ్లాండ్ ఫార్మా తన కార్యకలాపాలను విస్తరించనుంది. కొత్తగా రూ.400కోట్ల రూపాయలను పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించింది. మరో 500 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని కంపెనీ తెలిపింది. సోమవారం ఐటి,పరిశ్రమల మంత్రి కె.తారకరామారావుతో గ్లాండ్ ఫార్మా ఎండి, సిఈఓ శ్రీనివాసరావు సమావేశం అయ్యారు. అనంతరం సంస్థ ఈ నిర్ణయాన్ని ప్రకటించింది. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్‌రంజన్, లైఫ్‌సైన్సెస్ అధికారి శక్తి ఎం నాగప్పన్‌లు ఉన్నారు. సంస్థ సిఈఓ మాట్లాడుతూ శామిర్‌పేటలో మా బయో సిడిఎంఓ సౌకర్యాలను విస్తరించడం ద్వారా ప్రపంచఔషధ అవసరాలకు రాష్ట్రాన్ని హబ్‌గా మార్చాలనే ఆలోచనతో తెలంగాణ ప్రభుత్వంతో సహకరించడం తమకు సంతోషంగా ఉందన్నారు. రూ.400కోట్ల రూపాయల పెట్టుబడిపెట్టనున్నట్లు, దీని ద్వారా సుమారు 500 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. మంత్రి కె.తారాకరామారావు మాట్లాడుతూ గ్లాండ్ ఫార్మ రూ.400కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టడం సంతోషకరంగా ఉందన్నారు. బయోలాజికల్స్, బయో సిమిలర్, యాంటిబాడీస్, రీకాంబినేంట్ ఇన్సులెన్స్ వంటి అధునాత రంగాలపై దృష్టిసారించడం సంతోషంగా ఉందన్నారు. తమ నాయకత్వాన్ని నమ్మి పెట్టుబడి పెట్టడం సంతోషంగా ఉందన్నారు. ఈ విస్తరణ నిజంగానే నగరం, జినోమ్ వ్యాలీలో లైఫ్ సైన్సెస్ ఏకో సిస్టం సామర్థ్యానికి ఇదొక నిదర్శనం అని మంత్రి కెటిఆర్ అన్నారు.

ఆర్టీసీకి లహరి ఎసి స్లీపర్ బస్సులు 2లో

## మెదక్ జిల్లాలో కస్టడీ మృతిపై
# హైకోర్టు సీరియస్!
### సుమోటోగా విచారణకు స్వీకరణ
### నేడు సిజె నేతృత్వంలో విచారణ



**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన మెదక్ జిల్లా కస్టడీ మరణంపై హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ కేసుపై మీడియాలో వచ్చిన వార్తలపై స్పందించిన హైకోర్టు సుమోటోగా విచారణకు స్వీకరించింది. దీనిపై చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం నాడు విచారణ చేయనుంది. మెదక్ జిల్లాలో సంచలనం రేపిన ఖదీర్ ఖాన్ (37) అనే చిరు వ్యాపారి కస్టడీ మరణం పోలీసుల మెడకు ఉచ్చులా బిగుసుకుంటోంది. స్నాచింగ్ కేసులో అనుమాని తుడుగా వున్న ఖదీర్ ఖాన్‌ను మెదక్ పట్టణ పోలీసులు గత నెల అదుపులోకి తీసుకుని ఐదు రోజుల పాటు చిత్రహింసలకు గురిచేసినట్లు అభియోగాలు రావడం తెలిసిందే. అనంతరం అతను ఎలాంటి నేరం చేయలేదని తెలియడంతో మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచి కుటుంబ సభ్యులకు అప్పగించారు. అయితే అప్పటికే తీవ్రమైన అనా రోగ్యంతో వున్న ఖదీర్ ఖాన్‌ను పోలీసులు ఎలాంటి వైద్యం అందించకపోగా ఏవో మాత్రలు ఇచ్చి వీటిని వాడమని కుటుంబ సభ్యులకు చెప్పారు. ఖదీర్ ఖాన్‌ను ఏ ఆ సుపత్రికి తీసుకు వెళ్లవద్దని పోలీసులు బెదిరించడంతో కుటుంబ సభ్యులు భయంతో మౌనంగా వున్నారు. కాగా ఇంట్లో నాలుగు రోజులు వున్న తరువాత ఖదీర్ ఖాన్ ఆ రోగ్యం మరింత క్షీణించడంతో కుటుంబ సభ్యులు గాంధీఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ నాలుగు రోజుల పాటు చికిత్స పొందిన తరువాత ఖదీర్‌ఖాన్ చనిపోయా డు. కాగా ఖదీర్ ఖాన్ చనిపోయిన తరువాత అతని భార్యసిద్దేశ్వరి ఇతర కుటుంబ సభ్యులు, గాంధీ వైద్యులు చెప్పేంత వరకు ఈ విషయం వెలుగు చూడలేదు. దీం తో ఖదీర్ ఖాన్ కస్టడీ మరణం ఒక్కసారిగా సంచలనం రేపింది. ఇదే సమయంలో ఖదీర్ ఖాన్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో తనను పోలీసులు ఎలా చిత్రహింసలకు గురిచేసిందనే విషయాన్ని వీడియో ద్వారా వెల్లడించడం మరింత సంచలనం రేపింది. దీని తరువాత దీనిపై ఖదీర్ ఖాన్ బంధువులు నేరుగా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో మొదట ≫2

## కరెంటు కొరత ఉన్న రాష్ట్రాలకు
# 4500 మెగావాట్ల సరఫరా



### వేసవిలో 225 గిగావాట్ల డిమాండ్
### ఐదేళ్ల పాటు సప్లై చేసేందుకు ఐదు సంస్థలకు గ్రీన్‌సిగ్నల్

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** దేశంలోని విద్యుత్ కొరతను ఎదుర్కొంటున్న తెలంగాణతో పాటు, వివిధ రాష్ట్రాలకు చేయూత నిచ్చేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. ఈ వేసవి కాలంలో దేశ వ్యాప్తంగా 225 గిగావాట్ల మేర విద్యుత్‌కు డిమాంట్ ఏర్పడుతుందని అంచనా. ఈ నేపథ్యంలో ప్రధానంగా రానున్న వేసవి తీవ్రతను అధికమించేందుకు కొరత తీవ్రంగా ఉన్న రాష్ట్రాలకు 4500 మెగావాట్ల విద్యుత్‌ను సరఫరా చేయనుంది. ఈ మేరకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వీటి వివరాలను వెల్లడించారు. మధ్యకాలిక, లేదా ఐదేళ్ల పాటు విద్యుత్ కొనుగోలు ఒప్పందం ప్రకారం ఏప్రిల్ నెల నుండి సరఫరాను ప్రారంభించనున్నాయి. ఇందుకుగాను ఇప్పటికే కేంద్రం బిడ్లను అహ్వానించగా వివిధ రాష్ట్రాల విద్యుత్ ఉత్పత్తి సంస్థలు 3910 మెగావాట్ల కరెంటును సరఫరా చేసేందుకు ముందుకువచ్చాయి. వీటిలో తమిళనాడు జనరేషన్ మరియు డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ 1500 మెగావాట్లు, న్యూఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ 250 మెగావాట్లు, గుజరాత్ ఉర్జా వికాస్ నిగమ్ లిమిటెడ్ 1000 మెగావాట్లు, మహారాష్ట్ర స్టేట్ ఎలక్ట్రిసిటీ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ 500 మెగావాట్లు, మధ్యప్రదేశ్ పవర్ మేనేజ్‌మెంట్ కంపెనీ 660 మెగావాట్ల మేర విద్యుత్‌ను సరఫరా చేయనున్నాయి. ఈ పథకంలో మరిన్ని రాష్ట్రాలు చేరే అవకాశం ఉన్నందున మొత్తంగా 4500 మెగావాట్ల విద్యుత్‌ను సరఫరా చేసేందుకే కేంద్రం ప్రాధాన్యతనిచ్చింది. పవర్ ఫ్యాక్టర్ కరెక్షన్ (పిఎఫ్‌సి) లిమిటెడ్‌కు చెందిన పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ పిఎఫ్‌సి కన్సల్టింగ్ లిమిటెడ్ ను నోడల్ ఏజెన్సీగా నియమించింది. ఇది డిమాండ్ అగ్రిగేటర్‌గా వ్యవహరిస్తూ టారిఫ్ ఆధారిత పోటీ బిడ్డింగ్ ద్వారా విద్యుత్ సరఫరాను చేయనున్నాయి. కాగా అర్హత పొందిన ఆయా జెన్‌కోలకు ≫2

## ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు:
# 26న సిసోడియా విచారణ
### మాగుంట రాఘవకు రెండు వారాల రిమాండు

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలోఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియాను ఈ నెల 26వ తేదీన విచారించాలని సిబిఐ నిర్ణయించింది. ఈమేరకు సిసోడియాకు సిబిఐ అధికారులు సోమవారం సమన్లు జారీ చేశారు. ఇంతకు ముందు జరిగిన పరిణామాల మేరకు సిసోడియాను సిబిఐ అధికారులు ఆదివారం విచారించాల్సి వుంది. ఢిల్లీ రాష్ట్ర బడ్జెట్ రూపకల్పనలో తాను బిజీగా వున్నందున ఆదివారం నాటి విచారణకు రాలే నని, ఇందుకు బదులు నెలాఖరులోగా మరో తేదీని ఎంచుకోవాలని, అప్పుడు తప్పకుండా విచారణకు వస్తానని సిసోడియా సిబిఐని కోరడం తెలిసిందే. సిసోడియా విజ్ఞప్తి మేరకు సిబిఐ అధికారులు సోమవారం నాడు మరోసారి సమన్లు జారీ చేసి 26వ తేదీన విచారణకు రావాలని కోరారు. సిబిఐ సమన్లు ≫2

# మోటార్లకు మీటర్లు పెడతామన్నది కెసిఆరే
### రుణం ఇవ్వాలని కేంద్రానికి లేఖ రాసిన మాట వాస్తవం కాదా?
### రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన నిధులపై ప్రభుత్వం చెబుతున్న లెక్కలన్నీ తప్పే
### నిరూపించేందుకు నేను సిద్ధం.. బహిరంగ చర్చకు సిద్ధమా?
### సిఎం కెసిఆర్‌కు బండి సంజయ్ ఛాలెంజ్


వరంగల్‌లో సోమవారం మీడియాతో సంజయ్

**ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:** వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడతాం..రుణాలవ్వండి అంటూ రాష్ట్ర ప్రభుత్వమే కేంద్రానికి లేఖ రాసిందని బిజేపి రాష్ట్ర అధ్యక్షులు,ఎంపీ బండి సంజయ్ కుమార్ చెప్పారు. అయినప్పటికీ కేంద్రమే మోటార్లకు మీటర్లు పెట్టాలంటూ బెదిరిస్తోందంటూ ముఖ్యమంత్రి,మంత్రులు చెప్పడం సిగ్గు చేటన్నారు.బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుపైనా రాష్ట్ర ప్రభుత్వం చెప్పేవన్నీ పచ్చి అబద్దాలేనని అన్నారు. కేంద్రం తెలంగాణకు ఇస్తున్న నిధుల విషయంలో ముఖ్యమంత్రి చెప్పేవన్నీ అబద్దాలేనన్నారు. ఈ మూడు అంశాలపై బహిరంగ చర్చకు తాము సిద్ధం కావాలని సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి కేసిఆర్‌కు దమ్ముంటే డేట్, టైం, ఫిక్స్ చేసి నా సవాల్‌ను స్వీకరించాలని ఛాలెంజ్ విసిరారు. ఈ నెల 5న కార్యకర్తలతో కలిసి వెళుతున్న ఈటల రాజేందర్‌పై విచాక్షణా రహితంగా బీఆర్‌ఎస్ గుండాలు చేసిన దాడులు చేసే క్రమంలో అడ్డుకున్న బిజెపి కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేసి జైలుకు పంపిన సంగతి తెలిసిందే. జైలునుండి విడుదలై వచ్చిన ఆయా కార్యకర్తలను పరామర్శించేందుకు ≫2




# మెడికల్ కాలేజీల్లో 1400 పోస్టుల భర్తీ

## 30 నుంచి 60 శాతానికి పెరిగిన సర్కార్ ఆసుపత్రుల్లో ప్రసవాలు: ఆరోగ్య మంత్రి హరీష్ రావు



సోమవారం హైదరాబాద్‌లో మాట్లాడుతున్న మంత్రి హరీష్

**హైదరాబాద్ (చార్మినార్), ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వైద్య కళాశాలల్లో 1400 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను త్వరలో భర్తీ చేయనున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. పాతబస్తీలోని పెట్లాబుర్జు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో సోమవారం జరిగిన ఇన్‌ఫెక్షన్ నివారణ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ మాతా శిశు మరణాల విషయంలో రాష్ట్రం చాలా మెరుగైనదని తెలిపారు. అదే విధంగా రాష్ట్రంలో మాతా శిశు సంరక్షణ ఆసుపత్రుల సంఖ్యను పెంచనున్నట్లు ఆయన తెలియజేశారు. ప్రసవం అనంతరం బాలింతలకు ఏవైనా ఇన్‌ఫెక్షన్‌లు ఉన్నాయో పరిశీలించిన తరువాతే ఇంటికి పంపించాలని ఆయన వైద్యులకు సూచించారు. వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది మరింత కష్టపడి పనిచేసి రాష్ట్రాన్ని దేశంలో ప్రథమ స్థానంగా నిలపాలని ఆయన పిలుపునిచ్చారు. కాగా ప్రాథమిక స్థాయిలోనే ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే గర్భిణీల సమస్యలను గుర్తించి వైద్యం అందించితే మరణాల సంఖ్య తగ్గించవచ్చని ఆయన వైద్యులకు సూచించారు. తెలంగాణలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల శాతం 30 నుంచి 60 శాతానికి పెరిగిందని మరిన్ని వైద్య సేవలు అందించేందుకుగాను 1400 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను త్వరలోనే భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో న్యూట్రిషియన్ కిట్‌లను సైతం అందుబాటులోకి తీసుకువస్తున్నామని ఆయన తెలిపారు. ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలు ఇంకా ఏమైనా కావాలంటే ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంఈ రమేష్ రెడ్డి, ఉస్మానియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నాగేందర్, పెట్లాబుర్జు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ మాలతితో పాటు పలువురు పాల్గొన్నారు.

# మోటార్లకు మీటర్లు పెడతామన్నది కెసిఆరే

>> ఈ రోజు బండి సంజయ్ హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు క్రిష్ణారెడ్డి,మాజీ ఎమ్మెల్యే బిక్షపతి, రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేష్ రెడ్డితో సహా స్థానిక నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ నెల 5న నియోజకవర్గంలో పర్యటిస్తున్న స్థానిక ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై బీఆర్ఎస్ గూండాలు దాడి చేసే క్రమంలో అడ్డుకున్న బిజెపి కార్యకర్తలపై పోలీసులు కేసులు పెట్టి జైలుకు పంపడం సిగ్గు చేటు. జరిగిన సంఘటన మొత్తం తెలంగాణ సమాజం చూసింది. టాస్క్ ఫోర్స్ సీఐ వెంకటేశ్వర్లు సహా కొందరు పోలీసులు బిజెపి కార్యకర్తలపై విచక్షణ రహితంగా కొడతారా? కొట్టే అధికారం మీ కెవరు ఇచ్చారన్నారు. ఇంకెన్నేళ్లు గుండాయిజం చేస్తారు ? మీరే గుండాలకు ఫాల్తుగాళ్లకు తుపాకి లైసెన్సులిచ్చి భూదందాలు, లంగ, దొంగ దందాలు చేయమని చెబుతారు. ప్రశ్నించే కార్యకర్తలపై దాడులు చేసి రౌడీ షీట్ ఓపెన్ చేస్తారా అన్నారు. బీఆర్ఎస్ ఉండేది మరో మూడు నెలలే బిజెపి కార్యకర్తలను కొట్టిన ఏ పోలీసుల సంగతి చూస్తాం.. వాళ్లది ఇక బిచ్చపు బతుకులే పర్యవసానాలు తీవ్రంగా ఎదుర్కోక తప్పదన్నారు. మాకు లాఠీ చార్జీలు, కేసులు, జైలుకు పోవడం మాకు కొత్త కాదు... ప్రజలను కాపాడుకోవడానికి పార్టీ సిద్ధాంతాల కోసం బరాబర్ ఎంతకైనా పోరాడుతామన్నారు. స్థానిక ఎమ్మెల్యే పర్యటిస్తుంటే తగిన భద్రత కల్పించాల్సిన బాధ్యత పోలీసులకు లేదా అన్నారు. ఇంటలిజెన్స్ ఏం చేస్తోంది? సీఎం కొడుకు, బిడ్డ అల్లుడు, సడ్డకుడి కొడుకు పర్యటనలకు మాత్రం భద్రత కల్పిస్తారు. వాళ్లు వస్తున్నారంటే మూడు రోజుల ముందే అరెస్టు చేస్తూ నీచంగా వ్యవహరిస్తున్నారు. కొందరు పోలీసుల తీరును సొంత కుటుంబ సభ్యులు కూడా హర్షించరనే విషయం గుర్తుంచుకోండి. కష్టపడి పనిచేసే పోలీసులు ఈ నీచపు పనులు చేయలేక లూప్ లైన్‌లోకి వెళ్లిపోతున్నారు. మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తే ప్రజలు చెప్పులను నెత్తిన పెట్టుకొని వెళ్లే బాంచన్ బతుకులు వచ్చే ప్రమాధముంది. ప్రజలు ఆలోచించాలి. కేసీఆర్ కుటుంబం అధికారంలో ఉన్నన్నాళ్లు బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ అవకాశమే లేదు. ఎదుకంటే వాళ్లకు కమీషన్లు ఇవ్వలేక చేతులెత్తేస్తున్నారు. బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు సాధ్య సాధ్యాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అనేక సార్లు లేక రాసినా ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించడం లేదన్నారు. కేంద్రం తెలంగాణకు నిధులివ్వడం లేదని ముఖ్యమంత్రి కేసీఆర్ సవాల్ విసిరిండు. ఆ సవాల్‌ను మేం స్వీకరించాం. టైం డేట్ ఫిక్స్ చేయాలని చెప్పిన ఎందుకు స్పందించడం లేదు. వెళ్లి ఫాంహౌజ్‌లో పడుకున్నాడన్నారు. ఎన్నికల్లో ఉన్నప్పుడల్లా బిజేపీ గెలిస్తే వ్యవసాయం మోటర్లకు మీటర్లు పెడతారని రాష్ట్ర ప్రభుత్వం వచ్చి అబద్దాలు ప్రచారం చేసి మేము తెలంగాణలో మోటర్లకు మీటర్లు పెడతాం... మాకు రుణాలివ్వాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వాం కేంద్రానికి లేఖ రాసిందా? లేదా? సమాదానం చెప్పాలన్నారు. కేంద్రానికి లేఖ రాసినట్లు నేను నిరూపిస్తా.. దమ్ముంటనే నా సవాల్‌ను స్వీకరించాలి. ముఖ్యమంత్రి అనుమతి లేకుండా మోటర్లకు మీటర్లు పెట్టడం అసాధ్యమన్నారు.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:20/02/23

DAY - SINGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 667114
2nd Prize Rs.7000/- 38641
3rd Prize Rs.3500/-
12701 13430 21623 21691 47989
48337 60080 67808 80297 98889
4th Prize Rs.200/-
0520 2200 3576 4363 5039 6564 7032
7279 7850 9145
5th Prize Rs.100/-
0376 1055 1641 1938 2052 2352 3219
3973 4206 4343
6th Prize Rs.50/-
0086 1665 3597 4909 5836 7587 9227
0093 1924 3635 4922 5862 7863 9327
0216 1928 3700 4976 6008 7982 9515
0346 1952 3842 5024 6042 8191 9637
0648 2233 4050 5072 6406 8423 9769
0659 2260 4080 5319 6630 8456 9801
0665 2502 4163 5379 6745 8527 9830
0754 2642 4229 5426 6803 8572 9884
0823 2844 4342 5487 7196 8649 9904
0910 2865 4451 5504 7229 8810 9965
0937 3130 4555 5524 7278 8856
1076 3292 4725 5570 7318 9074
1255 3347 4745 5649 7354 9108
1355 3485 4892 5670 7569 9192
1634 3586 4902 5817 7583 9197

DAY - KUIL SERIES Dr No:175
1st Prize Rs.100000/- 329697
2nd Prize Rs.7000/- 88499
3rd Prize Rs.3500/-
25761 28495 37455 45408 45416
59417 76810 79303 85778 95823
4th Prize Rs.200/-
1930 2565 2714 5088 5413 5598 6866
6924 7299 9325
5th Prize Rs.100/-
1135 1624 2557 3858 5151 5203 7618
8404 8618 9216
6th Prize Rs.50/-
0035 1371 3189 4898 6398 7213 8938
0047 1446 3228 5020 6462 7246 9137
0049 1593 3240 5234 6491 7255 9195
0055 1659 3432 5244 6548 7314 9226
0078 1879 3471 5317 6566 7507 9333
0440 2092 3565 5322 6576 7546 9370
0736 2115 3589 5535 6609 7567 9432
0800 2279 3739 5648 6676 7596 9763
0942 2570 3783 5729 6790 7687 9972
0960 2664 4023 5868 6848 7757 9995
1084 2768 4273 5908 6925 7888
1299 2853 4283 5917 6935 7904
1325 2938 4429 5966 6974 8158
1335 3030 4628 6006 6988 8373
1355 3075 4892 6327 7193 8379

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:20/02/23

DAY - ROSA SERIES Dr No:175
1st Prize Rs.100000/- 878529
2nd Prize Rs.7000/- 27626
3rd Prize Rs.3500/-
08430 14690 24156 34231 50063
53346 57736 92055 92346 92600
4th Prize Rs.200/-
0894 1242 1693 2203 3012 3446 3920
3988 4212 6957
5th Prize Rs.100/-
0275 0326 0765 3450 6767 6959 7066
7106 7318 7895
6th Prize Rs.50/-
0078 1617 2603 3816 5731 7749 8826
0195 1746 2659 3859 5820 7782 8879
0218 1761 2749 4009 6329 7903 9074
0450 1774 2762 4084 6346 8184 9175
0478 1782 2812 4188 6464 8204 9224
0626 1861 2873 4221 6734 8252 9378
0716 1904 2892 4423 6748 8260 9393
0730 2011 3042 4440 6754 8290 9742
0794 2067 3059 4692 6869 8351 9859
0823 2297 3266 5197 6883 8368 9931
0830 2404 3387 5230 7003 8532
1045 2476 3497 5435 7015 8563
1197 2488 3571 5499 7020 8611
1438 2502 3604 5573 7253 8638
1614 2519 3671 5669 7331 8733

DAY - DEAR SERIES Dr No:175
1st Prize Rs.100000/- 645172
2nd Prize Rs.7000/- 72977
3rd Prize Rs.3500/-
10832 29816 35915 40600 42776
60650 70111 73454 84391 86439
4th Prize Rs.200/-
1236 1969 2990 4266 4416 5162 6425
6572 6903 9024
5th Prize Rs.100/-
1195 1509 1909 2775 4563 5153 6788
6812 7337 9876
6th Prize Rs.50/-
0205 1429 2783 4423 6369 7551 9258
0371 1540 3044 4522 6394 7618 9287
0374 1606 3249 4570 6418 7863 9443
0499 1642 3273 4634 6422 8069 9495
0528 1668 3404 4636 6604 8106 9544
0657 1741 3537 4824 6749 8162 9564
0719 1934 3548 5042 6758 8299 9618
0799 1957 3727 5123 6770 8320 9620
0980 2045 3802 5209 6781 8510 9836
1020 2065 3824 5420 6828 8554 9957
1113 2107 3896 5621 6913 8640
1134 2201 3931 5720 7087 8799
1190 2308 4122 5907 7251 8942
1229 2568 4207 6260 7468 9034
1235 2748 4396 6347 7531 9068

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:20/02/23

DAY - THANGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 234781
2nd Prize Rs.7000/- 74621
3rd Prize Rs.3500/-
01896 12441 21470 27112 27589
38952 54254 78983 79726 93443
4th Prize Rs.200/-
2977 3845 4675 5126 6783 8096 9037
9452 9782 9940
5th Prize Rs.100/-
0229 1605 2718 3165 4958 5464 6143
6507 9232 9985
6th Prize Rs.50/-
0038 1383 2794 4527 5349 7476 9171
0045 1409 2820 4699 5485 7503 9207
0115 1526 3076 4790 5567 7565 9218
0130 1575 3399 4832 5610 7795 9296
0371 1634 3558 4837 5866 7942 9392
0626 1707 3614 4918 6100 7944 9511
0713 1733 3690 4933 6184 7954 9543
0747 1767 3737 4985 6541 8054 9775
0757 1987 3818 5008 6579 8307 9923
0791 2114 3972 5009 6721 8499 9937
0935 2174 3990 5093 6800 8626
1002 2258 4125 5122 6937 8665
1210 2303 4191 5254 7222 8826
1244 2591 4292 5325 7253 8861
1255 2645 4436 5331 7361 9046

DAY - VAIRAM SERIES Dr No:34
1st Prize Rs.50000/- 457936
2nd Prize Rs.7000/- 53109
3rd Prize Rs.3500/-
12108 33318 60548 61673 68137
72376 75520 84165 95204 95501
4th Prize Rs.200/-
1634 1796 1868 3850 3923 3943 7610
7836 9495 9516
5th Prize Rs.100/-
2284 2655 5868 6132 6270 6637 6840
8119 8718 9418
6th Prize Rs.50/-
0067 1153 2559 4323 6038 7417 8648
0137 1371 2725 4449 6245 7532 8672
0440 1376 2759 4537 6266 7579 8721
0684 1426 2863 4582 6371 7602 9027
0696 1435 3158 4717 6376 7704 9157
0701 1441 3360 4751 6523 7770 9165
0803 1457 3377 4896 6656 8029 9273
0882 1674 3544 4923 6671 8045 9347
0907 1778 3553 5070 6904 8152 9994
0926 1783 3576 5321 6997 8214 9997
0947 1851 3939 5567 7070 8438
1025 1931 3950 5630 7082 8487
1045 2213 4001 5754 7228 8624
1060 2394 4197 5796 7249 8633
1106 2521 4207 5967 7303 8644

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:20/02/23

DAY - NALLANERAM SERIES Dr No:175
1st Prize Rs.50000/- 251912
2nd Prize Rs.7000/- 48462
3rd Prize Rs.3500/-
14610 26946 33935 38244 39202
52787 70416 74311 76212 85196
4th Prize Rs.200/-
0667 0890 1744 2392 2662 3872 4058
8253 8820 9567
5th Prize Rs.100/-
0065 1874 2017 2865 6084 6698 7839
8038 8214 9235
6th Prize Rs.50/-
0052 1890 3774 5400 7013 8618 9273
0225 2070 3850 5410 7173 8696 9353
0231 2089 3851 5431 7249 8705 9389
0250 2113 3984 5519 7378 8892 9410
0355 2261 3997 5660 7459 8953 9415
0433 2368 3999 5702 7465 8973 9516
0499 2735 4252 5727 7682 9006 9547
0668 2847 4421 5785 7959 9047 9837
0745 3066 4456 5907 7993 9070 9848
0762 3097 4544 6042 8028 9095 9870
0769 3127 4786 6175 8181 9129
0849 3182 4821 6380 8202 9150
1223 3185 4844 6649 8233 9190
1486 3275 5128 6709 8495 9221
1879 3631 5235 6981 8605 9239

DAY - MANI SERIES Dr No:34
1st Prize Rs.50000/- 679983
2nd Prize Rs.7000/- 84050
3rd Prize Rs.3500/-
06702 09284 24050 25339 50682
51997 73781 82577 92233 95533
4th Prize Rs.200/-
1271 4077 4983 6252 6948 7778 7852
9124 9784 9916
5th Prize Rs.100/-
1007 1817 1927 1948 3171 4183 5324
5672 6041 8268
6th Prize Rs.50/-
0035 1841 3810 5052 6867 7819 9457
0335 1918 3892 5064 6954 8049 9536
0365 2103 4006 5252 6988 8110 9649
0491 2146 4011 5390 7007 8151 9753
0695 2347 4040 5461 7052 8181 9863
0766 2615 4255 5731 7163 8214 9886
0801 2846 4302 6138 7323 8256 9891
0930 2890 4320 6192 7385 8273 9904
1207 3142 4359 6210 7479 8293 9915
1391 3236 4427 6298 7609 8350 9925
1648 3241 4430 6347 7631 8372
1660 3305 4567 6429 7644 8433
1689 3443 4722 6559 7710 8628
1706 3532 5009 6583 7795 8864
1787 3739 5021 6795 7814 9349

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:20/02/23

DAY - KUMARAN SERIES Dr No:175
1st Prize Rs.50000/- 946719
2nd Prize Rs.7000/- 35207
3rd Prize Rs.3500/-
21991 33591 37559 38136 45937
50711 55614 69442 72165 80365
4th Prize Rs.200/-
1085 1767 1795 2300 3626 4265 6410
7717 7868 8722
5th Prize Rs.100/-
0801 0860 0927 1568 3842 3850 5589
5891 6107 9668
6th Prize Rs.50/-
0089 1468 2606 3776 4983 7378 8594
0293 1540 2648 3971 5049 7474 8629
0357 1590 2661 4037 5766 7498 8881
0381 1665 2671 4079 5912 7646 9032
0402 1700 2729 4118 6133 7660 9136
0501 1721 2774 4172 6294 7809 9453
0523 1883 2860 4191 6390 7860 9657
0770 2013 2883 4299 6508 7968 9779
0874 2024 2964 4322 6523 7971 9888
1124 2151 3051 4331 6541 8046 9977
1128 2242 3075 4433 6678 8057
1217 2316 3429 4561 6939 8173
1291 2347 3619 4582 7113 8273
1341 2370 3638 4667 7201 8520
1444 2378 3653 4906 7298 8591

DAY - VISHNU SERIES Dr No:175
1st Prize Rs.50000/- 965813
2nd Prize Rs.7000/- 42103
3rd Prize Rs.3500/-
00997 10148 16500 18527 23894
47211 71948 76470 94229 97604
4th Prize Rs.200/-
0104 1527 1546 2119 5365 5962 6452
6935 8149 9381
5th Prize Rs.100/-
0592 0619 0885 1166 1273 1753 3659
4632 4735 7416
6th Prize Rs.50/-
0059 1654 3076 5082 6591 7331 8823
0091 1688 3212 5166 6619 7629 9139
0128 1732 3503 5191 6623 7713 9211
0251 1751 3597 5228 6634 7761 9236
0326 1858 3623 5565 6704 8056 9258
0510 1892 3626 5578 6759 8140 9304
0533 2029 3767 5618 6767 8151 9429
0800 2144 3922 5624 6809 8253 9662
0841 2405 4043 5682 6873 8270 9838
1177 2537 4494 5772 6954 8334 9891
1251 2543 4517 5900 6960 8366
1262 2690 4533 6091 7007 8388
1422 2823 4761 6134 7255 8553
1511 2980 4799 6517 7313 8564
1579 3071 4875 6577 7328 8694

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:20/02/23

DAY - SWARNALAXMI SERIES Dr No:175
1st Prize Rs.50000/- 527744
2nd Prize Rs.7000/- 62826
3rd Prize Rs.3500/-
16110 27210 38423 49341 49563
51644 73700 84896 84976 95763
4th Prize Rs.200/-
0512 0788 3122 4586 5078 6339 7668
7837 8563 9965
5th Prize Rs.100/-
0227 0694 1196 2958 3061 3617 5101
5981 7394 7935
6th Prize Rs.50/-
0004 1543 3199 4158 5837 7496 8829
0061 1709 3261 4358 5908 7529 9096
0417 1776 3343 4450 6045 7671 9138
0434 1931 3381 4459 6177 7735 9143
0456 1958 3518 4461 6229 7751 9164
0606 1983 3546 4635 6267 7774 9180
0651 2138 3550 4704 6290 7778 9263
0667 2145 3585 4733 6498 7852 9346
0668 2336 3720 4806 6573 7993 9881
0843 2350 3799 4823 6774 8051 9920
1123 2514 3826 4901 6779 8122
1151 2566 3827 4949 6931 8584
1191 2800 3961 5375 7317 8699
1292 2804 3975 5611 7427 8748
1394 3179 4038 5646 7442 8791

DAY - LION SERIES Dr No:34
1st Prize Rs.50000/- 126128
2nd Prize Rs.7000/- 94910
3rd Prize Rs.3500/-
15230 15879 26538 37295 48621
59838 61521 72250 83544 94218
4th Prize Rs.200/-
0804 4185 4339 5639 6210 7300 7589
7804 8449 9808
5th Prize Rs.100/-
0150 0205 1270 2155 2476 3095 6007
7050 8456 9148
6th Prize Rs.50/-
0003 1507 3781 5057 6621 7861 9258
0177 1533 3803 5092 6626 7976 9449
0183 1709 3858 5102 6885 8054 9655
0355 1794 3980 5277 6891 8117 9667
0415 1825 4051 5293 6897 8318 9676
0577 2515 4195 5294 7292 8359 9726
0619 2614 4292 5644 7318 8384 9821
0825 2701 4311 5741 7356 8395 9875
0846 2937 4404 5796 7366 8417 9923
0894 3201 4501 5853 7430 8484 9958
0991 3241 4616 6101 7440 8582
1249 3381 4658 6250 7518 8611
1262 3427 4853 6330 7577 8812
1362 3463 4866 6349 7620 8990
1374 3717 4930 6365 7746 9042



సోమవారం అరుణాచల్‌ప్రదేశ్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతం పలుకుతున్న కళాకారులు

# రాష్ట్రాలకు 4500 మెగావాట్ల సరఫరా

>> విద్యుత్ ఉత్పత్తి నిమిత్తం అదనపు బొగ్గు కేటాయించనుంది. విద్యుత్ సరఫరా నిమిత్తం ఎంపికైన ఈ విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు సరఫరా చేసేందుకు గాను ఈ ఏడాదికి దాదాపు 27 మిలియన్ టన్నుల బొగ్గును కేటాయించాల్సింగా కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖను విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు కోరారు. మరోపక్క వేసవిలో అధిక డిమాండ్ కారణంగా ఉత్పత్తిలో ఎటువంటి అంతరాయం ఉండకుండా చూసేందుకు విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు సరిపడా బొగ్గును సైతం అందుబటులోకి తీసుకొస్తోంది. ఇందుకు బొగ్గు దిగుమతి చేసుకుని వాటి నిల్వలను సిద్ధంగా ఉంచుకోవాలని విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ వేసవిలో దాదాపు 225 గిగావాట్ల విద్యుత్‌కు డిమాండ్ ఉంటుందని అంచనా వేసినట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఒకరు వెల్లడించారు. గత ఏడాది జూన్‌లో రికార్డు స్థాయిలో 211.6 గిగావాట్ల విద్యుత్ వినియోగం జరిగింది. దీన్ని పరిగణలోకి తీసుకుని దేశంలోని విద్యుత్ ఉత్పత్తి సంస్థలైన జెన్‌కోలు బొగ్గును సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని ఇప్పటికే వాటికి ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే బ్లెండింగ్ (దిగుమతి చేసుకున్న బొగ్గు) సెక్షను 11ను సైతం విధించనున్నట్లు పేర్కొన్నారు. గత ఏడాది వేసవిలో విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి జెన్‌కో సంస్థల్లో బొగ్గుకు తీవ్ర సంక్షోభం ఏర్పడినప్పుడు విద్యుత్ చట్టం సెక్షన్ 11 కింద కేంద్రం బొగ్గ దిగుమతిని తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దేశీయ బొగ్గుపై ఆధారపడిన అన్ని రాష్ట్రాలు, విద్యుత్ ఉత్పత్తి కంపెనీలైన జెన్‌కోలు పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తీర్చేందుకు దేశీయ బొగ్గుతో కలపడానికి తమ ఇంధన అవసరాల్లో కనీసం 10 శాతం బొగ్గును దిగుమతి చేసుకోవాలని స్పష్టం చేసింది. అయితే దీన్ని తెలంగాణతో పాటు, ఒకటి, రెండు రాష్ట్రాలు వ్యతిరేకించాయి. ఈ విధంగానే ఈ వేసవిలో కూడా విద్యుత్‌కు డిమాండ్ ఏర్పడి, పూర్తి స్థాయిలో కరెంటు ఉత్పత్తి చేసేందుకు అవసరమైన బొగ్గు నిల్వలు లేకపోయినట్లయితే విధిగా విదేశీ బొగ్గును 10 శాతం దిగుమతి చేసుకునేలా ఆదేశాలు ఇచ్చేందుకు నిర్ణయించినట్లు విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికవర్గాలు వెల్లడించాయి.

# హైకోర్టు సీరియస్!

>> సిఐ మధు, ఎస్ఐ రాజశేఖర్‌లతో పాటు మరో ముగ్గురు సిబ్బందిని బదిలీ చేశారు. ఈలోగా ఇదికాస్త మీడియాలో వై రల్ కావడంతో వీరిని సస్పెండ్ చేశారు. మరోవైపు పోలీసుల లాఠీ దెబ్బల కారణంగా ఖదీర్ ఖాన్ కిడ్నీలు దెబ్బతిని చనిపోయాడని గాంధీ వైద్యులు అభిప్రాయపడడం మరింత దుమారం రేపింది. దీంతో ఖదీర్ ఖాన్‌ను పోలీసులు తీవ్రంగా హింసించినట్లు తేలిపోయింది. ఈ కేసులో మొదట తమ తప్పేమిలేదని పోలీసులు బుకాయిం చినా చివరకు అడ్డంగా దొరికిపోయారు. ఇదే విషయమై నాలుగు రోజులుగా మీడియాలో భిన్నమైన కోణాల్లో వార్తలు వస్తుండడంతో పాటు రాజకీయ పార్టీలు ఆందోళన చేయసాగాయి.

ఖదీర్ ఖాన్ పోలీసులు కొట్టడం వల్లే చనిపోయాడని, అతని కుటుంబానికి 50 లక్షల రూపాయల నష్ట పరిహారం ఇవ్వాలని ఆయా పార్టీల నేతలు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఖదీర్ ఖాన్ కస్టడీ మరణాన్ని హైకోర్టు సుమోటోగా విచారణకు స్వీకరించింది. ఈ కేసులో మెదక్ జిల్లా పోలీసులను ప్రతివాదులుగా చేర్చింది. దీనిపై చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం నాడు విచారణ చేయనుంది. ఈ విచారణ తరువాత మెదక్ కస్టడీ మరణం ఏ మలుపు తిరుగుతుందో చూడాల్సి వుంది.



నాగ్‌పూర్‌లో సోమవారం పలు అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేస్తున్న కేంద్రమంత్రి గడ్కరీ

# ఆర్టీసీకి లహరి ఎసి స్లీపర్ బస్సులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** ఆర్టీసీలో కొత్తగా లహరి స్లీపర్ బస్సులు చేరబోతున్నాయి. ప్రయాణీకులకు మెరుగైన సేవలను అందించేందుకు ఎసి స్లీపర్ బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టింది. ఇప్పటికే గత కొన్నేళ్లుగా ప్రైవేటు ట్రావెల్స్ ఎసి స్లీపర్ బస్సులను నడుపుతుండగా అవి విశేష ఆదరణ పొందాయి. ఈ నేపథ్యంలో ఆర్టీసీలో కూడా ఎసి స్లీపర్ కోచ్‌లను అందుబాటులోకి తీసుకురావాలని సంస్థ యాజమాన్యం ఎట్టకేలకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం సంస్థ ఒక ప్రకటనలో సుదూర ప్రాంతాలకు వెళ్లే వారికి సౌకర్యవంతంగా ఉండేందుకుగాను ప్రైవేటు బస్సులకు ధీటుగా ఎసి స్లీపర్ బస్సులను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపింది. బస్‌భవన్‌లో నమూనా బస్సులను సంస్థ ఎండి సజ్జనర్ పరిశీలించారు. ఇందులో భాగంగా మార్చి నెలలో 16 కొత్త స్లీపర్ బస్సులను రోడ్డుమీదకు ఎక్కించనుంది. బెంగుళూరు, హుబ్లీ, తమిళనాడు, చెన్నై, తిరుపతి, విశాఖపట్నం మార్గాల్లో నడపనుంది. కాగా 12 మీటర్ల పొడవున్న ఈ స్లీపర్ కోచ్‌లో లోయర్ 15, అప్పర్ 15 బెర్తులు ఉంటాయి. బస్సులో 2 సిసి కెమెరాలు, బెర్త్ వద్ద రీడింగ్ ల్యాంప్, మొబైల్ చార్జింగ్, వైఫై, వెహికిల్ ట్రాకింగ్ సిస్టంతో పాటు, పానిక్ బటన్ సదుపాయం ఉంటాయి. దీన్ని ఆర్టీసీ కంట్రోల్ రూంకు అనుసంధానం చేస్తారు. బస్సు రివర్స్ చేసేందుకు వీలుగా కెమెరా ఉంటుంది. ప్రధానంగా బస్సులో అగ్ని ప్రమాదాలను గుర్తించేందుకు ఫైర్ డిటెక్షన్ సప్రెషన్ సిస్టం ఏర్పాటు చేస్తారు.

## వచ్చే నెల 6 నుంచి హైదరాబాద్‌లో జి20 సమావేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి20:** వచ్చేనెల6,7 తేదీల్లో జీ20 సమావేశాలు జరుగనున్నాయి. గ్లోబల్ పార్టనర్‌షిప్ ఫర్ ఫైనాన్సియల్ ఇన్‌క్లుజన్ సదస్సు జరుగనున్నది. సదస్సుకు అన్ని జీ20 దేశాలు, ఆహ్వానిత దేశాల ప్రతినిధులతో పాటు అంతర్జాతీయ ప్రతినిధులు హాజరుకానున్నారు. జీ20 సదస్సుతో పాటు పలువాణిజ్య సదస్సులుసైతం జరుగనున్నాయని విదేశాంగశాఖ అధికారి ముక్తేశ్ పరదేశి తెలిపారు. అలాగే మార్చి 28,29 తేదీల్లో ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో సమావేశాలు జరుగనున్నాయి.

# మోడీకి మేఘాలయ సిఎం షాక్

>> రాష్ట్రాల ఇన్‌ఛార్జ్ రితురాజ్ సిన్హా స్పందించారు. మోడీ ఎన్నికల ర్యాలీ అనుకున్న తేదీనే జరిగి తీరుతుందని స్పష్టం చేశారు. అయితే వేదిక ఎక్కడనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. మేఘాలయ ప్రజలతో మోడీ మాట్లాడాలని నిర్ణయం తీసుకున్నాక ఎవరూ ఆపలేరని వ్యాఖ్యానించారు. అయితే రెండు నెలల క్రితమే ప్రారంభోత్సవం జరిగిన స్టేడియంలో ఇంకా పనులు పూర్తి కకపోవడం ఏంటని రితురాజ్ ప్రశ్నించారు. బిజెపిని చూసి సిఎం కోన్రాడ్ సంగ్మాకు భయమేస్తోందా? అని ఎద్దేవా చేశారు. సభన జరగకుండా ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారని, ఈ సారి ఎన్నికల్లో బిజెపి వేవ్ ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. మేఘాలయతో పాటు నాగలాండ్‌లో ఫిబ్రవరి 27న అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. మరో రాష్ట్రం త్రిపురలో ఫిబ్రవరి 16నే ఓటింగ్ పూర్తయింది. ఈ మూడు రాష్ట్రాల ఫలితాలు మార్చి 2న వెల్లడికానున్నాయి.

## వారం - వర్జ్యం

**21-2-2023 మంగళవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి శతభిషం
పాడ్యమి ఉ.11-15; శతభిషం ఉ.11-14
వర్జ్యం సా.05-17 ల 06-47
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ సౌఖ్యం. శారీరక, మానసిక అలసట ఉంటుంది.

**వృషభం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** వృత్తి రంగాల్లో వున్నవారికి పోటీ ఉంటుంది. ఆకస్మిక ధన లాభ సూచన.

**కర్కాటకం:** దుష్ట సాంగత్యం మంచిది కాదని స్వానుభవంతో తెలుసుకుంటారు.

**సింహం:** చిరకాల కోరిక తీరుతుంది. విద్యార్థులకు శుభ యోగం.

**కన్య:** సామాన్యంగా ఉంటుంది. తీర్థ యాత్రలు చేస్తారు. ఆలోచనలు ఫలిస్తాయి.

**తుల:** భూ తగాదాలు మరింత తీవ్రమవుతాయి. చిరు వ్యాపారులకు పోటీ ఉంటుంది.

**వృశ్చికం:** స్త్రీలకు స్థిరాస్తి యోగం. వాహన రుణాలు తీరుస్తారు. చర్చలు వాయిదా.

**ధనుస్సు:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. వృథా ఖర్చులుంటాయి. ఓర్పు అవసరం.

**మకరం:** కుటుంబ ఖర్చులు అధికం. ఉన్నత విద్యావకాశాలు లభ్యం.

**కుంభం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. ముఖ్యమైన నిర్ణయాలు అమలు.

**మీనం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. ధర్మ రక్షణకై కృషి చేస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# విచారణ

>> సిసోడియాకు అందాయి. దీనిపై సిసోడియా ఇంకా స్పందించలేదు. మరోవైపు ఇదే కేసులో ఇటీవల ఈడీ అరెస్టు చేసిన ఎపికి చెందిన వైకాపా ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు మాగుంట రాఘవ రెడ్డికి ఢిల్లీలోని రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టు రెండు వారాల రిమాండు విధించింది.

రాఘవ రెడ్డి ఇప్పటి వరకు ఈడీ కస్టడీలో వుండగా ఇది సోమవారం నాడు పూర్తవడంతో ఈ విభాగం అధికారులు నేరుగా రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసును విచారించిన కోర్టు రాఘవ రెడ్డికి రెండు వారాల రిమాండు విధించగా అనంతరం ఆయన్ను తిహార్ జైలుకు తరలించారు.

# జోబైడెన్ పర్యటన

>> అగ్రరాజ్యం అండదండలుంటాయని వెల్లడించారు. అంతేకాకుండా అమెరికా మద్దతుతోపాటు ఇతర మిత్రదేశాలనుసైతం ఉక్రెయిన్‌కు మద్దతిచ్చేలా బైడెన్ చేసిన కృషితో జెలెన్స్కీతన ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఉక్రెయిన్ నేలపై జెలెన్స్కీతో కలిసి నడవడం రష్యాకు ఎంత మాత్రం మింగుడుపడని అంశం. రష్యా దండయాత్ర ప్రారంభం అయిన తర్వాత గడచిన ఏడాదిలో వేలాదిగా ఉక్రెయిన్ దళాలు పౌరులు చనిపోయారు.

లక్షలాదిమంది శరణార్థులుగా ఇతర దేశాలకు తరలిపోయారు. అంతేకాకుండ ఆఉక్రెయిన్‌కు వేల కోట్ల డాలర్ల మౌలికవనరుల నష్టం జరిగిందని ప్రత్యేకించి చెప్పనవసరంలేదు. యుద్ధం ఆరంభం అయిన తర్వాత మొదటిసారిగా అమెరికా అధ్యక్షుడు ఉక్రెయిన్‌నేలపై అడుగు పెట్టడం ఉక్రెయిన్‌కు నైతికమద్దతును ఇచ్చినట్లయింది.

క్యీవ్ నగరాన్ని సత్వరమే స్వాధీనంచేసుకోగలమన్న రష్యా అధ్యక్షుడి పుతిన్ వ్యాఖ్యలకు ధీటుగా పోరాటంచేసేందుకుగాను ఇపుడున్న వనరులతోపాటు నిరంతరం వనరులు అందించేందుకు అమెరికా సంసిద్ధత వ్యక్తంచేస్తోంది. అగ్రరాజ్యాల్లోని బూమినుంచి గగనతలానికి ప్రయోగించే వ్యవస్థలను ఉక్రెయిన్‌కు అందిస్తున్నా యుద్ధం జరుగుతున్న ప్రాంతంలో అమెరికా అధ్యక్షుడు స్వయంగా పర్యటించడం ఎంతో ఆశ్చర్యానికి గురిచేయడంతోపాటు తీవ్ర చర్చలకు తావిస్తోంది. గడచిన కొన్ని వారాలుగా అమెరికా అధ్యక్షుడు ఉక్రెయిన్‌లోపర్యటిస్తారన్న అంచనాలు జోరుగా సాగుతున్నాయి. ఎలాంటి ముందస్తుప్రకటనలు లేకుండా ఉక్రెయిన్‌లో ఆకస్మిక పర్యటనకు వచ్చిన బైడెన్ అక్కడిపరిస్థితులను పూర్తిగా అవగాహన చేసుకున్నారు. అంతేకాకుండా అదనంగా మరింత ఆర్థికసాయాన్ని కూడా ప్రకటించడంతోపాటు నాటో దేశాల నిరంతర మద్దతును కూడా కొనసాగించేందుకు వీలుగా ఆయన పర్యటించినట్లు తెలుస్తోంది.

## యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాతలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** యూరియా కోసం అన్నదాతలు రోడెక్కుతున్నారు. ప్రస్తుత యాసంగి సీజనులో వరి చేలు ఎక్కువ శాతం పిలకల దశ దాటింది. మరికొన్ని చోట్ల చిరుపొట్ట దశలో ఉంది. దశల వారీగా ఎరువులు ప్రధానంగా యూరియాను వేయడంలో అప్రమత్తంగా లేకపోయినట్లయితే దిగుడి తగ్గి, చీడపీడలు అశించే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలోనే యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలోని వరంగల్ జిల్లాలో సోమవారం యూరియా కోసం రైతులు ఆందోళన చేశారు. రైతులకు అందాల్సిన యూరియా పక్కదారి పడుతోందని ఆరోపణలు వెల్లువెత్తాయి. తక్షణమే రైతులందరికీ యూరియాను పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ వరంగల్ జిల్లాలోని పెద్దవంగర మండల రైతులు నిరసనకు దిగారు. మండల కేంద్రంలో వచ్చిన యూరియా లోడ్ ప్రైవేటు ఫర్టిలైజర్ షాపులకు తరలించి ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారని రైతులు ఓ ప్రైవేట్ దుకాణం ముందు ధర్నాకు దిగారు. గత వారం రోజులుగా ప్రతీ రోజూ ఉదయం 5 గంటల నుండి యూరియా కోసం పడిగాపులు పడుతున్నామని వాపోయారు. అయితే యూరియా లోడ్లు వచ్చిన వాటిని తమకు పంపిణీ చేయకుండా ట్రాక్టర్లతో పక్కదారి మళ్లించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విధంగా వందలాది యూరియా బస్తాలు దారి మళ్లిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.

## ఎన్ని అడ్డంకులు వచ్చినా ప్రజాప్రస్థానం ఆగదు

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** ఎన్ని అడ్డంకులు వచ్చినా ప్రజాప్రస్థానం పాదయాత్ర ఆగదని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. పాదయాత్ర అనుమతికి సంబంధించి మరోసారి హైకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై అధికార పార్టీ ఎమ్మెల్యేలను తాను నిలదీయడం తప్పా అన్నారు. తన పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి బిఆర్ఎస్ నాయకుల్లో భయం పట్టుకుందన్నారు. అధికార దాహంతో బిఆర్ఎస్ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తనకు మాటిచ్చారని, త్వరలోనే తమ పార్టీలో చేరుతారన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కబ్జాకోరులు, భూబకాసురులు అంటూ మరోసారి వైఎస్ షర్మిల ఆరోపించారు.

## కొండగట్టు అటవీప్రాంతాన్ని సందర్శించిన పిసిసిఎఫ్

### కొడిమ్యాల అటవీప్రాంత పునరుద్ధరణ, ఆలయం, భక్తుల అవసరాల కల్పనపై దృష్టి



**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** కొండగట్టు పరిసర ప్రాంతాల్లో ఉన్న రెండు అటవీ బ్లాకులలో చేయాల్సిన అభివృద్ధి పనులు, పునరుద్దరణ, అభివృద్ధి తదితరాలకు సంబంధించి పిసిసిఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్ అధికారులకు దిశానిర్దేశనం చేశారు. సోమవారం జగిత్యాల జిల్లాలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి గుడి, పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేయాలని సిఎం కెసిఆర్ నిర్ణయిం చారు. ఈ మేరకు మంత్రి ఇంద్ర కరణ్‌రెడ్డి ఆదేశాల మేరకు అటవీ సంరక్షణ ప్రధాన అధికారి(పిసిసిఎఫ్) ఆర్ఎం డోబ్రియాల్ కొండగట్టు ప్రాం తంలో పర్యటించారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా కొండగట్టును ఆనుకుని ఉన్న కొడిమ్యాల అటవీ ప్రాంతాన్ని దత్తత తీసుకుంటామని ఎంపి సంతోష్‌కుమార్ ప్రకటించిన నేపథ్యంలో అటవీశాఖ, గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లు సంయుక్తంగా పనులు చేపట్టనున్నారు. ముందుగా అటవీ ప్రాంతం చుట్టూ అవసరమైన చోట రక్షణ కంచె ఏర్పాటు చేయనున్నారు. సుమారు ఐదు కిలోమీటర్లు కాలినడక మార్గం మట్టితో ఏర్పాటు చేయడం, వెయ్యి ఎకరాలలో ఔషధ, సుగంధ మొక్కల పెంపకం, అందుకోసం అవసరమై నర్సరీల ఏర్పాటు, వాచ్ టవర్ నిర్మాణం, భక్తులు సేద తీరేందుకు వీలుగా గజేబో నిర్మాణం తొలి దశలో చేపట్టనున్నారు. ఆలయ పరిసరాలలో విస్తారంగా తిరిగే కోతులకు ఆహారం కోసం అటవీ ప్రాంతంలో పండ్ల మొక్కలను నాటనున్నారు. త్వరలోనే ఈ పనులను ప్రారంభిస్తామని పిసిసిఎఫ్ తెలిపారు. ఈ పర్యటనలో అధికారులు శరవణన్, వెంకటేశ్వర్‌రావు, లత, మౌనిక, సాయిరాంలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో భారీగా కొత్త వ్యవసాయ సహకార సంఘాలు

### 1,700 వరకూ ఏర్పాటుకు రాష్ట్ర సర్కార్ యోచన

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను మరింత విస్తరించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త విధానం నేపథ్యంలో తెలంగాణలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను (పీఏసీఎస్) భారీగా పెంచాలని రాష్ట్ర సర్కార్ యోచిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో 906 సహకార సంఘాల ఉండగా, వాటిని ఏకంగా 2,600 వరకూ పెంచాలని ఆలోచన చేస్తున్నట్లు తెలియవచ్చింది. కేంద్ర ప్రతిపాదనలకు అనుగుణంగా రాష్ట్రంలో సహకార వ్యవస్థను విస్తరిచడంతో పాటు, దాన్ని పటిష్టం చేయాలని నిర్ణయించినట్లు సహకార శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

కాగా దేశంలో సహకార వ్యవస్థ బలోపేతానికి ఇటీవల కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ప్రతీ గ్రామ పంచాయితీలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, పాడి, మత్స్య సహకార సంఘాల ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ తెలిపింది. వీటికి సంబంధించి దాదాపు ఏడాది కాలంగా ఈ నూతన సహకార విధానానికి అవసరమైన సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వాల నుండి కేంద్ర ప్రభుత్వం కోరుతోంది. దేశ వ్యాప్తంగా మొత్తం 8 లక్షల 6 వేల సహకార సంఘాలు ఉన్నాయి. వాటిలో 63 వేల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు క్రియాశీలకంగా పని చేస్తున్నాయి. వాటిని 2026 సంవత్సరానికి కల్లా 3 లక్షలకు పెంచాలని కేంద్రం నిర్ణయించింది. నేటికీ సహకార సంఘాలు లేని గ్రామాల్లో బహుళార్థ సాధక, పాడి రైతుల కోపరటివ్‌లు, మత్స్యకార సహకార సంఘాలను నెలకొల్పాలని ప్రతిపాదించింది. 2024 మార్చి 31 తేదీకి ముందే ప్రారభించే కొత్త సహకార సంఘాలకు నూతన పరిశ్రమల మాదిరిగా 15 శాతం పన్ను రాయితీ ఇవ్వనుంది. ఈ నేపథ్యంలోనే 2023-24 వార్షిక బడ్జెట్‌లో 1,149 కోట్ల రూపాయలను కేటాయించింది. వీటిని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో రైతులకు చేరువలో ఉండేలా సహకార సంఘాలను ఏర్పాటుకు ఉపక్రమిస్తున్నట్లు అధికవర్గాలు వెల్లడించాయి.

## ఎంఎల్ఎలకు ఎర కేసు..

## రోహిత్‌రెడ్డి పిటిషన్‌పై హైకోర్టు విచారణ 28కి వాయిదా

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎంఎల్ఎలకు ఎర కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) విచారణను సవాల్ చేస్తూ తాం దూరు ఎంఎల్ఎ పైలట్ రోహిత్ రెడ్డి హైకోర్టులో దాఖలు చేసిన పిటిసన్‌పై విచారణ ఈ నెల 28వ తేదీకి వాయిదా పడింది. ఈ కేసును ఈడీ విచారించేందుకు ఎలా ంటి అర్హత లేదని, ఇదే సమయంలో సిబిఐ విచారణ కూడా అవసరం లేదని, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ విచారణ సరిపోతుందని రోహిత్ రెడ్డి తన పిటిషన్‌లో కోరారు. రోహిత్ రెడ్డి పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఈడీని కోరింది. దీనిపై అన్ని అంశాలతో కూడిన కౌంటర్ ను ఈడీ అధికారులు దాఖలు చేశారు. ఏ పరిస్థితుల్లో తాము ఈ కేసును విచారించాల్సి వచ్చిందనే విషయాన్ని వారు వెల్లడించారు. నిబంధనలకు లోబడే తాము ఈ కేసును విచారిస్తున్నామని ఈడీ అధికారులు హైకోర్టుకు తెలిపారు. ఈడీ కౌంటర్‌పై వాదనలు వినిపించేందుకు తమకు గడువు కావాలని రోహిత్ రెడ్డి తరపు న్యాయవాది కోరారు. దీనికి అంగీకరించిన హైకోర్టు ఈ కేసు విచారణను ఫిబ్రవరి 28వ తేదీకి వాయిదా వేసింది. మరోవైపు ఇదే కేసుకు సం బంధించి సుప్రీం కోర్టు ఈ నె ల 27వ తేదీన తీర్పును వెలువరించనుండడం తెలిసిందే. ఈ కేసు విచారణను సిబిఐకి ఇస్తూ హైకోర్టు సింగిల్ బెంచ్‌తో పాటు డివిజన్ బెంచ్ కూడా ఆదేశాలు ఇవ్వడ ంతో దీనిపై సర్కారు సుప్రీం కోర్టును ఆశ్రయించడం విదితమే. దీనిపై ఇప్పటికే రెండు సార్లు విచారించిన సుప్రీం ధర్మాసనం ఈ నెల 27వ తేదీన తుది తీర్పును వెలువరించనుంది.

## రాష్ట్రంలో పెరిగిన మద్యం అమ్మకాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** తెలంగాణలో మద్యం అమ్మకాలు ఏటా పెరుగుతున్నాయి. ఈ నెలలో ఇప్పటికే 1,600 కోట్ల రూపాయల మేర మద్యం విక్రయాలు జరిగాయి. మిగిలిన 8 రోజుల్లో 600 కోట్ల రూపాయల వరకూ అమ్మకాలు జరిగే అవకాశం ఉన్నట్లు ఎక్సైజ్ అధికారుల అంచనా. గత ఏడాది ఇదే నెల మొత్తానికి 1,719 కోట్ల రూపాయల విక్రయాలు జరిగాయి. ఈ సారి దీనికంటే దాదాపు 400 కోట్ల రూపాయలు అధికంగా వచ్చే వీలుంది. ఇక జనవరి నెల విషయానికి వస్తే గత ఏడాదిలో రాష్ట్ర వ్యాప్తంగా 2,548 కోట్ల రూపాయల చొప్పున మద్యం విక్రయాలు జరిగితే, ఈ ఏడాది జనవరిలో 2,864 కోట్ల రూపాయల అమ్మకాలు నమోదయ్యాయి. కాగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణలో మద్యం అమ్మకాల ద్వారా రాష్ట్ర సర్కార్‌కు దాదాపు 39 వేల కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని అంచనా వేసింది. ఇందులో వ్యాట్ ద్వారా 20 వేల కోట్ల రూపాయలు, రాష్ట్ర ఎక్సైజ్ కింద మరో 19 కోట్ల రూపాయలు వస్తాయని లెక్కకట్టింది.

## 26న డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ పరీక్ష

### హాల్‌టికెట్ల డౌన్‌లోడ్‌కు అవకాశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్(వర్క్స్) గ్రేడ్-2 పరీక్షను ఈ నెల 26న నిర్వహించనున్నట్టు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) ప్రకటించింది. ఇందుకు సంబంధించిన హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అభ్యర్థులకు అవకాశం కల్పించినట్టు కమిషన్ కార్యదర్శి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జనరల్ రిక్రూట్‌మెంట్‌లో భాగంగా డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్(వర్క్స్) గ్రేడ్-2 పోస్టులకు టీఎస్‌పీఎస్‌సీ ఆగస్టు, 4, 2022న నోటిఫికేషన్ నంబర్ 08-2022ను జారీ చేసిన విషయం తెలిసిందే. డీఏవో పోస్టుల భర్తీకోసం నిర్వహించే రాత పరీక్షను ఈ నెల 26న నిర్వహించనున్నారు. పరీక్షను ఉదయం, మధ్యాహ్నా సెషన్‌లలో నిర్వహించనున్నారు. ఉదయం సెషన్‌ను 10 గంటల నుంచి 12.30 గంటల వరకు.. మధ్యాహ్నా సెషన్‌ను 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన హాల్ టికెట్లను అభ్యర్థులకు అందుబాటులో ఉంచామని.. అభ్యర్థులు కమిషన్ అధికారిక వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కమిషన్ కార్యదర్శి ప్రకటనలో స్పష్టం చేశారు.

## అటవీ హక్కుల నియమాలు-2022ను రద్దు చేయాలి

### ● తెలంగాణ జనసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన అటవీ హక్కుల నియమాలు 2022ను తక్షణమే రద్దు చేయాలని, ఎటువంటి ఆంక్షలు లేకుండా పోడు సాగుదారులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని తెలంగాణ జనసమితి (టిజెఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ఆదివాసి అటవీ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ అధ్యక్షుడు వేములపల్లి వెంకట్రామయ్య అధ్యక్షతన పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిధిగా హాజరై ఆయన మాట్లాడుతూ అడవిలో జీవిస్తున్న ఆదివాసి గిరిజన పేద జనాన్ని అడవుల నుండి వెళ్లగొట్టే కుట్రలో భాగమే అటవీ హక్కుల చట్టమని ఆరోపించారు.

మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తూ, ఇప్పుడు అడవులను సైతం కార్పోరేట్ శక్తులకు తాకట్టు పెట్టే దుర్మార్గమైన చర్యకు పూనుకుందని ధ్వజమెత్తారు. ఆదివాసీలు చేస్తున్న న్యాయమైన పోరాటానికి తమ పార్టీ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. హెచ్‌సీయూ రిటైర్డ్ ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ పోడు భూముల పట్టాల కోసం ఆదివాసీయులు సుదీర్ఘకాలం ఉద్యమిస్తున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా తొలిసారి పోరాడింది ఈ దేశంలో ఉన్న ఆదివాసీ దళితులేనని గుర్తు చేశారు. పోరాటం ఒక్కటే ఈ సమస్య పరిష్కారానికి మార్గమని, పట్టాలు సాధించేవరకు ఆదివాసీలు, గిరిజనులు పోరాటం చేయాలని, వారు చేసే న్యాయమైన పోరాటానికి తమ వంతు మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. ఆదివాసి అటవీ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ నాయకులు మండల వెంకన్న, అంజయ్యనాయక్, కెచ్చల రంగారెడ్డి, జక్కుల వెంకటయ్య, మామిడాల భిక్షపతి తదితరులు మాట్లాడుతూ పోడుభూములకు పట్టాలిస్తామని అసెంబ్లీలో ప్రకటించిన ముఖ్యమంత్రి కేవలం ప్రచారానికి పరిమితం కాకుండా తన ప్రకటనను అమలుచేసిన తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. మహబూబాద్, ఉట్నూరు ప్రాంతంలో టైగర్ జోన్ పేరిట ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించే దుర్మార్గమైన చర్యలను విరమించుకోవాలని, మునుగోడు ఉపెన్నికల సందర్భంగా చేసిన వాగ్ధానం ప్రకారం వన్‌టైం సెటిల్మెంట్ ద్వారా హక్కు పత్రాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా



ధర్నానుద్దేసించి ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ కోదండరాం

కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ జూలకంటి రంగారెడ్డి, కాంగ్రెస్ నేత మల్లు రవి, ప్రజాపంథా రాష్ట్ర నాయకులు వి.ప్రభాకర్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మధు, రాష్ట్ర నాయకులు సాధినేని వెంకటేశ్వరరావు, గోవర్ధన్, సిపిఐ రాష్ట్ర నాయకులు పద్మ, ఆమాద్మీ నాయకులు డాక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## లాకప్‌డెత్‌పై హోంమంత్రి ఎందుకు నోరు విప్పడం లేదు?

### పిసిసి ఉపాధ్యక్షుడు వినోద్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** మైనార్టీకి సంబంధించి ఖదీర్‌ఖాన్ లాకప్‌డెత్‌ను కప్పిపుచ్చుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని పిసిసి ఉపాధ్యక్షుడు వినోద్‌రెడ్డి మండి పడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా పిసిసి మైనార్టీ సెల్ నాయకులు హాజరితో కలిసి వినోద్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. లాకప్‌డెత్‌పై హోంమంత్రి మహమూద్‌అలీ ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం విచారణ కమిటీని ఎందుకు నియమించ లేదన్నారు. లాకప్‌డెత్‌పై సమగ్ర విచారణ జరపాలని డిజిపికి ఫిర్యాదు చేసామని, అయినా డిజిపి నుంచి ఎటువంటి స్పందన లేదన్నారు. మైనార్టీలకు నేనే రక్షణ అని చెప్పే అసదుద్దీన్ ఓవైసి ఎందుకు మాట్లాడటం లేదన్నారు. ప్రత్యేక ఇన్వెస్టిగేషన్ టీంతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడంతోపాటు ఘటనకు కారణమైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్రంలో కుటుంబ పాలనను గద్దె దించాల్సిందే

### తెలంగాణకు పూర్వవైభవం కాంగ్రెస్‌తోనే సాధ్యం
### మాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి
### పిసిసి అధ్యక్షుడు అనుముల రేవంత్‌రెడ్డి



**వరంగల్-ప్రభాతవార్త, ఫిబ్రవరి 20:** కెసిఆర్ కుటుంబ పాలనతోనే రాష్ట్రం అప్పుల పాలైందని తల ఒక్కంటికి అసెంబ్లి సాక్షిగి చెప్పిన లెక్కల ప్రకారమే తల ఒక్కంటికి లక్ష అప్పు చేసి పెట్టాడని తెలంగాణ ప్రదేశ్ కమిటి సభ్యులు మల్కాజ్‌గిరి ఎంపి అనుముల రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన హాత్‌సే హత్ జోడో పాధయాత్రంలో భాగంగా సోమవారం హన్మకొండ జిల్లా గ్రేటర్ వరంగల్ మహానగరంలోని పశ్చిమ నియోజక వర్గం సభేదారి, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుండి ప్రారంభం అయ్యి అమరవీరుల స్థూపం మీదుగా కాళోజి విగ్రహం, ఏకశిల పార్క్, హన్మకొండ చౌరస్తా హెడ్‌క్వార్టర్ మీదుగా సాగింది. ఈ సందర్భంగా రేంత్ రెడ్డి మాట్లాడుతూ అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం దోచుకుంటుందని నియోజక వర్గాల్లో ఎమ్మెల్యేలు మంత్రులు దోచుకుంటున్నారని అన్నారు. వీల్లు చేసిన అప్పులతో రాష్ట్రంలోని ప్రజానీకానికి తలా ఒక్కంటికి సమారు లక్ష రూపాయల అప్పు తయారు అయ్యిందని, రెక్కాడితే డొక్కాడని పేద ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ ఇప్పటి వరకు పేద ప్రజలకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు రాష్ట్ర స్థాయిలో ఎక్కడా ఇవ్వకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఉన్న ఇండ్లను కూల గొట్టి గుడిసెలో అయినా ఇరుగు పొరుగు వారితో బందువులుగా ఉన్న ప్రజల మధ్య డబుల్ బెడ్రూం పేరుతో రోడ్డున పడేశారని, కూల్చిన నాలుగు ఇండ్లకు ఒక్క ఇల్లుకూడా నిర్మించక పోయేసరికి ఇండ్లు కోల్పోయిన వారి మధ్య చిచ్చు పెట్టి కేసులు పెట్టుకునే కాడికి తీసుకు వచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్య మంత్రిదేనని అన్నారు. తెలంగాణ ప్రజలు గమనించి రానున్న ఎన్నికలకు ఇదే ప్రచారంగా భావించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవించాలని అప్పుడే అప్పుడే రాష్ట్ర కుటుంబ పాలననుండి భూకబ్జాదారుల నుండి గుత్తేదారుల నుండి కాపాడ గలరని అన్నారు. హన్మకొండ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజెందర్ రెడ్డి, నమిండ్ల శ్రీనివాస్, 62వ డివిజన్ కార్పోరేటర్ జక్కుల రవిందర్ మండల జిల్లా డివిజన్ నాయకులు కార్యకర్తలు ప్రజలు అభిమానులు పాల్గొన్నారు.

## 'హాథ్ సే హాథ్ జోడో' నియోజకవర్గ సమన్వకర్తల నియామకం

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** రాష్ట్రంలో హాథ్ సే హాథ్ జోడో యాత్రంలో భాగంగా సమన్వయకర్తలను టిపిసిసి నియమించింది. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ సోమవారం ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గాలకు సంబంధించి ఇంచార్జ్‌లను నియమించారు. మొత్తం 64 మంది టిపిసిసి కార్యదర్శులకు 'హాథ్ సే హాథ్ జోడో' నియోజక వర్గాలకు సంబంధించి సమన్వయకర్తలుగా నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి.

## అధికార పార్టీ నేతల ఇళ్లలో 'ఇడి' సోదాలు

**రాయ్‌పూర్, ఫిబ్రవరి 20:** ఛత్తీస్‌గఢ్ బొగ్గు అక్రమ మైనింగ్ కుంభకోణం కేసులో ఇడి మరోసారి కొరడా ఝుళిపించింది. దర్యాప్తులో భాగంగా ఇడి అధికారులు సోమవారం రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ నేతల నివాసాలతోపాటు ఇతర ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. రాజధాని రాయ్‌పుర్‌లో ఫిబ్రవరి 24-26 వరకు నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ సమావేశాలకు ముందు ఈ దాడులు జరగడం విశేషం. దుర్గ్ జిల్లాలోని భిలాయ్ ఎమ్మెల్యే దేవేంద్ర యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కోశాధికారి రాంగోపాల్ అగర్వాల్, రాష్ట్ర భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఛైర్మన్ సుశీల్ సన్నీ అగర్వాల్, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్పీ సింగ్ నివాసాలతో పాటు 10కిపైగా ప్రాంతాల్లో సోమవారం ఉదయం నుంచి సోదాలు కొనసాగించారు. మరికొంత మంది అధికార పార్టీ నేతలు ఇందులో ఉన్నారు.

మరోవైపు తాజా సోదాలను కాంగ్రెస్ ఖండించింది. ఈ దాడులకు నిరసనగా ఆందోళనలు చేపట్టనున్నట్లు ప్రకటించింది. పార్టీ సమావేశాల నేపథ్యంలోనే దాడులు జరుగుతున్నాయని, అయితే ఇవేమీ తమను అడ్డుకోలేవని ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్ బిజెపిపై విరుచుకుపడ్డారు. భారత్ జోడో యాత్ర విజయవంతం కావడం, అదానీ నిజానిజాలు బయటకు రావడంతో బిజెపి నిరాశకు గురవుతోందని, వాటిపై నుంచి దృషిన మళ్లించేందుకే సోదాలు నిర్వహిస్తున్నట్లు ఆరోపించారు. తమ పార్టీ ప్లీనరీ సమావేశాలకు బిజెపి భయపడుతోందని కాంగ్రెస్ రాష్ట్ర కమ్యూనికేషన్ విభాగం అధినేత సుశీల్ ఆనంద్ శుక్లా తెలిపారు. సహజ వనరులు అధికంగా ఉన్న ఛత్తీస్‌గఢ్ బొగ్గు లెవీ కుంభకోణం రూపంలో గడచిన రెండేళ్లలో రూ.450 కోట్ల మేరకు భారీ దోపిడీ కుట్ర జరిగిందన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి.

## అనారోగ్య భయంతో.. పసిపిల్లలతో కలిసి తల్లి ఆత్మహత్య

### ● మంచినీటి సంప్‌లో మృతదేహాలు

**హైదరాబాద్ (అల్వాల్), ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** ముగ్గురు బిడ్డలు గతంలో అనారోగ్యంతో మృతి చెందారు. తొమ్మిది రోజులు క్రితం కవలలు జన్మించగా వారిలో ఒకరి ఆరోగ్యం దిగజారింది. ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన ఐదు రోజులుకే నవ శిశువులుతో కలిసి మంచినీటి సంప్‌లో పడి తల్లి ఆత్మహత్యకు పాల్పడిన విషాదకర ఘటన అల్వాల్‌లో చోటు చేసుకుంది. ఆత్మహత్యలకు సంబంధించి బాధితులు కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అల్వాల్ శివానగర్‌లో నివసిస్తున్న మెదక్ జిల్లాకు చెందిన బీద సంధ్యారాణి(29) నర్సింగ్ రావుల మేనరిక వివాహం 2012 ఆగస్టులో జరిగింది. 2017లో దంపతులకు ఇద్దరు మగ కవల పిల్లలు పట్టగా 2018లో మరో ఆడ బిడ్డ జన్మించింది. ముగ్గురు పిల్లలు అనారోగ్యం కారణంగా 2019 సంవత్సరంలో మృతి చెందారు. మేనరికం వివాహం కారణంగానే అనారోగ్యంతో పిల్లలు పుడుతున్నారనే భావన సంధ్యారాణిలో నాటుకు పోయింది.

ఈ నెల 11వ తేదీన (ఒక ఆడ ఒక మగ) కవల పిల్లలు జన్మించారు. ఇద్దరు శిశువులు పుట్టిన దగ్గర నుంచి నీరసంగా ఉండడం జరిగింది. ఈ నేపథ్యంలో మగ శిశువును కొంపల్లిలోని ఓ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. ఈ నెల 14వ తేదీన ఆసుపత్రి నుంచి ఇంటికి తీసుకుని వచ్చారు. గతంలో అనారోగ్యం కారణంగా ఇదే తరహాలో ముగ్గురు పిల్లలు చని పోయారనే బాధ మాతృమూర్తిని వేధిస్తూ ఉంది. పిల్లలు భవిష్యత్తు ఎలా ఉంటుందనే ఆందోళన ఆమెను కొద్ది రోజులుగా పట్టి పీడిస్తోంది. 19వ తేదీ ఆదివారం అర్ధరాత్రి ఇంట్లో అందరు పడుకున్న తరువాత ఇంటిలోని మంచినీటి సంప్‌లో ఇద్దరు శిశువులను పడేసి తాను కూడా దానిలోనే దూకి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. సంధ్యారాణి ఇద్దరు పిల్లలు కనిపించక పోయే సరికి అదే రోజు రాత్రి కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు పరిసరాలను జల్లెడ పట్టారు. ఆఖరిగా అనుమానంతో సంప్‌ను పరిశీలించగా అందులో ముగ్గురు మృతదేహాలు కనిపించాయి. ఇదిలా ఉండగా సంప్ చాలా చిన్నదిగా ఉన్న నేపథ్యంలో మహిళ దానిలో పడి ఆత్మహత్య చేసుకోగలదా అనే అనుమానాలు కలుగుతున్నాయి. కుటుంబ సభ్యులు మాత్రం ఎవరిపైనా అనుమానాలు లేవని పేర్కొంటున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ఆత్మహత్యకు పాల్పడిన సంధ్యారాణి(ఫైల్)

## ప్రభుత్వ గురుకులాలు, పాఠశాలల్లో టీచర్ పోస్టులను భర్తీ చేయండి

### సిఎస్‌కు ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకులాలు, ప్రభుత్వపాఠశాల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వప్రధాన కార్యదర్శి ఎ.శాంతకుమారిని కోరారు. ఈమేరకు సోమవారం ఆమె కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మనమూరు -మనబడి కార్యక్రమం తీసుకుందని అయితే మౌళిక సదుపాయాలకు చర్యలు తీసుకుంటున్నారు కానీ టీచర్ పోస్టులభర్తీపై నిర్లక్ష్యం చేస్తుందన్నారు. వివిధ ప్రభుత్వపాఠశాలల్లో వేలసంఖ్యలో పోస్టులకు ఖాళీగా ఉన్నప్పటికీ ప్రభుత్వం భర్తీ చేయడం లేదన్నారు. టీచర్లు లేరిన తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపడం లేదని పాఠశాలలకు పిల్లలు రావడం లేదని పలు పాఠశాలలుసైతం మూసివేస్తున్నారన్నారు. ప్రతిక్లాస్‌కు, ప్రతి సబ్జెక్ట్‌కు టీచర్ ఉంటే తప్పకుండా పాఠశాలలు నడస్తుయని విద్యార్థుల తల్లిదండ్రులు సైతం నమ్మకంగా పంపిస్తారని కృష్ణయ్య అన్నారు. కావున సిఎం కెసిఆర్‌తో చర్చించి టీచర్ పోస్టులు భర్తీ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సిఎస్‌ను కోరినట్లు పేర్కొన్నారు.సిఎస్‌ను కలిసిన వారిలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, ఉపాధ్యక్షులు గుజ్జసత్యం, ఎర్రసత్యం, భూపేష్‌సాగర్, సుధాకర్, నాగరాజు, వీరస్వామి, నర్సింహ్మగౌడ్, నిఃల్ తదితరులు పాల్గొన్నారు.

వార్త

మంచి పనిని మించిన పూజ లేదు,
మానవతను మించిన మతం లేదు
-అంబేద్కర్

# ఠాణాల్లో పెరుగుతున్న హింస!


ఆదుకోవాల్సిన చేతులే అరాచకానికి, హింసలకు పాల్పడుతూ అమాయకుల ప్రాణాలు తీస్తుంటే ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి? పోలీసుల్లో మార్పులు తీసుకురావాలని ముఖ్యంగా ఫ్రెండ్లీ పోలీసులుగా తయారు చేయాలని ఒకపక్క ప్రయత్నాలు చేస్తుంటే మరొక పక్క కొందరు పోలీసులు వ్యవహరిస్తున్న తీరు పోలీసు శాఖప్రతిష్టకు మచ్చ తీసుకువస్తున్నది. పోలీసుస్టేషన్‌లలో పెరుగుతున్న హింసపట్ల సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కేవలం కొందరు పోలీసు అధికారులు, ఉద్యోగుల ప్రవర్తన, వ్యవహారశైలి కారణంగా మొత్తం పోలీసు శాఖే అప్రతిష్టపాలవుతున్నది. తాజాగా తెలంగాణలో మెదక్‌పట్టణ పోలీసు స్టేషన్‌లో ఖదీర్‌ఖాన్ అనే నిరుపేద కస్టడీ మరణం సంచలనం రేపింది. చైన్‌స్నాచింగ్ కేసులో పోలీసులు అనుమానంతో కస్టడీలోకి తీసుకొని అయిదు రోజులపాటు చిత్రహింసలకు గురిచేయడంతో అనారోగ్యం పాలై గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. పోలీసుల దెబ్బలవల్లనే మరణించాడని మృతుని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించి సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్‌తోసహా మరో ఇద్దరు కానిస్టేబుళ్లపై సస్పెన్షన్ వేటువేశారు. దీనిపై సమగ్ర విచారణకు తెలంగాణ రాష్ట్ర డిజిపి అంజనీకుమార్ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణలో ఇది మొదటిదికాదు. ఎన్నో జరిగాయి.గడిచిన ఏడేళ్ల కాలంలో ఎనిమిదిచోట్ల ఇటువంటి సంఘటనలు జరిగితే అందులో నాలుగు లాకప్ డెత్‌లు, మరో నాలుగు కస్టడీ మరణాలు వెలుగుచూశాయి. 2020-21 జూన్‌లో యాదాద్రిజిల్లా అడ్డగూడూరు పోలీసుస్టేషన్‌లో దళిత మహిళ మరియమ్మ పోలీసు లాకప్‌డెత్‌లో మరణించడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపగా దీనిపై స్పందించిన ప్రభుత్వం బాధ్యులైన అధికారులతోపాటు కానిస్టేబుల్స్‌పై కూడా చర్యలు చేపట్టింది. రెండు లక్షల రూపాయలు దొంగలించారనే కారణంగా తల్లీకుమారులైన మరియమ్మ, ఉదయ్‌కిరణ్‌పై కేసు నమోదు చేసి విచారణ కోసం పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చి తీవ్రంగా కొట్టడంతో తల్లి మరియమ్మ మరణించింది.దీనిపై జాతీయ ఎస్సీకమిషన్ తీవ్రంగా స్పందించింది. ఆ సంఘటన మరువకముందే తాజాగా మెదక్ పట్టణంలో చోటు చేసుకున్న సంఘటన చర్చనీయాంశమైంది.తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా కూడా పోలీసు కస్టడీ మరణాలు యేటా పెరుగుతూనే ఉన్నాయి. కేంద్ర హోంశాఖ 2020 ఏప్రిల్‌లో లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ 2019 ఏప్రిల్ ఒకటి నుంచి 2020 మార్చి 31వరకు 113 మంది పోలీసు కస్టడీలో మరణించినట్లు ప్రకటించింది. దోపిడీ, దొంగతనాలు, అఘాయిత్యాల కేసుల్లో చిక్కుకున్నవారే ఎక్కువగా పోలీసు హింసకు గురవుతున్నారు.కొందరు పోలీసులు అత్యుత్సాహంతో అతిగా ప్రవర్తించి చిత్రహింసలు పెడితే ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయి. పోలీసు స్టేషన్‌లలో పెరిగిపోతున్న హింసపై దేశవ్యాప్తంగా చర్చలు జరుగుతున్నా నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని పాలకులు చెప్తున్నా ఆచరణలో కన్పించడం లేదు. వాస్తవంగా చూస్తే బ్రిటిష్‌పాలకులు భారత్‌ను వీడిపోయి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా పోలీసు వ్యవస్థలో వారి పాలన ఛాయలు నేటికీ కొనసాగుతున్నాయి.1857 నాటి ప్రథమ స్వాతంత్ర్యం సంగ్రామం తర్వాత భారత్‌పై తమ పట్టును మరింత సాధించేందుకు 1861లో పోలీసుచట్టాన్ని ప్రవేశపెట్టారు. నేటికీ అదే చట్టం కొనసాగుతుందని చెప్పొచ్చు. కొన్ని రాష్ట్రాల్లో ఈచట్టాన్ని కొంతమేరకు సవరించినప్పటికీ పూర్తిగా తొలిగించలేకపోయారు. స్వాతంత్ర్యం తర్వాత మొదటిసారిగా పోలీసుశాఖలో సంస్కరణలకోసం1977లో కేంద్రం జాతీయ పోలీసు కమిషన్‌ను నియమించింది. పోలీసు సంస్కరణలకు సంబంధించి ఆ కమిషన్ పలు ప్రతిపాదనలు చేసింది.వాటిలో అనేక అంశాలను పట్టించుకున్న దాఖలాలు లేవు. దీనిపై పదవీవిరమణ పొందిన ప్రకాశ్‌సింగ్,ఎన్‌కె సింగ్ ఇద్దరు ఉన్నతాధికారులు సుప్రీం కోర్టును ఆశ్రయించి విచారణలో భాగంగా సుప్రీంకోర్టు ఏడు ఆదేశాలను అమలు చేయాలని సూచించింది. ఆదేశాలను రాష్ట్రాలు పాటిస్తున్నాయా? లేదా అని సర్వోన్నత న్యాయస్థానం 2008లో ముగ్గురు సభ్యులతో పరిశీలన కమిటీని నియ మించింది. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తోసహా దాదాపు ఏ రాష్ట్రంలోనూ సుప్రీంఆదేశాలు అమలు కావడం లేదని తేలింది. ఆ తర్వాత కొన్నిరాష్ట్రాలు కొంతమేరకు అమలు చేస్తున్నా పూర్తిస్థాయిలో అమలు కాలేదని చెప్పొచ్చు. పోలీసు స్టేషన్లల్లో నిందితులు చిత్రహింసలకు గురి కాకూడదనే ఉద్దేశ్యంతో అన్ని పోలీసు స్టేషన్లల్లో వాటి పరిసర ప్రాంతాల్లో పూర్తిగా కన్పించేలా సిసిటివీ కెమె రాలను ఏర్పాటు చేయాలని పరమవీర్‌సింగ్ సైనీవర్సెస్ బల్వీర్ సింగ్ కేసులో సుప్రీంకోర్టు 2020లో ఆదేశాలు ఇచ్చింది. అంతేకాదు జిల్లా రాష్ట్రస్థాయిలో పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. నేటికీ దేశంలోని అనేక పోలీసుస్టేషన్లలో పూర్తిస్థాయి ఏర్పాట్లు కాలేదనే చెప్పొచ్చు.అధికశాతం ఈ హింసలు నిరుపేదలు, దళితులు, గిరిజనులు, బిసిలు, రాజకీయ అండలేని వారిపైనే జరుగుతున్నాయి. సీఆర్‌పీసీ, ఐపీసీ ఎవిడెన్స్‌యాక్ట్ తదితర చట్టాల్లో సంస్కరణలు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం సమాయత్తం అవుతున్నదని మొన్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా ప్రకటించారు. కనీసం ఆ సంస్కరణలు అయినా అమ లైతే కొంతలోకొంత మార్పు వస్తుందేమో. ఏదిఏమైనా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

జరిగిన దానికై వెనక్కి చూడక, జరగబోయే దానికై ముందుకు నడువు. చదరంగంలో వలెనే జీవితంలో కూడా ముందుచూపే జయిస్తుంది.




బెంజమిన్ డిజ్రాయలి

పశుత్వం నుండి రావటం, మానవత్వంతో జీవించడం, దివ్యత్వంతో అంతమొందటమే మానవ లక్షణం.



సత్యసాయిబాబ

## ప్రజావాక్కు



### మాతృభాషను బతికించండి

మాతృభాషను విద్యార్థులకు దూరంచేస్తే ఆజాతికి సంబంధించిన సంస్కృతీ సాంప్రదాయాలు సైతంవారికి చేరవని పాలకులు గ్రహించాలి. పలురాష్ట్రాల్లో ప్రాథమికస్థాయిలో మాతృభాషకే పట్టం కడుతున్నారు. ఆంగ్లభాష అవసరమే అయినా మాతృభాషను విస్మరించరాదు.మన మాతృభాష అయిన తెలుగు భాషకు పూర్వపు వైభవం రావాలంటే తెలుగు ప్రభుత్వాలు ముందుకు రావాలి. ఒకప్పుడు వెలుగు జిలుగులు విరజిమ్మిన తెలుగు భాషకు పరభాషా వ్యామోహమనే గ్రహణం పట్టి మబ్బులు కమ్మేస్తున్నాయి.దాంతో మనసంస్కృతీ సాంప్రదాయాలుమరుగునపడుతున్నాయి. మాతృభాషను ప్రోత్సహించే తెలుగు పత్రికలు కనుమరుగవుతున్నాయి.ఇప్పటికైనా తెలుగు రాష్ట్రాలముఖ్యమంత్రులు మాతృభాషలోచదివిన వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తే, మాతృభాష పట్లమక్కువ ఏర్పడుతుంది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### పోలీసులు ఆత్మవిమర్శ చేసుకోవాలి

తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో ప్రతిపక్ష నేత చంద్రబాబు సభకుముందుగా అనుమతిచ్చిన పోలీసులు ఆ తర్వాత ఆయన కుఅనుమతి లేదనిరోడ్డులపై బైఠాయించి అడ్డుకోవడం సరికాదు. ఏ కారణాలతో అనుమతి నిరాకరించారో ఆ కారణాలు సహేతుకం కాదని ఆయన సభ విజయవంతంగా నిర్వహించి నిరూపించారు. మరి తప్పు పోలీసులదా లేక చంద్రబాబుదా? ఈ విపరీత పోకడలను ప్రజాస్వామ్య ప్రియులందరూ ముక్తకంఠంతోఖండిస్తున్నారు.రాజకీయపార్టీల, ప్రజాసంఘాల ప్రజాస్వామ్య హక్కులను పోలీసులుహరించలేరు.రేపటి నాడు ఇదే అంశంపై పోలీసులు న్యాయస్థానం ముందు దోషులుగా నిలబడవలసి వస్తుంది. అప్పుడు ఈ పాలకులు వారిని కాపాడలేరు.ఇప్పటికేతమ దురుసుప్రవర్తనతోన్యాయస్థానం చివాట్లు తింటున్న వైనాన్ని పోలీసులు గుర్తెరిగి విధులు నిర్వహించాలి.

-జి.రామకృష్ణ,ఏలూరు, ఏలూరుజిల్లా

### అనైతిక చర్య

రాష్ట్రంలో కొన్ని నగర పాలక సంస్థలు స్మశానాల్లో శవ దహనానికి మూడు నుండి ఐదు వేల దాకా పేద, గొప్ప అన్న భేదం లేకుండా అధికారికంగావసూలు చేస్తున్నారు. ఇటువంటి నిర్ణయంపై సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతున్నా పాలకులు వెనుకడుగు వేయకపోవడం ఆందోళనకరం.పట్టణ, స్థానిక సంస్థలు తమ సామాజిక బాధ్యతలో భాగంగా కొన్ని సేవలు ఉచితంగా అందించాల్సి ఉంది. స్మశాన సేవలు ఈ ఉచిత కోవలోకే చెందుతాయి.

-ఎన్.సురేష్‌కుమార్,విజయవాడ

### ఉపాధి పరిశ్రమలు

తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడిదారీ సంస్థలు పరిశ్రమల స్థాపనకు ఆలోచిస్తున్నాయి.పరిశ్రమల స్థాపననిరుద్యోగ నిర్మూలనకు, యువతకు, విద్యావంతులకు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఉండాలి. ప్రభుత్వరంగంతోపాటుగా ప్రైవేట్ రంగంలో కూడారిజర్వేషన్లు కల్పించే విధంగా ఉండాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్ సంస్థలకు అనుమతులు ఇవ్వడం. సబ్సిడీలు ఇవ్వడం, రుణాలు ఇవ్వడం జరుగుతుంది. కనుక ఎక్కువ ఉపాధి అవకాశాలు కల్పించడంకోసం పరిశ్రమలలో యంత్ర పరికరాల ఉపయోగం తగ్గించి నిరుద్యోగులకు ఉపాధి చూపి ఆర్థిక సామాజిక అభివృద్ధికి పరిశ్రమల స్థాపన కృషి చేయాలి. స్థానిక యువతకు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. వృత్తి నైపుణ్యం కలిగిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. రెండవ ప్రపంచవర్షప్రణాళికలో పారిశ్రామిక రంగానికి ప్రాధాన్యత కల్పించడం జరిగింది.ఈ ప్రాంత నిరుద్యోగులు ఇతర దేశాలకు ఉపాధి నిమిత్తం వెళ్తున్నారు.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### ఘరానా పెద్దలు!

దేశవ్యాప్తంగా కేంద్ర నేరపరిశోధకసంస్థలు చేపట్టిన దర్యాప్తులు, కేసుల విచారణ నత్తనడకన కొనసాగుతుండడం పాలకులకు దోషులను శిక్షించాలన్న చిత్తశుద్ధి లేదన్న అభిప్రాయం సామాన్యులకు సైతంకలుగుతుంది.నిజం బయటకు రావాలంటూ చిలకపలుకులు పలుకుతూ దర్యాప్తులు ముందుకు సాగకుండా అవాంతరాలు సృష్టిస్తున్నారు. కోర్టులు ఆదేశించినా దర్యాప్తు సంస్థలు విచారణ ప్రక్రియను వేగవంతం చేయడం లేదంటే దీనివెనుక రాజకీయ అధికారం చెలాయిస్తున్న ఘరానా పెద్దల హస్తం ఉందని ఖచ్చితంగా చెప్పవచ్చు. ఇక వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం ఎలా కలుగుతుంది?

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### హిందూ ధర్మాలను వక్రీకరించరాదు

ప్రాచీన భారతదేశంలో హిందూ ధర్మాలు విలసిల్లుతున్నాయి. అయితే కొంత మంది మన సనాతన ధర్మాలను వక్రీకరిస్తున్నారు అది తప్పు. అన్ని మతాలకు, కులాలకు దిశానిర్దేశం చేసేది మన హిందూమతం. హిందూ పూజారులు సర్వేజనా సుఖీనోభవంతు, లోకా సమస్త సుఖినోభవంతు అని ఆశీర్వదిస్తారు. సర్వజనులంటే అన్నిమతాలు, కులాలు అందులో ఉంటాయి. లోకాలు అంటే భూగోళంలో ఉండే ఇతర దేశాలు ఉంటాయి. అన్ని మతాల వారిని ఆశీర్వదించినట్లే కదా. మరి హిందూ మత ధర్మాలను వ్యతిరేకించడం మంచిదికాదు.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మాతృభాషల అంతర్ధానం, చరిత్రకు తీరని ద్రోహం

తెలుగు పదానికి ఎన్నోఅర్థాలు. తెలుగు శబ్దానికి ఎన్నో నర్మగర్భితమైన భావాలు. తెలుగు అక్షరం రీవికి దర్పణం. తెలుగు ఒక మనోజ్ఞమైన పూలవనంలో విరిసిన అరుదైన భాషాపుష్పం. తెలుగు వ్యాకరణం భాషకు అలంకారం. తెలుగుభాష ఉప్పునీటి సంద్రంలో కలిసిపోతున్న జాడలుఅగుపిస్తున్నాయి. తెలుగుభాషా ఔన్నత్యం గతచరిత్రాల మిగిలిపోతున్నది. తెలుగుభాషా హిమశిఖరం తీక్షణమైన ఆంగ్లభాషా వేడిమిలో కరిగిపోయి,కూలిపోయి, కన్నీటి ప్రవహామై కదలిపోతున్నది.ఇకనైనా తెలుగుభాషా ఔన్నత్యాన్ని కాపాడుకోవాలి. భాషల పరిరక్షణకు అంతర్జాతీయ సమాజం నడుం బిగించాలి.



సుంకవల్లి సత్తిరాజు

మాతృభాషల పరిరక్షణ విషయంలో మొద్దునిద్ర పనికిరాదు. ఆంగ్లభాష ఆధిపత్యం చెలాయిస్తున్న వర్తమాన చరిత్రలో అంతరిస్తున్న ప్రపంచభాషలను పునర్జీవింప చేయాలి. భాషల పరిరక్షణకు కృషిచేయాలి. తమకుంటూ ఒక గుర్తింపు, తమ దేశానికి, తమ ప్రాంతానికి ఒక విశిష్టతను చేకూర్చి, తమ ఉనికిని కాపాడుకోవడానికి చేసే ప్రయత్నాల్లో భాగంగా వివిధ రూపాల్లో ప్రపంచంలో అనేక ఉద్యమాలు జరిగాయి. అలాంటి ప్రయత్నాల్లో భాగంగా సాగిన మహా ఉద్యమమే బంగ్లా భాషోద్యమం. తమ భాషను నిర్లక్ష్యం చేస్తూ, తమను ద్వితీయ శ్రేణి పౌరులుగా దిగజార్చడం పట్ల బంగ్లాప్రజల్లో పెల్లుబికిన ఆవేశం మహోగ్రరూపందాల్చింది.1952వ సంవత్సరం ఫిబ్రవరి 21వ తేదీన పాకిస్థాన్ ప్రభుత్వంపై అప్పటి తూర్పు బెంగాల్ ప్రజలు (ప్రస్తుత బంగ్లాదేశ్) సాగించిన మహోద్ధృతమైన భాషాపోరాటం రక్తపాతానికి దారితీసింది. తదనంతరం జరిగిన పరిణామాల గురించి ప్రత్యేకించి చెప్పనక్కరలేదు. మాతృభాషలను పరిరక్షించవలసిన అవశ్యకతలను, అంతరిస్తున్న భాషల పునః ప్రతిష్టాపన కోసం యునెస్కో ప్రతీ యేటా ఫిబ్రవరి 21వ తేదీన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా పాటించాలని నిర్ణయించింది. దీనికి అప్పట్లో సాగిన బంగ్లాప్రజల భాషోద్యమం స్ఫూర్తి. అంతర్జాతీయ భాషల విషయం ప్రస్తావించే ముందు మన తెలుగు భాషా ప్రస్థానం గురించి విశ్లేషించాలి. తెలుగుఅక్షరాలు ప్రపంచ భాషావనంలో విరబూసిన పరిమళసుమాలు. తెలుగు పదాలు తెలుగు భాషా వినీలాకాశంలో మెరిసే అందమైన నక్షత్రాలు. అరవిరిసిన మందారాలు. తెలుగు పలుకు అందమైన హరివిల్లు. కవ్వంతో చిలికిన వెన్నలా గోచరించే తెలుగుభాషా రసాస్వాదనం తెలుగు నాలుకల పూర్వజన్మ పుణ్యఫలం. పొలాల్లో, హలాల్లో, కవుల కలాల్లో, గాయకుల గళాల్లో కదం తొక్కే భాష తెలుగు. అయితే ఇది ఒకప్పటి మాట. దినదిన ప్రవర్ధమానంగా సాగవలసిన తెలుగు పరభాష పరభాషావ్యామోహ ఫలితంగా తెలుగు గొంతులకు గరళ సదృశంలా మారింది. అవహేళనలకు గురవుతున్నది. ప్రపంచ భాషలను పరిరక్షించుకోవాలనే లక్ష్యం భాషల అంతర్థానంతో నీరుగారి, నిస్సహాయంగా మిగులుతున్నది. ఇతర భాషల విషయం అలావుంచి తెలుగుభాష గురించి, తగ్గిపోతున్న తెలుగు వాడకం గురించి ఆలోచిస్తే భాషాభిమానులకు ఖేదం కలుగక మానదు. ఆంగ్లభాషా ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా అంతరిస్తున్న మాతృభాషలను పరిరక్షించవలసిన తరుణం ఏర్పడింది. జనని, జన్మభూమి స్వర్గంకంటే అత్యంత ప్రధానమైనవి. దేశభక్తిని, మాతృభక్తిని వదిలేసి, జీవించడం మానసిక మరణం లాంటిది. విశ్వ సౌభ్రాతృత్వ భావన సదా వాంఛనీయమే. ఇదే సందర్భంలో మనల్ని మనం అవమానించుకుంటూ, కేవలం స్వలాభం కోసం ఇతరులపై చూపించే కృత్రిమ మమకారాన్ని వదిలిపెట్టాలి. భాష విషయంలో కూడా ఇదేసూత్రం అన్వయించాలి. ఉపాధి కోసమో, ఉద్యోగం కోసమో వివిధ దేశాల సంస్కృతీ సాంప్రదాయాలను అవగతం చేసుకోవడం కోసమో, విజ్ఞాన సముపార్జనకోసమో, పరభాషలను నేర్చుకోవడం తప్పనిసరి. పరభాషలను నేర్చుకోవలసిన అవశ్యకత ఎంతైనా ఉంది. ఇదే సందర్భంలో మన మాతృభాషలను గౌరవించి, మాతృభాషల మనుగడను కొనసాగించవలసిన చారిత్రక అవసరాన్ని మరువరాదు. దురదృష్టవశాత్తూ పరభాషా వ్యామోహంతో మాతృభాష గొంతు నులిమేయడం మాతృగర్భ విచ్ఛేదనం లాంటిది. భ్రూణహత్యా సదృశ్యమైన అవాంఛనీయమైనచర్య. ప్రపంచంలో ఎన్నో భాషలు మనుగడ సాగించాయి. మరికొన్నిభాషలు పరభాషాధిక్యతతో అంతరించిపోయాయి. వేలాది సంవత్సరాల చరిత్ర గల వేలాది భాషలు కేవలం వేళ్ల సంఖ్యలో లెక్కించే దీనస్థితికి చేరుకున్నాయి. వివిధ దేశాల,ప్రాంతాల ప్రజల సంస్కృతిని, అస్థిత్వాన్ని కొనసాగించాలంటే వారివారి మాతృభాషలను కూడా గుర్తించి గౌరవించి, పరిరక్షించవలసిన బాధ్యత




నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

ఎంతైనా ఉంది. అంతరించిపోతున్న మాతృభాషలను రక్షించి, వాటి మనుగడను కొనసాగించాలనే లక్ష్యంతో యునెస్కో 2020వ సంవత్సరం నుండి ప్రతి యేటా ఫిబ్రవరి 21వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా 'మాతృభాషా దినోత్సవం' నిర్వహిస్తున్నది. ప్రపంచంలో ప్రస్తుతం సుమారు 190 కోట్లమంది ప్రజలు ఆంగ్లభాషను మాట్లాడుతున్నారు. సుమారు 60 దేశాల్లో ఆంగ్లం అధికారభాషగా చెలామణిలో ఉంది.బలమైన దేశాలు, ఇతర దేశాలను ఆక్రమించుకొని, ఆయా దేశాల భాషలను, సంస్కృతిని నాశనం చేయడం వలన వలస పాలన, సామ్రాజ్యవాద శక్తుల ప్రభావం వలన ఆంగ్లభాషా ప్రాభవం పెరిగింది. ఆంగ్లభాషతో పాటు, స్పానిష్ అరబిక్, ఫ్రెంచ్, రష్యన్, పోర్చుగీసు,రష్యన్ భాషలు ప్రపంచంలో తమ ఆధిక్యతను కొనసాగిస్తున్నాయి. మనదేశంలో హిందీ అత్యధికులు మాట్లాడే జాతీయ భాష. ప్రపంచంలో వంద కోట్లకుపైగా హిందీ మాట్లాడతారు. మరికొన్ని ఇతర దేశాల్లో కూడా హిందీ అధికార భాషగాఉంది. హిందీభాష తర్వాత మనదేశంలో బెంగాలీ, మరాఠీ, తెలుగు, తమిళం, గుజరాతీ భాషలు అత్యధికంగా మాట్లాడే ప్రాంతీయ భాషలు. ఒకప్పుడు ఎంతో వైభవాన్ని చవిచూసిన తెలుగుభాషా వైభవం క్రమేపీ క్షీణిస్తున్నది. భారతదేశంలో హిందీ తర్వాత అత్యధికంగా మాట్లాడే భాషల్లో తెలుగు మూడవ స్థానానికి దిగజారింది. తెలుగుభాష మాట్లాడేవారి సంఖ్య 8.11 కోట్లు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలతో పాటు యానాం, అండమాన్ నికోబార్, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్ వంటి ప్రాంతాల్లోను, ఇతర దేశాల్లోను కూడా తెలుగు తన అస్థిత్వం కొనసాగిస్తున్నది. అయితే తెలుగు భాష ఉద్దేశ్యపూర్వకంగా నిర్లక్ష్యానికి గురికావడం, తెలుగు మాట్లాడడం నామోషీగా భావించడం దురదృష్టకరం.భావదారిద్ర్యంతో మనం మన మాతృభాష తెలుగుకు తెగులు అంటిస్తున్నాం. ఆంగ్లభాషా పైత్యంతోతెలుగుభాషను అంధకారంలోకి నెట్టడం హృదయ శల్యం. తెలుగును విస్మరించి,ఉపాధికి పనికిరాదని అనుమానించి, అవమానించడం తెలుగు నేలపై తెలుగుపరాయి భాషగా పరిగణింపబడడం ఆవేదనకు గురిచేసే అంశం. సుమనోహరమైన అక్షరాల అల్లికతో, తేనె లాంటి పదాల పొందికతో ప్రవాహ సదృశ్యంలా సాగే అతి ప్రాచీనమైన మన తెలుగు భాష అత్యంత మనోహరమైనది. గ్రాంథికమైనా, వ్యవహారికమైనా, పొగడ్తలకైనా, తెగడ్తలకైనా, ముచ్చటైన, ఒద్దికైన మురిపాల భాష మన ముంగిటనుండగా ఆంగ్లభాషావ్యామోహంతో అమ్మభాషను తృణీకరించడం దారుణం. ఆంగ్లేయులు వారి భాషపై మమకారంతో మనదేశంలో ఆంగ్లాన్ని ప్రవేశపెట్టినా, బ్రౌన్ లాంటి మహామహులెందరో తెలుగుభాషా ప్రాశస్త్యాన్ని గుర్తించి, గౌరవించారు. తెలుగుభాషా ప్రాశస్త్యాన్ని కొనియాడడానికి కొలబద్దలు లేవు. శతాబ్దాల చరిత్రగల ప్రాచీన భాషమన తెలుగు.ఏ భాషకూ అందనంత శిఖరాగ్రభాగాన కొలువైయున్న తెలుగుభాషను నిర్లక్ష్యంచేయడం మనంకూర్చున్న కొమ్మును మనం నరుక్కున్న చందంగా ఉంది. మన రాష్ట్రాలన్నీ భాషా ప్రతిపదికనే విభజింపబడ్డాయి. ఈ విషయాన్ని మనం మరువకూడదు. మన భాషను అణగద్రొక్కడానికి ఇతర రాష్ట్రాలు అనేక ప్రయత్నాలు చేశాయి. అయినప్పటికీ తెలుగుభాష ప్రాచీనభాష హోదాను సొంతం చేసుకుంది. తెలుగుభాషా వికాసమంటూ హోరెత్తించిన వారంతా నేడు మౌనముద్రలోకి జారుకున్నారు. బతుకుదెరువుకు ఆంగ్లభాష ఎంత అవసరమో ఎలా బతకాలో నేర్పిన మాతృభాష కూడా అంతే అవసరం. అలాంటి మాతృభాష 'మృతభాష'గా మారుతుంటే తెలుగు భాషాభిమానుల ఘోష కంఠశోషగానే మిగిలిపోవడం మన భావదారిద్ర్యానికి నిదర్శనం. తేనెలొలుకు తేటతెలుగు నిస్తేజంగా మారడం అత్యంత బాధాకరం. మాతృభాష మనుసులో నుండి పెల్లుబికితే పరభాషలు ఉదర పోషణార్థం పుట్టుకొస్తున్నాయి. పరభాషలను నేర్చుకుంటూ, మాతృభాషను కాపాడుకోవాలి. తెలుగుభాష మన మాతృభాష కావడం మన అదృష్టం. అలాంటి తెలుగుభాషకు తెగులు పుట్టించడం మన భావదారిద్ర్యం. తెలుగు పదానికి ఎన్నో అర్థాలు. తెలుగు శబ్దానికి ఎన్నో నర్మగర్భితమైన భావాలు. తెలుగు అక్షరం రీవికి దర్పణం. తెలుగు ఒక మనోజ్ఞమైన పూలవనంలో విరిసిన అరుదైన భాషాపుష్పం. తెలుగు వ్యాకరణం భాషకు అలంకారం. తెలుగుభాష ఉప్పునీటి సంద్రంలో కలిసిపోతున్న జాడలు అగుపిస్తున్నాయి. తెలుగుభాషా ఔన్నత్యం గతచరిత్రాల మిగిలిపోతున్నది. తెలుగుభాషా హిమశిఖరం తీక్షణమైన ఆంగ్లభాషా వేడిమిలో కరిగిపోయి, కూలిపోయి, కన్నీటి ప్రవహామై కదలిపోతున్నది. ఇకనైనా తెలుగుభాషా ఔన్నత్యాన్ని కాపాడుకోవాలి. భాషల పరిరక్షణకు అంతర్జాతీయ సమాజం నడుం బిగించాలి. భాషలు అంతర్థానమైతే ఆయా ప్రాంతాల చరిత్ర, నాగరికత, సాంస్కృతిక సంపద కూడా అదృశ్యమయినట్టే. ఇకనైనా మేల్కొనాలి. అంతరిస్తున్న వేలాది భాషలను పునర్జీవింపచేయాలి. ●

# వివక్షత నిర్మూలన ద్వారానే సామాజిక న్యాయం

రామకిష్టయ్య సంగనభట్ల

ఐక్యరాజ్యసమితి 2007 నవంబర్ 26 నాటి సర్వసభ్య సమావేశంలో ప్రధానంగా పేదరిక నిర్మూలన, అందరికీ పని, ప్రజలందరి పూర్తి సమానత్వం, సంక్షేమ స్థాపన ప్రధానాంశాలుగా సమావేశం చర్చించింది. సామాజికన్యాయాన్ని ప్రోత్సహించవలసిన అవసరాన్ని గుర్తించి పేదరికం, లింగ సమానత్వం, నిరుద్యోగం, మానవ హక్కులు, సామాజిక రక్షణ వంటి అనేక సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నించడం, అంతర్జాతీయంగా వివిధదేశాల మధ్యస్నేహ బాంధవ్యాలు ఏర్పాటు చేయడం, సామరస్య వాతావరణం సాధించడం, వివిధ దేశాల మధ్య సమాన ప్రాతిపదికపై సంబంధాలు నెలకొల్పడం, విలువలు, స్వేచ్ఛ, వ్యక్తి గౌరవం, భద్రత, ఆర్థిక సామాజిక పురోభివృద్ధి వంటి ప్రాథమిక అంశాల విషయంలో ఎటువంటి వివక్షత పాటించకుండా సామాజిక న్యాయం అమలయ్యేలా చూడడం తదితర అంశాలపై విస్తృత స్థాయిలో చర్చించారు. ఫలితంగా ఆ సమావేశంలో మొదటిసారిగా సామాజిక న్యాయానికి సంబంధించిన సూత్రాలను రూపొందించింది. సామాజిక న్యాయం అనేది కేవలం నైతిక అవశ్యకత మాత్రమే కాదు, అది జాతీయ స్థిరత్వం, ప్రపంచ శ్రేయస్సుకు ఆధారం. మానవుడు నాగరికతకు అలవాటుపడే అవకాశాలు కలిగిన నాటి నుండి సామాజికన్యాయపాలన గురించికలలు కంటున్నాడు. ప్రజలంతా సమాన అవకాశాలు కలిగిఉండడం వారిజన్మహక్కు. అయితే అలాంటిహక్కులను అధికశాతం పొందలేకపోతున్నారు. ప్రపంచ జనాభాలో 80శాతం మందికి సామాజిక భద్రతవర్తింపు లేదు. ముఖ్యంగా మహిళలను తమ శక్తియుక్తులను వినియోగించుకుని, ఆర్థిక అభివృద్ధికి సమాన స్థాయిలో దోహదపడేందుకు అనేక రూపాల్లో ఉన్నవివక్షత అవరోధంగా మారుతున్నది. పర్యవసానంగా అధికసంఖ్యలో స్త్రీ పురుషులు నిరుద్యోగులుగా ఉంటున్నారు. శ్రామికజనాభాలో ఆశించిన స్థాయిలో శ్రమిస్తున్నప్పటికీ చాలీచాలని ఆదాయం ద్వారా దారిద్ర్య రేఖకు ఎగువకు తమ కుటుంబాలను తీసుకెళ్లలేకపోతున్నారు. అత్యధిక సంఖ్యా కులైన యువజన,స్త్రీ పురుషులకు ఎలాంటి ఉపాధులు లేవు. నిరుద్యోగ వ్యవస్థ అసాధారణ స్థాయికి పెరిగిపోతున్నది. యువత పని లేకుండా ఉంటూ అవాంఛిత అలవాట్లకులోనై తమ బంగారు జీవితాలను బలిపెడుతున్నారు. సామాజిక న్యాయం మానవ హక్కులు,సమానత్వం అనేభావనలపై ఆధార పడింది.సామాజిక న్యాయం సాధించాలంటే మానవ హక్కులను పరిరక్షించి, వాటికి విలువను ఇచ్చి, ప్రతి మనిషి గౌరవాన్ని గుర్తించి, సమానత్వం, ఐకమత్యం అనే సూత్రాల ఆధారంగా సాంఘిక సమానత్వ సమాజ స్థాపనజరగాలి.అన్నిరకాల మానవ దోపిడీ వ్యక్తీకరణలను అణచివేయాలి.యువజన స్త్రీ,పురుషుల ఉపాధి లేమితోపాటు నానాటికీ పెరిగిపోతున్న బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించే చర్యలుగైకొనాలి. అలాగే బలవంతపు చాకిరీ, ఉపాధి లేమి, స్త్రీ పురుషులు మానవ అక్రమ రవాణా, దారిద్ర్యం, ఉచ్చుల నుండి విముక్తి కలిగించాలి.ప్రతిపౌరునికి జీవనాధారం అంటే సముచిత ఉపాధి కల్పించాలి.ఉపాధి అవకాశాలు కల్పించాలి.పని ప్రదేశాల్లో మౌలికహక్కులను పరిరక్షించాలి. సామాజిక న్యాయం సాకారం కావాలంటే పేదరిక నిర్మూలనకు, ప్రజలకు పూర్తిఉపాధి, మంచి పనిని అందించడానికి స్త్రీపురుషులకు సమాన హక్కులనుసాధించడానికి, అలాగే అందరికీ సామాజిక సంక్షేమం, సామాజిక న్యాయాన్ని అందించడానికి పాలకవర్గాలు కృషి సల్పాలి.●

# అంతరిక్షరంగంలో సత్తా చాటనున్న భారత్



యేచన్ చంద్రశేఖర్

ఒకప్పుడు సాధారణ సైకిల్ పై రాకెట్‌ను అంతరిక్ష ప్రయోగ కేంద్రానికి తీసుకువెళ్లిన స్థాయి నుండి అంతరిక్ష రంగంలో భారతదేశం నేడు అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడుతూ అద్వితీయమైన ప్రగతి సాధిస్తోంది. దేశీయ ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టడంలో గణనీయ అనుభవం గడించిన భారత్ విదేశీ ఉపగ్రహాలను సైతం అతి తక్కువ ఖర్చుతో కక్ష్యలోకి పంపుతూ అంతర్జాతీయ ఖ్యాతినార్జించడంతోపాటు విదేశీ మారక ద్రవ్యాన్ని కూడా ఆర్జిస్తోంది. మన శాస్త్రవేత్తల మేధాసంపత్తి, అకుంఠిత దీక్షతోపాటు శాస్త్ర సాంకేతిక రంగానికి పెద్దపీట వేస్తూ భారత ప్రభుత్వం తీసుకుంటున్న విధాన నిర్ణయాలు ఈ ఘనత సాధించడానికి దోహదపడుతోంది.అంతరిక్షరంగంలోమరింత పురోగతి సాధించేందుకు ప్రైవేట్ స్టార్టప్ కంపెనీలకు సంయుక్తంగా ఊతమిచ్చేందుకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో, అంతర్జాతీయదిగ్గజం మైక్రోసాఫ్ట్‌లు అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశాయి.అంతరిక్షరంగంలో పురోగతి సాధించే ఉద్దేశంతో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన భారత ప్రభుత్వం జూన్ 2020లో ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్‌ని స్థాపించింది. ప్రైవేట్ కంపెనీలు ఇస్రో మౌలిక సదుపాయాలను ఉపయోగించుకునేలా వెసులుబాటు కల్పించింది. ప్రైవేట్ కంపెనీలు, స్టార్టప్‌లతో కలిసి పనిచేయడానికి భారత అంతరిక్ష సంస్థ వాణిజ్య విభాగంగా 'న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్'ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రైవేట్ రంగానికి ఊతమివ్వాలనే ఉద్దేశంతో ఇస్రో 'స్కైరూట్ ఏరోస్పేస్' ద్వారా అభివృద్ధి చేయబడిన దాదాపు 550 కిలోగ్రాముల బరువుగల ఒకే దశ,స్పిన్ స్టెబిలైజ్డ్ సాలిడ్-ప్రొపెల్లెంట్ రాకెట్ విక్రమ్-ఎస్‌ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఈ రాకెట్ ద్వారా రెండు దేశీయ, ఒక విదేశీ పేలోడ్‌లు కక్ష్యలోకి ప్రవేశపెట్టబడ్డాయి. 2022లో ప్రప్రథమంగా ప్రైవేట్ సంస్థ ద్వారా రాకెట్‌ను ప్రయోగించడంతోపాటు బహుళ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టి భారతీయ అంతరిక్ష సాంకేతిక పర్యావరణ వ్యవస్థ ఉపఖండంలోనే కాక ప్రపంచ దృష్టిని ఆకర్షించి చరిత్ర సృష్టించింది. 2023లో ఈ పరిశ్రమ మరింత పురోగతి సాధించి దాదాపు 300 మిలియన్ డాలర్ల ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు బహుళ కక్ష్యలలోకి రాకెట్‌లు ఉపగ్రహాలను ఉపయోగించే అవకాశం ఉంది. ఇస్రో వాణిజ్య విభాగం న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ 5 పోలార్ శాటిలైట్ లాంచ్ వాహనాలను అభివృద్ధి చేయడానికి లార్సెన్ అండ్ టూబ్రో, హెచ్ఏఎల్‌లతో ఏర్పాటు చేసిన అంతరిక్ష సమ్మేళనానికి అనుమతి ఇవ్వడంతో సరికొత్త మైలురాళ్లను చూసింది. వన్‌వెబ్



భారతదేశం నుండి తక్కువ భూకక్ష్యలోకి ఉపగ్రహాలను ప్రయోగించడానికి ఎన్ఎస్ఐఎల్‌తో ఒక ఒప్పందంపై సంతకం చేసింది. అలాగే టెలికమ్యూనికేషన్స్ శాఖతో మొదటి ఉపగ్రహ బ్రాడ్‌బ్యాండ్ లైసెన్స్ ఒప్పందాన్ని కూడా కుదుర్చుకుంది. ఇస్రో, మైక్రోసాఫ్ట్‌ల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం ప్రకారం ఇరు సంస్థలు దేశవ్యాప్తంగా అంతరిక్ష రంగంలో ప్రవేశించాలనే ఉత్సాహం గల తొలితరం సంస్థలకు సాంకేతిక సాధనాలు సమకూర్చుకోవడం, పరిశోధనా స్థాయి నుండి వాణిజ్య ఉత్పత్తి వరకు మార్గదర్శనం చేయడం, వారి ఉత్పాదనలకు మార్కెట్ వసతులు కల్పించడంతో పాటు ఈ రంగంలో నిలదొక్కుకునేలా సంయుక్తంగా చేయూతనందిస్తాయి. తొలుత ఇస్రో గుర్తించిన సంస్థలు మైక్రోసాఫ్ట్ ఫర్ స్టార్టప్స్ ఫౌండర్స్ హబ్ వేదిక ద్వారా స్థాపించబడతాయి. ఈ సంస్థలకు మైక్రోసాఫ్ట్ సాంకేతిక ఆలోచన నుండి యూనికార్న్ స్థాయికి చేరే వరకు అడుగడుగునా తోడ్పాటునందిస్తుంది.ఈ వేదిక ద్వారా ఆ సంస్థ వ్యాపారాభివృద్ధి కోసం అవసరమైన సాంకేతిక సాధనాలు, వనరులతోపాటు అత్యాధునిక పరిజ్ఞానాన్ని విస్తారమైన ఉపగ్రహ సమాచార విశ్లేషణకు వినియోగించుకోవడానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఇస్రో చైర్మన్ ఎస్ సోమయ్య అభిప్రాయపడ్డారు. మైక్రోసాఫ్ట్ ఇండియా అధ్యక్షుడు అనంత్ మహేశ్వరి మాట్లాడుతూ భారత్‌లోని అంతరిక్ష స్టార్టప్ కంపెనీలు అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో దేశ అంతరిక్ష సామర్థ్యాన్ని తారాస్థాయికి తీసుకువెళ్లడంలో కీలక భూమిక పోషిస్తున్నాయని అన్నారు. మా సాంకేతిక సాధనాలు, వసతులు, నైపుణ్య శిక్షణ అవకాశాలు అత్యాధునిక ఆవిష్కరణలకునాంది పలకాలని దేశంలోని స్పేస్ టెక్ స్టార్టప్‌లను శక్తివంతం చేయడానికి మేము ఇస్రోతో కలిసికట్టుగా ముందుకు సాగడానికి కృతనిశ్చయంతో ఉన్నామన్నారు. సాధారణ సాంకేతిక పరిజ్ఞాన లభ్యతతోపాటు స్పేస్ ఇంజినీరింగ్, క్లౌడ్ సాంకేతిక పరిజ్ఞానం, ఉత్పత్తి, డిజైనింగ్,నిధులసేకరణ, విక్రయాలు, మార్కెటింగ్ సదుపాయలకల్పనలో స్పేస్ టెక్ వ్యవస్థాపకులకు మైక్రోసాఫ్ట్ మార్గదర్శక మద్దతు, కొనుగోలుదారులతో వాణిజ్య సంబంధాలు ఏర్పరచుకోవడంలో వారికి సహాయపడే విధంగా స్టార్టప్‌ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన శిక్షణ సమాచారం, ప్రోగ్రామ్‌లు కూడా వారికి అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. పనిలో పనిగా మైక్రోసాఫ్ట్ ఈరంగంలో వాణిజ్యపరంగా దక్షిణాసియాలో బలోపేతం చేసుకోవాలనుకుంటోంది. మైక్రోసాఫ్ట్, ఇస్రోలు సంయుక్తంగా అంతరిక్ష పరిశ్రమ నిపుణులతో స్టార్టప్‌ల కోసం విషయ పరిజ్ఞాన మార్పిడి, మేధోమథన సదస్సులుకూడా నిర్వహిస్తాయి. అంతేకాక తమ ఉత్పత్తులను మార్కెట్‌లో ప్రవేశపెట్టడానికి కావలసిన పథకాల రూపకల్పనలో సహాయపడడం, సాంకేతిక మద్దతు అందించడం, తమ మాధ్యమాలు, మార్కెట్ ప్లేస్‌ద్వారా వారి ఉత్పాదనలను విక్రయించే అవకాశాలను మైక్రోసాఫ్ట్ వారికి కల్పిస్తుంది. భారతదేశానికి యేడాదిపాటు జి-20 అధ్యక్షపదవి దక్కడం అంతరిక్ష రంగ పరిశ్రమకు అనుకూలాంశం. ఈ కూటమి క్లైమేట్ ఫైనాన్స్, డిజాస్టర్ రెస్పాన్స్ అంశాలపై దృష్టి కేంద్రీకరించనుండడం వల్ల భారతదేశం ప్రభావవంతమైన అంతరిక్ష ఆధారిత పరిష్కారాలను అందించి భూగ్రహంపై ప్రజల జీవితాల మెరుగుదలకు కృషిచేయనుందని ధృవ స్పేస్ వ్యవస్థాపకుడు సంజయ్ నెక్కంటి అన్నారు. రాబోయే సంవత్సరాల్లో ఉపగ్రహాల కోసం భారీ డిమాండ్ ఉండబోతోందని, ఇది ఉపగ్రహ ఆధారిత సేవల వృద్ధికి దోహదపడుతుందని భారత అంతరిక్ష పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. ●

# మధ్యప్రదేశ్‌లో బార్ షాపులు బంద్!



**భోపాల్, ఫిబ్రవరి 20:** మద్యం విక్రయాలు, వినియోగంపై విమర్శలు ఎదుర్కొంటున్న మధ్యప్రదేశ్ ప్రభుత్వం కీలకనిర్ణయం తీసుకుంది. నూతన మద్యం విధానానికి రాష్ట్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది. దీంతో రాష్ట్రంలో త్వరలోనే బార్ షాపులు మూతపడనున్నాయి. మంత్రివర్గ సమావేశంలో కొత్త విధానానికి ఆమోదం తెలిపినట్లు రాష్ట్ర హోంమంత్రి నరోత్తమ్ మిశ్రా వెల్లడించారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలో మద్యం వినియోగం తగ్గనుందన్నారు. ఈ కొత్త విధానం కింద రాష్ట్రంలో అన్ని బార్ షాపులు ఆహాటాలు మూసివేయనున్నట్లు మంత్రి నరోత్తమ్ మిశ్రా తెలిపారు. లిక్కర్ షాపుల్లో మద్యం విక్రయాలు మాత్రమే కొనసాగుతాయని, కూర్చుని మద్యం తాగేందుకు అనుమతినివ్వబోమని వెల్లడించారు. ఇక విద్యాసంస్థలు, గర్ల్స్ హాస్టళ్లు, ప్రార్థనా ప్రదేశాలకు 100 మీటర్లలోపు మద్యం దుకాణాలకు అనుమతి లేదన్నారు. ఇక మద్యం తాగి వాహనాలు నడిపే కేసుల్లో మరిన్ని కఠినచర్యలు తీసుకునేలా కొత్త విధానంలో మార్పులు తీసుకొచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో మద్యం వినియోగాన్ని తగ్గించడంపై ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టిసారించారు. 2010నుంచి రాష్ట్రంలో ఒక్క కొత్త మద్యం దుకాణాన్ని తెరవలేదు. నర్మదా సేవా యాత్ర సమయంలో 64 లిక్కర్ దుకాణాలను మూసివేశాం అని నరోత్తమ్ మిశ్రా తెలిపారు. రాష్ట్రంలో మద్యం వినియోగానికి వ్యతిరేకంగా బిజెపి సీనియర్ నేత ఉమాభారతి కొంతకాలంగా ఆందోళనలు చేస్తోన్న విషయం విదితమే. మద్యం విక్రయాలను క్రమబద్ధీకరించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రమాదానికి ముందే తెగిపోయిన తీగలు

## మోర్బీ ఘటనపై సిట్ నివేదిక



**గాంధీనగర్, ఫిబ్రవరి 20:** గతేడాది గుజరాత్‌లోని మోర్బీ నగరంలో వేలాడే వంతెన కూలి 135 మంది మృతి చెందిన విషయం విదితమే. అయితే వంతెనకు చెందిన ఒక ప్రధాన కేబుల్‌లో దాదాపు సగం తీగలు తుప్పుబట్టి ఉండడం, పాత సస్పెండర్లనే కొత్త వాటితో వెల్డింగ్ చేయడం వంటి ప్రధాన లోపాలు ప్రమాదానికి దారితీసినట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం తన ప్రాథమిక దర్యాప్తులో గుర్తించింది. ప్రమాదానికి ముందే ఓ ప్రధాన తీగలోని దాదాపు సగం వైర్లు తెగిపోయినట్లు తెలుస్తోందని పేర్కొంది. గుజరాత్ ప్రభుత్వం నియమించిన ఐదుగురు సభ్యుల సిట్ నివేదికను రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ ఇటీవలే మోర్బీ మున్సిపాలిటీకి అందజేసింది. 1887 నాటి వంతెన రెండు ప్రధాన తీగల్లో నదికి ఎగువ వైపు కేబుల్ తెగిపోవడంతో ప్రమాదం జరిగింది. వంతెన ప్రధాన కేబుల్స్ ఏడు ఉప తీగలు, అందులో ప్రతి తీగ మళ్లీ ఏడు ఉక్కువైర్లను కలిగి ఉన్నాయి. ఇలా మొత్తం 49 వైర్లతో కేబుల్‌ను రూపొందించారు. అయితే తెగిపోయిన కేబుల్‌లో 22 వైర్లు అప్పటికే తుప్పు పట్టాయి. ప్రమాదానికి ముందే అవి తెగిపోయినట్లు తెలుస్తోంది. మిగతావి ప్రమాద సమయంలో ధ్వంసమయ్యాయి' అని సిట్ తన నివేదికలో పేర్కొంది. వంతెన పునరుద్ధరణ పనుల్లో భాగంగా పాత సస్పెండర్లను కొత్త వాటితో వెల్డింగ్ చేశారనీ, ఇదీ ప్రమాదానికి ఓ కారణమని తేల్చింది. ఈ రకమైన వంతెనల్లో ఒకటే సస్పెండర్‌ను వినియోగిస్తారని తెలిపింది. సిట్ నివేదిక ప్రకారం, కూలిపోయే సమయంలో వంతెనపై దాదాపు 300మంది వ్యక్తులు ఉన్నారు. ఇది వంతెన సామర్థ్యం కంటే చాలా ఎక్కువని పేర్కొంది. పైగా ప్లాట్‌ఫాంపై ఉన్న చెక్క పలకలను అల్యూమినియం ప్యానెళ్లతో మార్చడం కూడా ప్రమాదానికి ఓ కారణమని తెలిపింది. ఆ ప్యానెళ్ల కారణంగా వంతెన బరువు పెరిగిందని చెప్పింది. చెక్క పలకలు, ఉంటే ప్రాణనష్టం తక్కువగా ఉండేదని పేర్కొంది. వంతెన పునఃప్రారంభానికి ముందు నిర్మాణ, సామర్థ్య పరీక్షలు చేయలేదని ప్రస్తావించింది.

# భూకంప శిథిలాల క్రింద ప్రాణాలు..

## 13 రోజుల పాటు ఆ దంపతుల నరకయాతన

**అంకారా, ఫిబ్రవరి 20:** ఫిబ్రవరి 6న టర్కీలో సంభవించిన భూకంపం పెను విధ్వంసం సృష్టించింది. వేల సంఖ్యలో ప్రజల్ని సజీవ సమాధి చేసేసింది. భూకంప ధాటికి మరణించిన మృతుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంటూ 50వేలకు చేరువలో ఉంది. రోజులు గడుస్తున్నా కొద్దీ ప్రాణాలతో బయటపడే అవకాశాలు తగ్గిపోతున్నాయి. అయితే రెస్క్యూమిషన్ సమయంలో అనేక అద్భుతాలు జరుగుతాయి. ఎవరూ నమ్మలేని సంఘటనలు కొన్ని ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. భూకంపం సంభవించిన 13 రోజుల తర్వాత శిథిలాల మధ్య చిక్కుకుపోయిన భార్యాభర్తలు సజీవంగా బయటపడ్డారు. ఈ ఘటనలో తన బిడ్డను కోల్పోయినప్పటికీ దంపతులిద్దరూ ప్రాణాలతో బయటపడడం అందరినీ ఆశ్చర్య



పోయేలా చేసింది. భూకంపం వచ్చిన 13 రోజుల తర్వాత భార్యాభర్తలు సజీవంగా బయటపడ్డారు. మీడియా నివేదికల ప్రకారం, టర్కీ భూకంపం సంభవించిన 13రోజుల తర్వాత భూకంపం సంభవించిన 450గంటల తర్వాత, హెచ్ ప్రావిన్స్ రాజధాని అంటక్యాలో భర్త, భార్య వారి బిడ్డకు శిథిలాల కింద నుంచి తొలగించారు. వారిని సమీర్ మహ్మద్ అకర్ (49), అతని భార్య రక్త (40), వారి 12 యేళ్ల కుమారుడుగా గుర్తించారు. ముగ్గురినీ చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా, దంపతుల కుమారుడు మృతి చెందాడు. భార్యభర్తలకు వైద్యం అందిస్తున్నారు. ఇదిలా ఉండగా, అంటక్యా నగరంలో ఘనాకు చెందిన 31యేళ్ల సాకర్ ప్లేయర్ మృతదేహంకూడా శిథిలాల కింద గుర్తించారు. ఈ ఆటగాడి పేరు క్రిస్టియన్ అట్సు. అతను ఇంగ్లీష్ ప్రీమియర్ లీగ్ క్లబ్‌లు చెల్సియా, న్యూకాజిల్‌లకు ప్రాతినిధ్యంవహించాడు. అపార్ట్‌మెంట్ భవనం శిథిలాలనుంచి సెర్చ్ టీమ్‌లు అట్సు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నాయని అట్సు మేనేజర్ తెలిపారు. ప్రస్తుతం అతనికి సంబంధించిన వస్తువుల సేకరణ కొనసాగుతుందని చెప్పారు.



## థాంక్యూ ఇండియా..టర్కీ అంబాసిడర్ ట్వీట్

**అంకారా, ఫిబ్రవరి 20:** భూకంపంతో అతలాకుతలమైన టర్కీని ఆదుకునేందుకు ముందుకొచ్చింది భారతదేశం. ఆపరేషన్ దోస్త్ పేరుతో సాయాన్ని పంపింది. సహాయక కార్యక్రమాల్లో ఎన్ డిఆర్ఎఫ్, ఇండియన్ ఆర్మీ పాలుపంచుకున్నాయి. ఆపదలో తమకు అండగా నిలిచినందుకు తాజాగా టర్కీ కృతజ్ఞతలు తెలిపింది. భారతదేశం చేసిన విలువైన సహాయం నిజంగా ప్రశంసనీయమని ఇండియాలో టర్కీ అంబాసిడర్ ఫిరాత్ సునేల్ కొనియాడారు. భారత ప్రభుత్వం మాదిరే, విశాల హృదయం ఉన్న భారతీయ ప్రజలు కూడా భూకంప ప్రాంతంలో ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడానికి చేతులు కలిపారు. మీ విలువైన సహాయానికి మేము నిజంగా మీ అందరినీ అభినందిస్తున్నాము' అని సునేల్ ట్వీట్ చేశారు. అలానే ఇండియా నుంచి టర్కీకి వచ్చిన టన్నుల కొద్దీ సమగ్రికి సంబంధించిన విడియోను పోస్టు చేశారు. టర్కీ, సిరియాలో ఫిబ్రవరి 6న సంభవించిన పెను భూకంపం 44వేల మందిని బలి తీసుకుంది. రెండు దేశాల్లో ఊళ్లకు ఊళ్లే నేలమట్టమయ్యాయి. చాలా చోట్ల సహాయక చర్యలను నిలిపి వేశారు. భూకంపం సంభవించగానే తొలుత స్పందించిన దేశాల్లో ఇండియా ఒకటి. కేవలం ఆహారం, సరుకులు పంపడం మాత్రమే కాదు, భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సాయానికి ఎన్ డిఆర్ఎఫ్ బృందాలను, ఆర్మీ సిబ్బందిని పంపింది. ఇండియన్ ఆర్మీ మహిళా జవానును ఓ టర్కీ మహిళ ప్రేమగా ముద్దాడుతున్న ఫోటో ఎన్నో మనసులను కలచివేసింది.

# శివసేన వర్గపోరులో సుప్రీం కీలక తీర్పు

## ముగాంబోకు ఎంతో సంతోషం: ఉద్ధవ్‌థాక్రే



**ముంబై, ఫిబ్రవరి 20:** మహారాష్ట్రలో శివసేన వర్గాల మధ్య జరిగిన పోరులో సుప్రీంకోర్టు తాజాగా కీలక తీర్పు ప్రకటించింది. ఇందులో ఇన్నాళ్లు శివసేన అధినేతగా ఉన్న ఉద్ధవ్ థాక్రేను కాదని, ఎమ్మెల్యేల్ని తనవైపు తిప్పుకుని ముఖ్యమంత్రి అయిన ఏక్ నాథ్ షిండేను అధిపతిగా గుర్తిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అంతకంటే ముందే ఎన్నికల సంఘం సైతం షిండేకే శివసేన పేరు, పార్టీ చిహ్నాం కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. దీనిపై మరోసారి ఉద్ధవ్ మండిపడ్డారు. శివసేన పేరు, గుర్తు కేటాయింపు వివాదంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పోషించిన పాత్రపై మహారాష్ట్ర మాజీ సిఎం ఉద్ధవ్ థాక్రే సోమవారం మండిపడ్డారు. మొగాంబో ఆశ తీరిందంటూ ఉద్ధవ్ వ్యాఖ్యానించారు. బాలీవుడ్ సినిమా మిస్టర్ ఇండియాలోని డైలాగ్ మొగాంబో ఖుష్ హువాని ఉద్ధవ్ గుర్తుచేశారు. 1993 ముంబై పేలుళ్ల సమయంలో శివసైనికులు ముంబైని రక్షించినప్పుడు ఇప్పుడు హిందుత్వం గురించి మాట్లాడే వారు ఎక్కడ ఉన్నారు, అడ్రస్ తెలియట్లేదని ఉద్ధవ్ వ్యంగంగా ప్రశ్నించారు. ఇప్పుడు వారు 56 అంగుళాల ఛాతీ (ప్రధాని మోడీ) గురించి గొప్పగా చెప్పుకుంటారని, ఆ 56 అంగుళాల ఛాతీ అప్పుడు ఎక్కడ ఉందని, చెమటలు పట్టాయి అంటూ మోడీని కూడా ఉద్ధవ్ చీల్చి చెండాడారు. ఒకప్పుడు ప్రజలు ర్యాలీల్లో మోడీ మాస్కులు ధరించగా, ఇప్పుడు బాలాసాహెబ్ థాక్రే ముసుగులో ఉన్న ప్రధాని మోడీయేనని, తన తండ్రి వారసత్వం కోసం బిజెపి, ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేతో నెలల తరబడి సాగిన పోరాటాన్ని గుర్తుచేశారు. ఎన్నికల సంఘం తాజాగా షిండేకి అనుకూలంగా తీసుకున్న నిర్ణయాన్ని ఉద్ధవ్ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు.

# కర్నాటకలో మహిళా ఉన్నతాధికారుల మధ్య 'ఫొటో'ల వివాదం


## ఐఎఎస్ అధికారిణి ఫోటోలను ఫేస్‌బుక్‌లో షేర్ చేసిన ఐపిఎస్

## గతంలో ముగ్గురు మగ అధికారులకు తనే షేర్ చేశారని ఐపిఎస్ ఆరోపణ



**బెంగళూర్, ఫిబ్రవరి 20:** కర్నాటకలో ఇద్దరు మహిళా ఉన్నతాధికారుల మధ్య వివాదం పలు ప్రశ్నలకు తావిస్తోంది. ఐఎఎస్ అధికారిణి రోహిణీ సింధూరికి చెందిన వ్యక్తిగత ఫోటోలను.. ఐపిఎస్ అధికారిణి డి.రూపా మౌద్గిల్ ఆదివారం సోషల్ మీడియాలో(ఫేస్‌బుక్‌లో) షేర్ చేశారు. ఆ ఫోటోలను 2021 నుంచి 2022 మధ్య ముగ్గురు పురుష ఐఎఎస్ అధికారులకు సింధూరి షేర్ చేశారని రూపా ఆరోపించారు. సింధూరి అలా తనఫోటోలను షేర్ చేయడం సర్వీస్ నిబంధనలకు విరుద్ధమని రూపా విమర్శించారు. దీనిపై తాను ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై, ప్రధాన కార్యదర్శి వందితశర్మకు ఫిర్యాదు చేశానని తెలిపారు.

తనపై రూపా చేసిన ఆరోపణలపై సింధూరి స్పందించారు. తనపై రూపా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారని సింధూరి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నా పరువుకు భంగం కలిగించేందుకు ఆమె నా సోషల్ మీడియా, వాట్సాప్ స్టేటస్ స్క్రీన్‌షాట్లను సేకరించారు. నేను వాటిని కొందరికి పంపినట్లు ఆమె అంటున్నారు. ఆ వ్యక్తులెవరో చెప్పాలని కోరుతున్నాను. మానసిక ఆరోగ్యంఅనేది పెద్ద సమస్య. వైద్యుల సహకారంతో దానిని తగ్గించాల్సి ఉంటుంది. బాధ్యతాయుతమైన స్థానాల్లో ఉన్నవారు అలాంటి అనారోగ్యం బారిన పడితే..అది మరింత ప్రమాదకరం అని సింధూరి అన్నారు. ఇద్దరు మహిళా అధికారులు ఇలా బహిరంగంగా గొడవకు దిగడంపై కర్నాటకలోని బిజెపి ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. 'వారి ప్రవర్తనపై చర్యలు తీసుకుంటాం. వ్యక్తిగతంగా ఎలాంటి విరోధం ఉన్నా..మీడియా ముందు ఇలా ప్రవర్తించడం సరైంది కాదు అని ఆ రాష్ట్ర హోంమంత్రి అరగా జ్ఞానేంద్ర అన్నారు. ఈ వ్యవహారంపై సిఎంతోపాటు డిజిపితో చర్చించానని ఆయనతెలిపారు. ప్రస్తుతం 'రూపా కర్నాటక హస్తకళల అభివృద్ధిసంస్థకు మేనేజింగ్ డైరెక్టర్‌గా, సింధూరి. దేవాదాయ, ధర్మాదాయశాఖ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.




# అమెరికాలో మళ్లీ బెలూన్ కలకలం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 20:** అగ్రదేశం అమెరికా గగనతలంలో అనుమానాస్పద వస్తువుల కదలికలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా పైలట్లు తెలుపు రంగులో ఉన్న బెలూన్‌ను చూసినట్లు వార్తలు వచ్చాయి. హవాయిలోని హొనొలులు తూర్పు వైపున సోమవారం దీనిని చూసినట్లు వారు తెలిపారు. ఇది 40 వేల నుంచి 50వేల అడుగుల ఎత్తులో ఉండొచ్చని అంచనా. అయితే తాజా ఘటనను ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ లేక యుఎస్ అధికారులు మాత్రం ధ్రువీకరించలేదు. అలాగే ఇది ఎక్కడి నుంచి వచ్చింది? దీని వల్ల ప్రజలకు ఏదైనా ప్రమాదం ఉందా? అని ఇంకా తేలలేదు. అమెరికా గగనతలంలో ఇటీవల చైనాకు చెందిన ఓ గూఢచర్య బెలూన్‌ను కూల్చేసిన తర్వాత వరుసగా అనుమానాస్పద వస్తువులు కనిపించడం తీవ్ర కలకలం సృష్టించింది. పౌర విమానాల రాకపోకలకు ముప్పుగా భావించిన అగ్రరాజ్యం, అత్యాధునిక క్షిపణులు ఉపయోగించి వాటిని కూల్చేసింది. కానీ ఆ వస్తువులు ఏంటనే దానిపై ఇంతవరకూ ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఇదిలా ఉండగా, బెలూన్ వ్యవహారంపై అమెరికా విదేశాంగమంత్రి ఆంటోనీ బ్లింకెన్ తాజాగా చైనా అగ్ర దౌత్యవేత్త వాంగ్ యీకి హెచ్చరికలు చేశారు. ఇటువంటి బాధ్యతారాహిత్య చర్యలకు పునరావృతం చేయొద్దని స్పష్టం చేశారు. జర్మనీలో జరుగుతున్న మ్యూనిక్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్ సందర్భంగా ఈ ఇద్దరు నేతలు సమావేశమయ్యారు.

# 67.87 కోట్లకు పెరిగిన కరోనా కేసులు

## 67.91 లక్షలకు చేరుకున్న మృతులు



**జెనీవా, ఫిబ్రవరి 20:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. సోమవారం నాటికి ప్రపంచవ్యాప్తంగా 67.87కోట్లమందికి కరోనా సోకి వారిలో 67.91 లక్షలమంది చనిపోయారు. మరో 40,901 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.14 కోట్లమందివరకూ ఉంటే మరో 2.05 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో 24.58 కోట్లవరకూ కరోనకేసులునమోదుకాగా 20.14 లక్షల మరణాలు సంభవించాయి. మరో 6448 కేసుల్లో విషమపరిస్థితి ఉన్నట్లుతెలుస్తోంది. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.42 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.07 లక్షలమంది చనిపోయారు. మరో 8032 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.94 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.88 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో 21.39 కోట్లవరకూ కరోనా కేసులునమోదుకాగా వారిలో 15.35 లక్షలమంది చనిపోయారు. మరో 15,594 మందిపరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 19.85కోట్లకుపైగా నమోదయితే మరో 1.39కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు. దక్షిణఅమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 6.79 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 13.49 లక్షలమంది చనిపోయారు. మరో 10,209 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.61 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,47,372 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,562 మంది చనిపోయారు. రికవరీలు 1.20కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,60,996 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.39కోట్లవరకూ బాధితులుంటే వారిలో 25,968 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.19 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతూ ఆసుపత్రుల్లో కొనసాగుతున్నారు.

# అమెరికా, నాటో సైనిక స్థావరాల్ని ప్రత్యేక ఆర్థిక మండళ్లుగా అభివృద్ధి చేస్తాం!

## అఫ్ఘానిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వం

**కాబూల్, ఫిబ్రవరి 20:** గతంలో తీవ్రవాద చర్యలకు పాల్పడిన తాలిబన్లు.. అఫ్ఘానిస్థాన్‌లో అధికారం చేపట్టిన తర్వాత అభివృద్ధి మార్గంలో పయణించాలని నిర్ణయించుకున్నట్లుగా అనిపిస్తోంది. తాజాగా అఫ్ఘానిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అలాంటి ఊహాగానాలకు తావిస్తోంది. గతంలో నాటో, అమెరికా దళాలు సైనిక స్థావరాలుగా వాడుకున్న ప్రాంతాలను ప్రత్యేక ఆర్థిక మండళ్లుగా అభివృద్ధి చేస్తామని తాలిబన్ ప్రభుత్వం ప్రకటించింది.' విదేశీ సైనిక స్థావరాలను ప్రత్యేక ఆర్థిక మండళ్లుగా మార్చాలనే ఉద్దేశంతో వాణిజ్య, పరిశ్రమలశాఖ స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించింది. మొదట కాబూల్ నగరం, ఉత్తర బాల్క్ ప్రావిన్స్‌లోని స్థావరాలను ఆర్థిక మండళ్లుగా మార్చనున్నాం అని అఫ్ఘానిస్థాన్ ఉపప్రధాని ముల్లా అబ్దుల్‌ఘనీ బరాదర్ తెలిపారు. 2021లో అమెరికా, నాటో దళాలు వెళ్లిపోయిన తర్వాత నుంచి అఫ్ఘానిస్థాన్‌కు ఆర్థిక కష్టాలు తీవ్రమయ్యాయి. విదేశీ ఆర్థిక సాయం నిలిచిపోయింది. మరో వైపు తమ వద్ద ఉన్న అఫ్ఘానిస్థాన్ నిధుల్ని అమెరికా ఫ్రీజ్ చేసింది. దాంతో, తాలిబన్లు ఆదాయ మార్గాల కోసం వెతుకుతున్నారు.

ఆ క్రమంలోనే అమెరికా, నాటో సైనిక స్థావరాలపై ఓ ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని గతేడాది డిసెంబర్‌లో ఆ దేశ వాణిజ్యమంత్రి వెల్లడించారు. అంతేగాక అఫ్ఘానిస్థాన్‌లో ఉన్న ట్రిలియన్ డాలర్ల విలువ చేసే సహజ సంపదను వెలికితీయడంపైనా తాలిబన్ ప్రభుత్వం దృష్టి సారించింది. అందుకోసం చైనాతో ఓ ఒప్పం ఔదం కూడా చేసుకుంది. తాము ఆర్థిక వ్యవస్థను వృద్ధి చేయడంపై దృష్టి పెట్టామని తాలిబన్ ప్రభుత్వం పేర్కొంది. స్వయం సమృద్ధితోపాటు విదేశీ పెట్టుబడులను ఆకర్షించాలనుకుంటున్నామని తెలిపింది. ఈ నేపథ్యంలో ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద సంస్థ జరుపుతున్న దాడులపై ఆందోళన వ్యక్తం చేసింది.



# ఉత్తరకొరియా రెండోసారి క్షిపణి ప్రయోగాలు..

## దక్షిణ కొరియా ఆంక్షలు



**ప్యాంగ్యాంగ్, ఫిబ్రవరి 20:** ఉత్తర కొరియా కవ్వింపు చర్యలను ఆపడం లేదు. ఖండాంతర క్షిపణిని పరీక్షించిన 48 గంటల్లోపే మరో రెండు స్వల్పశ్రేణి బాలిస్టిక్ క్షిపణులను పరీక్షించింది. ఈ విషయాన్ని సోమవారం దక్షిణ కొరియా సైన్యం ధృవీకరించింది. అమెరికా-దక్షిణ కొరియా సంయుక్త యుద్ధ విన్యాసాలు ముగిసిన మర్నాడే ఈ పరీక్ష జరగడం గమనార్హం. ఉత్తరకొరియా గుర్తు తెలియని క్షిపణిని సోమవారం ఉదయం తూర్పు సముద్రంలోకి ప్రయోగించింది అని దక్షిణ కొరియా జాయింట్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ పేర్కొన్నారు. అది జపాన్ సముద్రంలో పడింది. జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా ట్విట్టర్‌లో ఈ క్షిపణి ప్రయోగాలను ధృవీకరించారు. తమకు ఎటువంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా ప్యాంగ్యాంగ్ ఈ క్షిపణులను ప్రయోగించినట్లు జపాన్ కోస్టు గార్డు పేర్కొంది. శనివారం కూడా ఉత్తరకొరియా ఓ ఖండాంతర క్షిపణి ప్రయోగించింది. ఇది దాదాపు 66 నిమిషాలు గాల్లో ప్రయాణించి జపాన్ ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్‌లో పడింది. దీంతో ఆదివారం అమెరికా-దక్షిణ కొరియా సంయుక్త యుద్ధవిన్యాసాలు నిర్వహించాయి. అమెరికా స్ట్రాటజిక్ బాంబర్, స్టెల్త్‌ల యుద్ధ విమానాలు దీనిలో పాల్గొన్నాయి. ఉత్తర కొరియా క్షిపణి పరీక్షలకు ప్రతిస్పందనగా మరిన్ని ఆంక్షలు విధిస్తున్నట్లు దక్షిణకొరియా ప్రకటించింది. మొత్తం నలుగురు వ్యక్తులు, ఐదు సంస్థలు వీటి పరిధిలోకి వస్తాయని పేర్కొంది. ఈ జాబితాలో దక్షిణాఫ్రికా పౌరుడు ఒకరు, సింగపూర్‌కు చెందిన రెండు నౌకాయాన సంస్థలు ఉన్నాయి. వీరు ఉత్తరకొరియా అణు కార్యక్రమానికి సహా కరిస్తున్నారని తెలిపింది. ఈ మేరకు దక్షిణ కొరియా విదేశీ వ్యవహారాల శాఖ సోమవారం ప్రకటన జారీచేసింది.

# బీహార్‌లో కీలక రాజకీయ పరిణామం

# జెడియుకు సీనియర్‌నేత ఉపేంద్ర కుష్వాహా రాజీనామా



## 'రాష్ట్రీయ లోక్ జనతాదళ్ పేరుతో కొత్త పార్టీ ప్రకటన

**పాట్నా, ఫిబ్రవరి 20:** బీహార్ రాజకీయాల్లో సోమవారం కీలక పరిణామం జరిగింది. కొంతకాలంగా బీహార్ సిఎం నితీశ్‌కుమార్ వ్యవహారశైలి పట్ల అసంతృప్తితో ఉన్న జెడియు సీనియర్ నేత ఉపేంద్ర కుష్వాహా ఆ పార్టీకి రాజీనామా చేశారు. మరోసారి సొంత పార్టీని ఏర్పాటు చేస్తున్నానని ప్రకటించారు. తాజాగో రాష్ట్రీయ లోక్ జనతాదళ్ అనే కొత్త పార్టీని ప్రకటించారు. కుష్వాహా గతంలోనూ రాష్ట్రీయ లోక్ సమతా పార్టీని స్థాపించి, ఆ పార్టీని 2021 మార్చిలో జెడియులో విలీనం చేశారన్నది గమనార్హం.

'ఇవాళ్టి నుంచి కొత్త రాజకీయ ఇన్నింగ్స్ ప్రారంభిస్తున్నాం. కొద్దిమంది మినహా జెడియులోని ప్రతి ఒక్కరూ ఆందోళనగానే ఉన్నారు. ఎన్నికైన నా సహచర మిత్రులతో చర్చించి రాజీనామా నిర్ణయం తీసుకున్నాను. మొదట్లో నితీశ్ చాలా మంచిగా ఉండేవారు. కానీ, చివరికి ఆయన ఎంచుకున్న మార్గం ఆయనకే కాకుండా బీహార్‌కు కూడా చేటు చేయనున్నద్ధి అంటూ మీడియా ముందు కుష్వాహా వెల్లడించారు. కొత్తగా ఏర్పాటైన పార్టీకి తాను జాతీయ అధ్యక్షునిగా ఉంటానని తెలిపారు. జెడియు ద్వారా తనకు సంక్రమించిన ఎంఎల్‌సి పదవికి కూడా రాజీనామా చేస్తున్నానని ఆయన ప్రకటించారు. కర్పూరీఠాకూర్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తానన్నారు.

ఆర్‌జెడి నేత తేజస్వీయాదవ్‌కు ఉపముఖ్యమంత్రి పదవి కట్టబెట్టినప్పటి నుంచి నితీశ్ పట్ల కుష్వాహా అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. కుష్వాహాకు ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వనున్నట్లు ఆయన వర్గీయులు ప్రచారం చేయడం, అలాంటిదేమీలేదని నితీశ్ తేల్చి చెప్పడంతో విభేదాలు తలెత్తినట్లు భావిస్తున్నారు. ఇటీవల ఢిల్లీకి వైద్య పరీక్షల కోసం వెళ్లిన కుష్వాహా అక్కడ కొందరు బిజెపి నేతలతో సమావేశమైన ఫోటో బయటకు వచ్చింది. దాంతో, నితీశ్‌తో ఆయనకు విభేదాలు మరింత ముదిరాయి. పార్టీ క్రమశిక్షణకు ఎవరూ అతీతులు కారని నితీశ్ వ్యాఖ్యానించడం..తనను సమావేశాలకు పిలవడం లేదని కుష్వాహా బహిరంగంగా చెప్పడం ఇటీవలి పరిణామాలు. ఈ నేపథ్యంలోనే కుష్వాహా జెడియుకు రాజీనామా చేసి కొత్త పార్టీని ప్రకటించడం గమనార్హం.

# ఒక్కరోజులో కరోనా కేసులు 119, మృతులు జీరో

## దేశంలో మొత్తం బాధితులు 4,46,85,037

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి20:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 119 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,85,037 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,52,360 మంది కోలుకోగా 1916 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,761కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,398కి చేరగా, 79,88,870 మంది వరకు కోలుకున్నారు. 1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,30,375కి చేరింది. అందులో 67,57,546మంది కోలుకున్నారు. 71,581మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73,427 చేరింది. అందులో 40,32,930మంది కోలుకున్నారు. 40,310 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,772కి చేరింది. అందులో 35,56,679 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# ప్రత్యక్షమైన జాక్‌మా!



**చైనా, ఫిబ్రవరి 20:** చైనాకు చెందిన టాప్ బిలియనీర్, అలీబాబా గ్రూప్ సహ వ్యవస్థాపకుడు జాక్‌మా ఆస్ట్రేలియాలో ప్రత్యక్షమయ్యారు. కొన్ని నెలల క్రితం చైనా నుంచి అదృశ్యమైన ఆయన మెల్‌బోర్న్‌లోని ఒక హోటల్‌లో కనిపించాడని, కొన్ని రోజుల పాటు ఆదేశంలోనే జాక్‌మా గడిపినట్లు చైనాకు చెందిన ఒక మీడియా సంస్థ పేర్కొంది. అయితే దీన్ని బ్లూమ్‌బర్గ్ ధ్రువీకరించడం లేదు. ఆస్ట్రేలియాలో జాక్‌మా జాడపై స్పష్టత లేకనప్పనటికీ, ఆయనకు ఆస్ట్రేలియాతో విడదీయరాని సంబంధం ఉంది. అక్కడి మోర్లీ కుటుంబానికి మా సన్నిహితంగా ఉండేవారు. 1980ప్రాంతంలో న్యూసౌత్ వేల్స్‌లోని న్యూకాజిల్‌ను సందర్శించడానికి ఆయన టీనేజ్‌లో ఉన్నప్పుడు వచ్చారు. ఈ సమయంలో మెంటర్‌గా ఉంటూ జాక్‌మా భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు మోర్లీ కృషిచేశారు. అందుకే 2017లో దివంగత కెన్ మోర్లీ పేరు మీద 20 మిలియన్ డాలర్లతో యూనివర్సిటీ స్కాలర్‌షిప్ ఫండ్‌ను జాక్‌మా ఏర్పాటు చేశారు. జాక్‌మా థాయ్‌లాండ్ వెళ్లే ముందు జపాన్‌లోని టోక్యోతో పాటు ఇతర ప్రాంతాల్లో గడిపారు. ముయే థాయ్‌బాక్సింగ్ మ్యాచ్‌లోనూ మా' పాల్గొన్నట్లు కథనాలు వెలువడ్డాయి.

# తారకరత్నకు కన్నీటి వీడ్కోలు

**జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో ముగిసిన అంత్యక్రియలు**

**భౌతికకాయానికి నివాళులు అర్పించిన సినీ, రాజకీయ ప్రముఖులు**



**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** సినీనటుడు, టిడిపి నేత నందమూరి తారకరత్నకు కుటుంబసభ్యులు, అభిమానులు కడసారి కన్నీటి వీడ్కోలు పలికారు. మోకిలలోని నివాసం నుంచి అభిమానుల సందర్శనార్థం భౌతిక కాయాన్ని జూబ్లీహిల్స్‌లోని ఫిలింఛాంబర్‌కు సోమవారం ఉదయం తీసుకువచ్చి మధ్యాహ్నం 3గంటల వరకు ఉంచారు. తారకరత్నను కడసారి చూసేందుకు బంధువులు, రాజకీయ ప్రముఖులు ,అభిమానులు పెద్దఎత్తున తరలిరావడంతో ఫిలించాంబర్ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, బాబాయ్ బాలకృష్ణ, పురందేశ్వరి, లోకేశ్, వైసిపి ఎంపి విజయసాయిరెడ్డి, జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్, నందమూరి సుహాసిని, ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీప్రణతిలతోపాటు కుటుంబసభ్యులు ఫిలించాంబర్‌లో నివాళ్లు అర్పించారు.

మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఏపీ టిడిపి అధ్యక్షులు అచ్చెంనాయుడు, మాజీ మంత్రులు పత్తిపాటి పుల్లారావు, పల్లె రఘుపతి, కేప పాల్, మందకృష్ణ మాదిగ, దైవజ్ఞ శర్మ, హీరోల, వెంకటేష్, తరుణ్, సాయికుమార్ సీనీ నిర్మాత సురేష్‌బాబు, నటులు బెనర్జీ, శివబాలాజీ,అన్నపూర్ణ, ఆశోక్‌మెహతా, మాదాల రవి, డైరెక్టర్ గోపిచంద్ మాలినేని, అజయ్ ,అన్నపూర్ణతోపాటు రాజకీయ,సీని ప్రముఖులు తారకరత్న భౌతిక కాయానికి నివాళ్లు అర్పించారు. కుమారుడు తారకరత్న పార్థివదేహాన్ని చూసిన తండ్రి మోహన్‌కృష్ణ, తల్లి సీత కన్నీరు మున్నీరయ్యారు.

### అన్నీ తానై నడిపించిన బాలకృష్ణ

తారకరత్న అంటే బాల కృష్ణకు ప్రత్యేక అభిమానం, మోకిల నుంచి ఫిలింఛాంబర్ వరకు తారకరత్న పార్థివదేహాన్ని తీసుకురావడం మొదలు అభిమానుల సదర్శన, అంతిమయాత్ర, సాయంత్రం మహాప్రస్థానంలో అంత్యక్రియలు పూర్తి చేసేవరకు అన్ని కార్యక్రమాలను బాలకృష్ణ ముందుండి చూసుకున్నారు.

ఉదయం నుంచి సాయంత్రం వరకు బాలకృష్ణ ,విజయసాయిరెడ్డిలతోపాటు నందమూరి కుటుంబ సభ్యులు పార్థివదేహం వద్దే ఉన్నారు. ఫిలింఛాంబర్ నుంచి మహాప్రస్థానం వరకు సాగిన అంతిమయాత్రలో ఆంబులెన్స్‌లో తారకరత్న పార్థివదేహం వెంట చంద్రబాబు నాయుడు, బాలకృష్ణతోపాటు కుటుంబ సభ్యులు వచ్చారు. మహాప్రస్థానంలో అంత్యక్రియలు పూర్తయ్యేవరకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, వైసిపి ఎంపి విజయసాయిరెడ్డి, నారాలోకేష్, జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్, మోక్షజ్ఞతోపాటు కుటుంబసభ్యులు అక్కడే ఉన్నారు. తారకరత్న పార్థివదేహానికి శాస్త్రోక్తంగా కార్యక్రమాలు పూర్తి చేసిన తండ్రి మోహన్‌కృష్ణ కొడుకు చితికి నిప్పంటించడంతో అంత్యక్రియలు ముగిసాయి.



### భారీగా తరలివచ్చిన అభిమానులు, టిడిపి శ్రేణులు

చివరిసారిగా తారకరత్న పార్థివదేహానికి నివాళులు అర్పించేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి నందమూరి అభిమానులు, టిడిపి శ్రేణులు భారీగా తరలివచ్చారు. హీరోగానే కాకుండా టిడిపి శ్రేణులకు ఎప్పుడూ అండగా ఉండే వారని, ఎవరు పిలిచినా ఉత్సాహంగా హాజరయ్యేవారిన అభిమానులు, టిడిపి శ్రేణులు తారకరత్నతో తమకున్న జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

## భైంసాలో ఆర్ఎస్ఎస్ ర్యాలీకి అనుమతి నిరాకరణపై హైకోర్టులో విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 20:** నిర్మల్ జిల్లా భైంసాలో ఆర్ఎస్ఎస్ ర్యాలీకి అనుమతి నిరాకరణపై సోమవారం హైకోర్టులో విచారణ జరిగింది. భైంసాలో ఆర్ఎస్ఎస్ ర్యాలీకి నిర్మల్ పోలీసులు అనుమతి నిరాకరించారు. అనుమతి నిరాకరణపై ఆర్ఎస్ఎస్ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది.విచారణ చేపట్టిన న్యాయస్థానం రూట్ మ్యాప్‌ను కోర్టుకు సమర్పించాలని పిటీషనర్‌ను కోరింది. ఆర్టికల్ 19 ప్రకారం సభలు,ర్యాలీలు ఎవరైనా నిర్వహించవచ్చునని హైకోర్టు స్పష్టం చేసింది. అయితేల లా అండ్ ఆడర్ సమస్య వల్లే అనుమతి నిరాకరించామని నిర్మల్ జిల్లా పోలీసులు తెలిపారు. ర్యాలీకి మినహాయించి సభకు అనుమతి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని పోలీసులు స్పష్టం చేశారు. ర్యాలీకి అనుమతి ఇస్తే శాంతి భద్రత సమస్య వస్తోందని ఇంటెలిజెన్స్ రిపోర్ట్ ఇచ్చిందని, అందుకే ర్యాలీకి అనుమతి నిరాకరించామని తెలిపారు. గడిచిన రెండు సంవత్సరాలలో ఆర్ఎస్ఎస్ ర్యాలీ వల్ల 15 రోజుల పాటు కర్ఫ్యూ పెట్టాల్సి వచ్చిందని పోలీసులు తెలిపారు. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం భైంసాలో ఆర్ఎస్ఎస్ ర్యాలీకి అనుమతిపై స్పష్టత ఇవ్వనుంది.

## ఐఎఎస్‌లకు పోస్టింగ్‌లు ఖరారు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 20:** రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ విభాగాల్లో సీనియర్ గ్రూప్1 అధికారులకు ఇటీవలే ఐఎఎస్ హోదాను కల్పించిన ప్రభుత్వం వారికి పోస్టింగ్‌లు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత విధులు నిర్వహిస్తున్న స్థానాల్లోనే కొనసాగించనున్నారు. రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీగా నిర్మలా కాంతి వెస్లీ,వరంగల్ అదనపు కలెక్టర్‌గా కోట శ్రీవాస్తవ, నిజామాబాద్ అదనపు కలెక్టర్‌గా బి.చంద్రశేఖర్,కరీంనగర్ జెడ్పీ సీఈవోగా ప్రియాంక,సాధారణ పరిపాలన శాఖకు అరుణశ్రీ(అటాచ్‌మెంట్),వాణిజ్య పన్నుల శాఖ పంజాగుట్ట డివిజన్ అదనపు కమిషనర్‌గా కె.హరిత, వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు వ్యక్తిగత కార్యదర్శిగా కె.అశోక్‌రెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఓఎస్డీగా కాత్యాయని దేవి, టిఎస్ఐఐసి వైస్ చైర్మన్,ఎండిగా ఇ.వి. నర్సింహారెడ్డి,సాధారణ పరిపాలనా శాఖకు నవీన్ నికోలస్(అటాచ్‌మెంట్)లను కేటాయించారు.

## అక్రమ సంబంధంతో కన్నకొడుకు దారుణహత్య

**జహీరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** అక్రమ సంబంధానికి అడ్డువస్తున్నాడని కన్న కొడుకును తల్లి తన ప్రియుడితో కలిసి హత్య చేసిన సంఘటన ఆదివారం రాత్రికి చోటు చేసుకుంది. పట్టణ ఎస్ఐ శ్రీకాంత్ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని హోతి(కె) తండాకు చెందిన





పోలీసుల అదుపులో నిందితులు

యశోధబాయి (40) పట్టణంలోని శాంతినగర్‌లో అద్దెకు ఉంటోంది. యశోధబాయి కుమారుడు అక్షయ్ రాథోడ్(25)తో సేనావత్ సుజాత (25)తో గత మూడు సంవత్సరాల క్రితం వివాహం జరుగగా ఒక కుమారుడు వారికి సంతానం. భార్య భర్తలు గొడవలు పడటంతో సుజాత తన పుట్టిల్లయిన మర్పల్లి మండలం షాపూర్ తండాకు తన కుమారుడితో కలిసి వెళ్లిపోయింది. శాంతినగరలో అద్దెకు ఉంటున్న యశోధబాయి భర్త మృతి చెంది ఉండటంతో హోతి(కె) గ్రామానికి చెందిన బరూర్ ప్రేమ్ దాస్ (52)తో అక్రమ సంబంధం పెట్టుకుంది. కొడుకు అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని అక్షయ రాథోడ్‌ను ఆదివారం రాత్రికి తన ప్రేమికుడితో కలసి రోకలి బండతో దాడి చేసి లుంగితో గొంతుకు భిగించి ఊపిరాకుండా హత్య చేశారన్నారు. అక్షయ్ రాథోడ్‌ను హత్య చేసిన తల్లి యశోదబాయి. బరూర్ ప్రేమ్‌కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా తామ ఏహత్య చేసినట్లు ఒప్పుకున్నారన్నారు. ఇరువురిని రిమాండ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## నెలాఖరులోగా ఆత్మగౌరవ భవనాల టెండర్లు పూర్తి

**ఏక సంఘాల ట్రస్టులు తక్షణమే పనులను ప్రారంభించాలి**

**అధికారుల సమీక్షలో మంత్రి గంగుల కమలాకర్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన ఆత్మగౌరవ భవనాలకు సంబంధించిన టెండర్లను నెలాఖరులోగా పూర్తి చేయాలని బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అధికారులను ఆదేశించారు. ఏక సంఘాల ట్రస్టులు వెంటనే పనులను ప్రారంభించాలని సూచించారు. బీసీ ఆత్మగౌరవ భవన నిర్మాణాలపై సోమవారం మంత్రి తన అధికారిక నివాసంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ నెలాఖరుకల్లా అన్ని భవనాలు టెండర్లు పూర్తి చేసుకొని.. మార్చి నెలలో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వెనుకబడిన వర్గాలపై ఆపేక్షతో వేల కోట్ల విలువ చేసే కోకాపేట, ఉప్పల్ బగాయత్ లాంటి విలువైన ప్రాంతాల్లో సీఎం కేసీఆర్ 87.3 ఎకరాలు, రూ. 95.25 కోట్లను 41 బీసీ సంఘాలకు కేటాయించారని మంత్రి గుర్తు చేశారు. బీసీ కులాలు ఆయా కులాల ఆత్మగౌరవం ప్రతిఫలించేలా భవనాలను నిర్మించుకోవడానికి కుల సంఘాల ట్రస్టులకే నిర్మాణ బాధ్యతలు సైతం అప్పగించామన్నారు.

13 సంఘాలు సొంతంగానే భవనాల్ని నిర్మించుకుంటున్నాయని.. మిగతా భవనాలను ప్రభుత్వమే నిర్మిస్తుందని తెలిపారు. వీటిలో ఇప్పటికే 10 ఎకరాలు రూ. 10 కోట్లతో యాదవ, కురుమ, ఆత్మగౌరవ భవనాలను కోకాపేటలో తీర్చిదిద్దామని అవి తుది దశలో ఉన్నాయన్నారు. మరో 3 సంఘాల భవన నిర్మాణాలకు టెండర్లు పిలిచామని మంత్రి గుర్తు చేశారు. మరో 18 సంఘాలకు సైతం నెలాఖరులోపు టెండర్లు ఖరారు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. భూమిపూజ పూర్తి చేసుకున్న ఆత్మగౌరవ భవన నిర్మాణాలను సైతం మార్చి నుంచి ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలన్నారు. కోకాపేట్‌లోని ప్రతీ ఆత్మగౌరవ భవనానికి అప్రోచ్ రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల్ని నెలాఖరు వరకు ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి గంగుల కమలాకర్ ఆదేశించారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

## రాష్ట్రంలో ఇష్టారాజ్యంగా పోలీసుల పనితీరు

**లాకప్‌డెత్ నిందితులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని బాధితులకు పోలీసుల వ్యవస్థ ఎలాంటి న్యాయం చేయకపోవడం విడ్డూరంగా ఉందని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం పాలన పారదర్శకంగా సాగుతుందని భావిస్తే అందుకు భిన్నంగా పోలీసుల అదుపులో పాలన సాగుతోందని ఎమ్మెల్సీ అన్నారు. చట్టసభల్లో ప్రజా సమస్యలపై నిలదీస్తే,ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే మైక్‌కట్ చేస్తున్నారని,ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రజల దగ్గరికి వెళ్తామంటే పోలీసుల అనుమతి నిరాకరిస్తున్నారన్నారు.ప్రభుత్వానికి అనుకూలంగా మాట్లాడితేనే మనుగడ సాగే దుస్థితి నెలకొందన్నారు. పోలీసుల చర్యలను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలన్నారు. మెదక్‌లో ఖదీర్‌ఖాన్‌పై థర్డ్ డిగ్రీ ఉపయోగించడం మానవ హక్కుల ఉల్లంఘననేన్నారు. సుప్రీంకోర్టు ప్రతి పోలీస్ స్టేషన్‌లో సిసి కెమరాలు ఏర్పాటు చేసి సిసి కెమరాల నిఘాలోననే విచారణ చేపట్టాలని తీర్పు చెప్పిన అమలుకు నోచుకోవడం లేదన్నారు. లాకప్‌డెత్‌కు కారణమైన పోలీసులను శాఖ పరమైన చర్యలు తీసుకోవడంపై డిజిపిని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అభినందించారు. కేవలం శాఖ పరమైన చర్యలే కాకుండా ఖదీర్‌ఖాన్ మృతికి కారణమైన పోలీసులపై 302 ఐపిసి పార్ట్ 2 కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే పోలీసులపై కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ తరపున డిమాండ్ చేస్తున్నామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తి పర్యవేక్షణలో చేపడితేనే విచారణ నిష్పక్షపాతంగా కొనసాగుతుందన్నారు.బాధిత కుటుంబ సభ్యులకు రూ.50 లక్షలు పరిహారం ఇవ్వాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేసు నమోదు చేయాలన్నారు. ఖదీర్‌ఖాన్ విషయంలో పోలీసులు ఎటువంటి ఆధారాలు లేనప్పటికి విచారణ పేరుతో ఐదు రోజులు లాకప్‌లో నిర్బంధించారని ఎమ్మెల్సీ ఆరోపించారు. జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్‌లో ముగ్గురు మృతి చెందడానికి కారణమైన వ్యక్తిపై ఎటువంటి చర్యలు చేపట్టడం లేదన్నారు.సూసైడ్ నోట్ పేరు ఉన్న,ఎఫ్ఐఆర్‌లో పేరు నమోదు చేసినా నిందుతుడిని అదుపులోకి తీసుకోలేదన్నారు.సాక్షాలు సేకరిస్తున్నా మంటూ పోలీసులు తాత్సారం చేస్తున్నారన్నారు.పోలీసులను ప్రశ్నించే వారు ఎవరూ లేరన్నట్టుగా ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఖదీర్‌ఖాన్ మృతి కేసులో విచారణ నిష్పక్షపాతంగా జరిగేలా ముఖ్యమంత్రి కెసిఆర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాయాలని అన్నారు.

## మోటార్లకు మీటర్లు పెడతాం.. లోన్లు ఇవ్వమని కేంద్రాన్ని కోరిన బిఆర్ఎస్

**కెసిఆర్ ఎసిలో కూర్చుంటే బయటపోయే కరెంటు ఎలా తెలుస్తుంది?**

**బిఆర్ఎస్ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్న పోలీస్ అధికారులు**

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపి బండి సంజయ్**



**కమలాపూర్-ప్రభాతవార్త, ఫిబ్రవరి 20:** బిఆర్ఎస్ ప్రభుత్వం ఇటీవల కేంద్రానికి లేఖ రాస్తూ మేము మోటర్లుకు మీటర్లు పెడుతామని మాకు లోన్లు ఇవ్వండి అని అడిగారని తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ఎంపి బండి సంజయ్ ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజెందర్ స్వగ్రుహంలో కలిసి మీడియాతో మాట్లాడుతూ కేంద్రంపై అడ్డగోలుగా మాట్లాడుతున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంత్రులు పద్దతి మార్చుకోవాలని అన్నారు. కొంత మంది నాయకులు పోలీసులతో తొత్తులుగా మార్చుకుని అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఇలాంటి చిల్లర రాజకీయాలు మార్చుకోవాలని సూచించారు. ప్రోటోకాల్ అమలు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలం అవుతున్నారని, ఎమ్మెల్యేలకు మంత్రులకు ఊడిగం చేస్తున్నారని ఆరోపించారు. అదికార పార్టీ గుండాలకు తూపాకీ లైసెన్సులు ఇస్తూ భూకబ్జాలు, ఇసుక దందా, సెటిల్ మెంట్లు చేసుకోమ్మని పరోక్షంగా చెబుతుందని అన్నారు. హుజురాబాద్ మద్యంతర ఎన్నికల్లో ప్రజలు ధర్మాన్ని నీతిని సత్యాన్ని నమ్మిన ఈటెల రాజెందర్ ను గెలిపించిన నియోజకవర్గం ప్రజలు రానున్న ఎన్నికల్లో కెసిఆర్ కుటుంబ పాలనను గద్దె దింపాలంటే హుజురాబాద్ నుండే తిరుగుబాటు మొదలు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మల్లి బిఆర్ఎస్‌ను గెలిపిస్తే రాష్ట్రంలో దోరల పాలన, దోపిడీల పాలన అమలు అవుతుందని తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బిజెపి ప్రభుత్వాన్ని తీసుకు వస్తే తెలంగాణకు అప్పుల నుండి విముక్తి కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి, అధికార ప్రతినిధి ఏనుగుల రాకేశ్ రెడ్డి, హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గొంగడి కృష్ణారెడ్డి, పరకాల ఇంచార్జి డా.విజయ్ చందర్ రెడ్డి, దేశిని సదానందం గౌడ్, జయంతి లాల్, సంపత్ రావు, గౌతం రెడ్డి, భరత్ గౌడ్, తుమ్మ శోభన్ బాబు, కమలాపూర్ మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి, భూపతి ప్రవీణ్, పుస్కూరి రాంబాబు, ఎంపిటిసి కోండం శ్రీనివాస్, పగిడిపల్లి సర్పంచ్ శ్రీనివాస్, కనుకుంట్ల అరవింద్, బండి పంపత్, బాలకిషన్, ఇనుగాల రత్నాకర్, గుంపుల అశోక్, భైరి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిఎడ్ సీటు ఇప్పిస్తానని యువతిపై ప్రైవేట్ అధ్యాపకుడు అత్యాచారం

**దుబ్బాక, (అక్బర్‌పేట-భూంపల్లి), ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** ఓ యువతిపై ప్రైవేట్ లెక్చరర్ అత్యాచారం చేసిన సంఘటన భూంపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన యువతి ఈ నెల 18న భూంపల్లి పోలీస్‌స్టేషన్‌లో అత్యాచారం చేసిన ప్రైవేట్ లెక్చరర్‌పై ఫిర్యాదు చేసింది. విశ్వసనీయ సమాచారం మేరకు మెదక్ జిల్లా రామాయంపేట పట్టణానికి చెందిన ఓ లెక్చరర్ గతంలో దుబ్బాకలో ప్రైవేట్ డిగ్రీ, బీఎడ్ కళాశాలల్లో పని చేశారు. అదే క్రమంలో ఆ యువతి డిగ్రీ పూర్తి చేసుకుని బీఎడ్ సీటు కోసం అయనను ఆశ్రయించింది.

బీఎడ్ సీటు ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి ఆరు నెలలుగా యువతిపై లైంగిక దాడికి దిగాడు. దీంతో యువతి గర్భం దాల్చింది. ఈ విషయం కుటుంబసభ్యులకు తెలుపగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం యువతి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నది. నిందితుడు పోలీస్ కస్టడిలో ఉన్నాడు.

## నాసిరకం పనుల వల్లనే కాళేశ్వరం కాలువకు గండి

**పిసిసి కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు**



తెగిన కాలువకట్టను పరిశీలిస్తున్న దృశ్యం

**నిజాంపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** నాసిరకం పనుల వల్లనే మంత్రి హరీశ్‌రావు ప్రారంభించిన కాలువ గంటల వ్యవధిలోనే తెగిపోయిందని ఎ ిసిసి కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు అన్నారు. ఈమేరకు నిజాంపేట మండల పరిధిలో బచ్చు రాజ్‌పల్లి గ్రామంలో తెగిన కాలువను సోమవారం రోజున పరిశీలించి ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు ప్రారంభించిన కాలువ రెండు గంటల వ్యవధిలోనే తెగిపోవటం చూస్తుంటే ఇది పూర్తిగా నాసిరకం పనుల వల్లనే జరిగిందని, కాంట్రాక్టర్లు ఇచ్చే కమీషన్‌లకు కక్కుర్తిపడి ఇలా నాసిరకం పనులకు జిల్లా మంత్రి, స్థానిక ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేయడం జరిగిందని దుయ్యబట్టారు. వెంటనే రైతులకి 2 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, రామాయంపేట మండల అధ్యక్షులు శ్యాంరెడ్డి, ఎంపీటీసీ నాగులు, అల్లాడి వెంకటి, వినోద్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉట్నూర్ ఐటిడిఏ కార్యాలయంపై ఆదివాసీల దాడి

**● గిరిజనుల హక్కులను కాలరాస్తున్నారని మండిపాటు**

**ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణా ప్రభుత్వం అసెంబ్లీలో లంబాడాలతో పాటు 11 కులాలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు చేసిన తీర్మానం వెంటనే రద్దు చేయాలని, ఇలాంటి అనాలోచిత నిర్ణయాలను భవిష్యత్తులో కూడా మానుకోవాలని, డిమాండ్ చేస్తూ తుడం దెబ్బ పిలుపు మేరకు సోమవారం చలో ఉట్నూర్ ఐటీడీఏ ముట్టడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మొదటగా శాంతి యుతంగా చేపట్టిన ధర్నా కాస్త ఉద్రిక్తతలకు దారి తీసింది. ఉట్నూర్ ఐటీడీఏ ముందు ధర్నా చేపట్టిన ఆదివాసీ తుడుం దెబ్బ నాయకులకు, పోలీసులకు మధ్య వాగ్వివాదం జరగడంతో ఇద్దరి మధ్య తోపులాట జరిగింది. దీనితో ఆగ్రహించిన ఆదివాసీలు, ఆదివాసీ నేతలు బారి కెడ్లను నెట్టుకొని ఐటిడిఏ ఆఫిస్‌లోకి చోచ్చుకెళ్ళారు. ఆగ్రహంతో ఉన్న వాళ్ళు, ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలోని ఐటీడీఏ.పిఓ వాహనాల అద్దాలను ధ్వంసం చేశారు. ఆగ్రహవేశాలకు లోనై ఐటీడీఏ కార్యలయంపై రాళ్లురువ్వారు. ఓ వైపు తాము ఎన్నో ఏళ్లుగా లంబాడాలను ఎస్‌టి జాబితాలో నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తుంటే, అసెంబ్లీ ఇటువంటి తీర్మానాలు చేయడం ఏమిటని ఆదివాసులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధతలేని లంబాడాలను ఎస్టీ జాబిత నుండి తొలగించడంతో పాటు ఆదివాసులు సాగుచేస్తున్న అటవీ భూములకు ఎటువంటి షరతులు, తీర్మానాలు లేకుండా భూహక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. గిరిజన యూనివర్సిటీని ఆదిలాబాద్‌లోని ఏర్పాటు చేయాలని, మాకు కూడా ఆదివాసి బంధు వెంటనే ప్రకటించాలని సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని వెనక్కి తీసుకోకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆదివాసీ సంఘ నాయకులు హెచ్చరిస్తున్నారు. ఉట్నూర్‌లో జరుగుతున్న సంఘటనను తెలుసుకున్న అదిలాబాద్ ఎస్పీ ఉదయ్ కుమార్ అక్కడికి చేరుకొని వారికి సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. ఏదైనా ఉంటే సామరస్యంగా పరిష్కరించుకొవాలి తప్ప ఇటువంటి దాడులకు పాల్పడటం ఏమిటని ఆయన అనడంతో ఆదివాసీ నాయకులు తక్షణమే ఐటీడీఏ పిఓ ఇక్కడికి రావాలని, తమ సమస్యకు పరిష్కరం చూపే వరకు తాము ఇక్కడి నుండి వెళ్ళేది లేదని రోడ్ పై బైటాయించారు.

ఎన్నో సంవత్సరాల నుండి గిరిజన జాతి పోడుభూముల కోసం పోరాటాలు చేస్తూనే ఉన్నాము కానీ ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఏదో ఒక వంక చెప్పి, ఏదో ఒక మెలికలతో మా భూమి మాకు కాకుండా మా జీవన విధానాన్ని, ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి, ఎలక్షన్ల సమయంలో తెలంగాణ ప్రభుత్వం చేసిన వాగ్దానాలను మరిచి మా పొట్ట కొట్టాలని అనుకుంటే మాత్రం మేము సహించేది లేదని, మా హక్కుల కోసం మేము ఎంతకైనా వెలతామని, గిరిజన సంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు. మా బాధను పట్టించుకోకుంటే ఉద్యమాలు చేపడతామని, ఉద్యమించడం మాకు కోత్తేమికాదని, అడవ బిడ్డ భీమ్ నేర్పిన ఉద్యమ బాటలోనే ఉద్యమిస్తామని, మా హక్కులను కాలరాశి, మా జీవితాలతో ఆడుకోవద్దని వారు హెచ్చిస్తున్నారు.



### ఆదివాసీ నాయకులారా కలిసి రండి: సెడ్మకి ఆనంద్

గిరిజన నాయకులారా, ఆదివాసీ ప్రజా ప్రతినిధులారా రేపటి నుండి మన సమాజం పక్షాన మీరు కొట్లాడితే మిమ్మల్ని మళ్లీ మన సమాజం భుజానికెత్తుకొని గెలిపించుకొని అక్కున చేర్చుకుంటుంది. లేకుంటే మీకు రాజకీయ సన్యాసం తప్పదు. మీకు గిరిజన గూడాల్లో వెలివేతలు, నిలదీతలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చేంతవరకు, జీవో నెంబర్ 3ను అమలు చేసేంత వరకు ఈ పోరాటం ఆగదని ఆయన తెలిపారు.

## కాలు జారి కిందపడిపోయిన గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

**పభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 20:** గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. తమిళనాడులోని మామల్లాపురంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్... నడుస్తూ ఒక్కసారిగా కాలు జారి కింద పడిపోయారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు ఆమెను పైకి లేపారు. అయితే,గవర్నర్‌కు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. గవర్నర్ తమిళిసై ఆదివారం తమిళనాడులో పర్యటించారు. మామల్లాపురం సమీపంలోని పత్తిపురం గ్రామంలో జరిగిన మొదటి హైబ్రిడ్ రాకెట్ ప్రయోగ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ క్రమంలో తన కారు దిగి వెళ్తుండగా నడుస్తూనే ఒక్కసారిగా కాలు స్లిప్ ఆవడంతో కింద పడిపోయారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు ఆమెను లేపి నిలుచోబెట్టారు. అయితే ఆమెకు ఎలాంటి గాయాలు అవ్వలేదు. అయితే తాను కిందపడిపోయినందున ఈ వార్త టీవీల్లో బ్రేకింగ్ న్యూస్,బిగ్ న్యూస్ అవుతుందని చమత్కరించారు. ఇక్కడ జరిగిన కార్యక్రమం గురించి పెద్దగా చర్చ జరుగుతుందో లేదోకానీ తాను కిందపడిపోవడం మాత్రం పెద్ద వార్తవుతుందంటూ సరదాగా పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం గవర్నర్ తమిళిసై అక్కడి నుంచి వెళ్లిపోయారు.

## 2,557 గ్రామాల్లో కంటి వెలుగు పరీక్షలు పూర్తి

### 45.85 లక్షల మందికి కంటి పరీక్షలు

### 1500 క్యాంపులతో కొనసాగింపు

### 8.74 లక్షల మందికి కళ్లద్దాలు పంపిణీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతోనే ఉంది. ఇప్పటి వరకు రాష్ట్రంలోని 2557 గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని పూర్తి చేసినట్టు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. మరో 976 గ్రామాల్లో చివరి దశలోకొనసాగుతోందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1500 క్యాంపులతో కంటి వెలుగు కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 45,85,610 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో 21,52,793 మంది పురుషులు ఉండగా.. మహిళలు 24,29,191 మంది ఉన్నారు. వీరితోపాటు 699 మంది ట్రాన్స్ జెండర్స్ కంటీ పరీక్షలను చేయించుకున్నారు. కంటి పరీక్షల అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా 8,74,516 మందికి రీడింగ్ గ్లాసులను పంపిణీ చేశారు. మరో 6,03,575 మందికి ప్రిస్కిప్షన్ గ్లాసెస్ అవసరమని గుర్తించారు. జనవరి 18న సీఎం కేసీఆర్ ఖమ్మంలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించగా.. 19 నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కంటి వెలుగును కొనసాగిస్తున్నారు. ఇప్పటి వరకు కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో 31,07,410 మందికి కంటి సమస్యలు లేవని తేలింది.

## రాష్ట్రంతో కరోనా తాజా కేసులు - 9

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 20:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు బాగా తగ్గాయి. సోమవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 9 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,590 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 3298 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,84,69,607 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,441 మంది కోలుకోగా (99.51శాతం) సోమవారం ముగ్గురు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 38కు చేరింది. సోమవారం జిహెచ్ఎంసి పరిధిలో 7 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## అక్రమంగా తుపాకి కలిగిన ఫొటోగ్రాఫర్ అరెస్టు

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** అక్రమంగా తుపాకి కలిగిన ఓ ఫోటోగ్రాపర్‌ను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అతని వద్ద నుంచి ఓ తుపాకితో పాటు రెండు ఖాళీ మ్యాగజైన్‌లను, ఒక ఫోన్‌ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి డాక్టర్ శబరీస్ సోమవారం మీడియా కు వెల్లడించారు. నాగపూర్‌కు చెందిన ప్రజ్వల్ హేంరాజ్ బాంటే అలియాస్ ప్రజ్వల్ (24) 2017లో హైదరాబాద్‌కు చదువుకోసం వచ్చి ఇక్కడే బంజారాహిల్స్‌లో ఒక ఫోటో స్టూడియో ఏర్పాటు చేసుకుని జీవించసాగాడు. కాగా 2022ల డిసెంబర్ నెలలో ఇతన్ని నాగపూర్ వద్ద గుర్తు తెలియని దుండగులు కత్తితో కడుపులో పొడిచి నగలు, నగదు దోచు కున్నారు. దీని తరువాత ప్రాణభయంతో తనకు తెలిసిన గణేష్ జన్మోజయ్ అనే వ్యక్తి నుంచి 63 వేల రూపాయలు చెల్లించి ఒక తుపాకి, రెండు తూటాలు కొన్నాడు. దీని తరువాత గత ఏడాది డిసెంబర్ నెలలో ఈ తుపాకిని కొంపల్లి అటవీ ప్రాంతంలో తీసుకువెళ్లి రెండు తుటాలను కాల్చి సరిగ్గా పనిచేస్తుందో ...? లేదో...? అని తెలుసుకున్నాడు. కాగా ప్రజ్వల్ వద్ద అక్రమంగా తుపాకి వుందన్న సమాచారంపై సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ నేతృత్వంలోని పోలీసు బృందం దాడిచేసి అతన్ని పట్టుకుంది. ఈ సందర్భంగా అతని వద్ద నుంచి తుపాకితోపాటు రెండు ఖాళీ మ్యాగజైన్‌లను, ఒక ఫోన్‌ను జప్తు చేశారు.

## ఆరె కుల సంఘం రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక

**హైదరాబాద్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** ఆరె కుల సంఘం రాష్ట్ర నూతన కమిటీ ఎన్నికైంది. అంబర్‌పేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ సమావేశంలో నూతన కమిటీ ఆవిర్భవించింది. అధ్యక్షుడుగా చిట్టిపల్లి శివాజీ, గౌరవ అధ్యక్షుడు నాగూర్ల వెంకన్న, స్టీరింగ్ కమిటీ చైర్మన్‌గా దిగంబరరావు, క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా ఎం.రాంబాబు, ఉద్యమకమిటీ చైర్మన్‌గా సోమిడి అంజన్‌రావు ఆరెకుల రైతు సంఘ అధ్యక్షుడుగా మోర్తాల చందర్‌రావుతో పాటు వివిధ కార్యవర్గకమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ పలు తీర్మాణాలను ఆమోదించింది. ఉప్పల్ భగాయత్‌లో ఆరెకుల సంఘానికి ఒక ఎకరం స్థలం, రూ.కోటి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినందుకు సిఎం కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. భవన నిర్మాణానికి మరో రూ.4కోట్ల నిధుల కోసం విజ్ఞప్తి చేయాలని సమావేశం నిర్ణయించింది.

## కరోన సమయంలో నిలిపివేసిన వేతనాలకు 6శాతం వడ్డీ ఇవ్వండి

### రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు

**పభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 20:** కరోనా సమయంలో నిలిపివేసిన ఉద్యోగుల వేతనాలు,పింఛన్ల అంశంపై సోమవారం విచారణ చేపట్టింది. ఆపిన వేతనాలు,పింఛన్లకు 6శాతం వడ్డీ చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. విపత్తుల అత్యయిక పరిస్థితుల్లో ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు. పెన్షర్ల పింఛన్లలో కోత విధించేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. ప్రభుత్వ,ప్రభుత్వ రంగ సంస్థలు,స్థానిక సంస్థలు,విశ్వవిద్యాలయ ఎయిడెడ్ సంస్థల ఉద్యోగుల వేతనాలు,పెన్షనర్ల పింఛన్లలో గరిష్టంగా 50శాతం కోత విధించేలా ఆర్డినెన్స్ రూపొందించింది. దీనిపై గతంలో హైకోర్టులో పిటీషన్ దాఖలైంది. కోత విధించిన మొత్తాన్ని ఆర్నెల్లలో ఉద్యోగులు, పెన్షనర్లకు తిరిగి చెల్లించాలని హైకోర్టు పేర్కొంది. అదీగాక వాటిపై వడ్డీని కూడా ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# ఎమ్మెల్యేలకు ఎరకేసు.. సిబిఐ విచారణ మొదలు

### ఎఫ్ఐఆర్ ఆధారంగా దర్యాప్తు మొదలు

### ఎమ్మెల్యేలు రోహిత్‌రెడ్డి, రేగా కాంతారావు, గువ్వల బాలరాజు, హర్షవర్ధన్‌రెడ్డి సహా సైబరాబాద్ కొత్వాల్ సిట్ అధికారులకు తాఖీదులు?

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎంఎల్ఎలకు ఎర కేసుకు సంబంధించి సిబిఐ విచారణ మొదలైంది. ఈ కేసును సిబిఐకి ఇస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును రాష్ట్ర సర్కారు సుప్రీం కోర్టులో సవాల్ చేయడం తెలిసిందే. దీనిపై ఈ నెల 27వ తేదీన తుది తీర్పు వెలువడనుండడం విదిత మే. హైకోర్టు ఆదేశాలపై స్టే ఇచ్చేందుకు, స్టేటస్ కో ఇచ్చేందుకు కూడా సుప్రీం కోర్టు నిరాకరించగా ఇదే సమయంలో తమకు ఈ కేసుకు సంబంధించిన అన్ని ఫైళ్లను అ ప్పగించాలని సిబిఐ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి ఎనిమిదిసార్లు లేఖ రాశారు. ఈ లేఖలకు సర్కారు నుంచి సమాధానం లేకుండా పోయింది. మరోవైపు హైకోర్టు ఆ దేశాల మేరకు సిబిఐ అధికారులు ఎంఎల్ఎలకు ఎర కేసు విచారణను తమదైన శైలిలో విచారణ చేబట్టారు. దీనిపై సిబిఐ అధికారులు ఇప్పటి వరకు అధికారికంగా ఎ లాంటి ప్రకటన విడుదల చేయకున్నా అంతర్గతంగా జరుగుతున్న పరిణామాలు దర్యాప్తు మొదలైనట్లుగా చెబుతున్నాయి. ఈ కేసు మొదలైంది మొయినాబాద్ పోలీసు స్టేషన్‌లో అవడంతో అక్కడి నుంచే సిబిఐ అధికారులు విచారణను ప్రారంభించారని తెలిసింది.

ఈ కేసుకు సంబంధించి మొయినాబాద్ పోలీసు స్టేషన్‌లో నమోదైన ఎ ఫ్ఐఆర్‌ను సిబిఐ అధికారులు ఇప్పటికే పరిశీలించి దాని ఆధారంగా విచారణ ప్రారంభించారని తెలుస్తోంది. ఇందులో భాగంగా మొదట ఈ కేసు వెలుగు చూసేందుకు ఫిర్యాదుదారుడైన తాండూరు ఎంఎల్ఎ పైలట్ రోహిత్ రెడ్డిని, మొయినాబాద్ పోలీసులను ఆ తరువాత అప్పటి శంషాబాద్ ప్రస్తుత రాజేంద్రనగర్ డిసిపి జగదీశ్వర్ రె డ్డి, సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్రను విచారించేందుకు సిబిఐ అధికారులు రెడీ అవుతున్నారు. దీని తరువాత ఈ కేసును విచారించేందుకు సర్కారు ఏర్పాటు చే సిన సిట్‌కు అధిపతిగా వున్న హైదరాబాద్ పోలీసు కమిషనర్ సి.వి ఆనంద్ సహా అప్పటి నల్లగొండ ఎస్‌పి రెమా రాజేశ్వరి, మహబూబ్‌నగర్ ఎస్‌పి వెంకటేశ్వర్లు ఇతర అధికారులను విచారించేందుకు సన్నాహాలు చేయసాగారు. ఈ విషయమై సిబిఐ అధికారులు ఇప్పటికే కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకున్నట్లు తెలిసింది. అవసరం అయితే ఒక్కో అధికారిని ఒకటికి మించి పలుమార్లు విచారించేందుకు సిబిఐ అధికారులు సిద్ధమవున్నారు. దీంతో పాటు అప్పట్లో వెలుగు చూసిన నలుగురు ఎంఎ ల్ఎలలతో రోహిత్ రెడ్డితో పాటు వున్న రేగా కాంతారావు, గువ్వల బాలరాజు, హర్షవర్ధన్ రెడ్డిలను కూడా విచారించేందుకు సిబిఐ రెడీ అవుతుందని సమాచారం.

ఈ కేసులో తమను బిజెపి నేతలు కొనేందుకు సిద్ధమైనట్లు రోహిత్ రెడ్డి ఆరోపించడం తెలిసిందే. ఇందుకోసం వంద కోట్ల రూపాయలను వెచ్చించేందుకు బిజెపి నేతలు సిద్ధ ంగా వున్నారని ఆయన పేర్కొనడం విదితమే. ఇదే విషయమై ఆయన గత ఏడాది అక్టోబర్ 26వ తేదీన మొయినాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, తమను కొనేం దుకు వచ్చిన రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌లను ఆయన పోలీసులకు పట్టించారు.

దీనికి సంబంధించిన ఆడియో, వీడియోలను కూడా ఆయన పో లీసులకు అప్పగించారు. ఇప్పుడు వీటన్నింటిపైనా సిబిఐ విచారించసాగింది. కాగా రోహిత్ రెడ్డి ఫిర్యాదు చేసిన అంశాలన్నీ అబద్దాలని బిజెపి నేతలు ఆరోపించడం స ంచలనం రేపింది. దీనిపైనా సిబిఐ విచారించే వీలుంది. ఈ కేసులో సిట్ అధికారులు ఇప్పటికే నందకుమార్ అతని భార్య, న్యాయవాదులు ప్రతాప్ గౌడ్, శ్రీనివాస్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధిని విచారించగా వారిని సిబిఐ మరోమారు విచారించే వీలుంది. ఈ కేసులో సిట్ అధికారుల విచారణ సవ్యంగా సాగిందా...? దీనివెనుక ఎవ రి ఒత్తిడి ఏమైనా వుందా...? అనే కోణంలోనూ సిబిఐ విచారణ జరిపే అవకాశాలున్నాయి.

ఇప్పటి వరకు ఈ కేసుకు సంబంధించి సర్కారు నుంచి ఎలాంటి ఫైళ్లు అం దక పోయినా సిబిఐ అధికారులు కోర్టు నుంచి కొంతమేర సమాచారం సేకరించి దాని ఆధారంగా విచారణ మొదలైనట్లు తెలిసింది. ఈ కేసుకు సంబంధించి ఈ నెల 27వ తేదీన సుప్రీం కోర్టు వెలువరించనున్న తుది తీర్పు తరువాత విచారణ వేగం పుంజుకునే వీలుంది.

## ఎమ్మెల్యే సాయన్నకు కన్నీటి వీడ్కోలు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న అంత్యక్రియలు సోమవారం సాయంత్రం మారేడ్‌పల్లిలోని హింధూ స్మశాన వాటికలో అంత్యక్రియలు జరిగాయి. ఎమ్మెల్యే సాయన్న ఈ నెల 16న గుండెపోటు రావడంతో సికింద్రాబాద్ యశోధ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం మృతి చెందగా కంటోన్మెంట్ ప్రజల సందర్శనార్థం సోమవారం ఉదయం కార్ఖానలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంకు తీసుకు వచ్చారు. ఎమ్మెల్యే సాయన్న మృతి చెందిన విషయం తెలుసుకొని కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన వేలాది మంది తరలివచ్చి కంటతడిపెట్టారు.



ఎమ్మెల్యే సాయన్న భౌతికకయానికి నివాళులర్పిస్తూ కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న హోంమంత్రి మహమూద్ అలీ తదితరులు

### ఎమ్మెల్యే సాయన్నకు కన్నీటి వీడ్కోలు పలికిన ప్రముఖులు

కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.సాయన్న మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని రాష్ట్ర మంత్రులు కల్వకుంట్ల తారక రామారావ్, హోంమంత్రి మహమూద్ అలీ, రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కార్మిక మంత్రి మల్లారెడ్డి, డిప్యూటీ స్పీకర్ టి.పద్మారావు గౌడ్, ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంతరావ్, మాగంటిగోపినాథ్, వతా గోపాల్, అనీల్, గవ్వల బాల్‌రాజ్, ఈటెల రాజేందర్, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, బుగ్గారపు దయానంద్‌లు పాల్గొని ఆయన బౌతికఖాయానికి పుష్పగుచ్ఛం అందజేసి శ్రద్ధాంజలి ఘటించారు.

### సాయన్న అంతిమయాత్రలో పాల్గొన్న వేలాది మంది

ఎమ్మెల్యే సాయన్న అంతిమయాత్ర సోమవారం మధ్యాహ్నం కార్ఖానలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర జెబిఎస్ ప్రధాన రోడ్డు మార్గం, పికెట్ చౌరస్తా, ఏఓసీ సెంటర్, మహాత్మగాంధీ నగర్, వాల్మీకి నగర్, మారేడ్‌పల్లి హింధూ స్మశాన వాటిక వరకు జరిగింది. రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, బిఆర్ఎస్ మల్కాజిగిరి, సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌ఛార్జిలు మర్రి రాజశేఖర్ రెడ్డి, తలసాని సాయికిరణ్ యాదవ్, బేవరేజెస్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోయిన్‌పల్లి మారెక్కట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్‌లు అంత్యక్రియలకు ప్రత్యేక చొరవ తీసుకొని ఏర్పాట్లు చేశారు.

### ఎమ్మెల్యే సాయన్న చితికి నిప్పంటించిన అల్లుడు సురేశ్‌చంద్ర

మారేడ్‌పల్లి హింధూ స్మశాన వాటికలో జరిగిన ఎమ్మెల్యే అంత్యక్రియలకు ఆయన పెద్ద అల్లుడు సురేశ్ చంద్ర చితికి నిప్పంటించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి 5 సార్లు ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వహించిన ఎమ్మెల్యే సాయన్న 30 సంవత్సరాల రాజకీయ సుదీర్ఘ అనుభవం కలిగి ఉన్న అధికార పార్టీ ఎమ్మెల్యే సాయన్న అంత్యక్రియలు ప్రభుత్వం అధికార లాంఛనాలతో నిర్వహించకపోవడంతో దళిత సంఘాలు స్మశాన వాటిక వద్ద ఆందోళన చేపట్టారు. ఎమ్మెల్యే సాయన్న దళిత సంఘానికి చెంది వాడు అయినందుకే దళిత జాతిని అవమానపర్చే విధంగా ప్రభుత్వం కుట్రపన్నీ అధికార లాంఛనాలతో నిర్వహించలేదని మండిపడ్డారు.

## ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా దుండిగల్ ఠాణా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 20:** తెలంగాణ రాష్ట్రంలో ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా దుండిగల్ పోలీస్ స్టేషన్ నిలిచింది. కేంద్ర హోమ్‌మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో తొలిస్థానం దక్కింది. 2022 సంవత్సరానికి రాష్ట్రంలో అత్యుత్తమ పోలీస్ స్టేషన్‌గా దుండిగల్ ఠాణా నిలిచింది. రాష్ట్రంలో దుండిగల్ ఠాణా తొలిస్థానంలో నిలవడంపై డీజీపీ అంజనీకుమార్ హర్షం వ్యక్తం చేశారు. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఎక్స్‌లెన్స్ సర్టిఫికేట్ ఇతర పోలీస్ స్టేషన్లకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయన ఠాణా ఇన్‌స్పెక్టర్ సిబ్బందిని అభినందించి,సర్టిఫికేట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు,పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖ దేశ వ్యాప్తంగా పోలీస్‌స్టేషన్ల వార్షిక ర్యాంకింగ్‌ను విడుదల చేస్తుంటుంది.

## బిఆర్ఎస్ విధానాలకు దేశవ్యాప్తంగా ఆకర్షితులవుతున్నారు: ఎమ్మెల్సీ కవిత

**పభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 20:** భారత్ రాష్ట్ర సమితి పార్టీలో ఎలా చేరాలని మహారాష్ట్రకు చెందిన ఓ అభిమాని ప్రశ్న వేశారు. సాగర్ వరదే అనే వ్యక్తి తన ట్విట్టర్ ద్వారా ఎమ్మెల్సీ కవితను అడిగారు. ఆ ట్వీట్‌కు ఎమ్మెల్సీ కవిత రిప్లై ఇచ్చారు. దేశవ్యాప్తంగా జరిగే పబ్లిక్ మీటింగ్‌లు, ప్రోగ్రామ్‌లలో నేరుగా పాల్గొని సిఎం కెసిఆర్‌కు,బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని ఆ అభిమానికి ఎమ్మెల్సీ కవిత సూచించారు. కాంటాక్ట్ డిటేల్స్‌ను నేరుగా పంపాలని, బిఆర్ఎస్‌లోకి స్వాగతించేందుకు సంతోషిస్తున్నామని ఎమ్మెల్సీ కవిత తన ట్వీట్‌లో తెలిపారు. రాబోయేది కిసాన్ సర్కార్ అని,బిఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలని ఆమె కోరారు. తెలంగాణ మాదిరిగా దేశంలో కిసాన్ సర్కార్ ఏర్పడాలంటే కెసిఆర్ నాయకత్వం దేశానికి ఎంతో అవసరమన్న ఎమ్మెల్సీ కవిత అన్నారు. దేశ వ్యాప్తంగా ప్రజానీకం సిఎం కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ విధానాలకు అకర్షితులవుతున్నారడానికి సాగర్ నిదర్శనమని కవిత తెలిపారు.

## తెలంగాణ మాండలిక పద ప్రయోగశీలి యశోధరరెడ్డి

### ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** నవల, కథ, కవిత ఏ సాహితీ ప్రక్రియల్లోనైనా తెలంగాణ మాండలిక పదాలను ప్రయోగాత్మకంగా ఉపయోగించే సాహితీమూర్తి యశోధరరెడ్డి అని తెలంగాణ శాసనమండలి సభ్యుడు బొగ్గారపు దయానంద్ అన్నారు. సోమవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి ఆధ్వర్యంలో ఎందరోమహానుభావులు మధురస్మృతులు కార్యక్రమంలో భాగంగా ప్రముఖ కవయిత్రి డాక్టర్ పాకాల యశోధరరెడ్డి జయంతి సభ జరిగిందది. దయానంద్ మాట్లాడుతూ తెలంగాణలో ఎందరో రచయితలు ప్రత్యేకంగా మహిళా సాహితీవేత్తలున్నారని, సమైక్య రాష్ట్రంలో వారికి తగిన ప్రాధాన్యత, గుర్తింపు రాలేదన్నారు. యశోధరరెడ్డి తెలంగాణ సాహిత్యంలో తొలితరం రచయిత్రి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త రమణ వెలమకన్ని, కళాపోషకులు వైఎస్ఆర్.మూర్తి, వికలాంగుల హక్కుల జాతీయ అధినేత కొల్లి నాగేశ్వరరావు, తాళ్ళపల్లి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## నిఖత్‌కు రూ.20కోట్ల విలువైన స్థలం.. త్వరలో గ్రూప్-1 ఉద్యోగం

**పభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 20:** తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో చాటిన ప్రముఖ బాక్సర్ నిఖత్ జరీన్‌కు జూబ్లీహిల్స్‌లో 600 గజాల ఇంటి స్థలాన్ని కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఇందుకు సంబంధించిన భూ పత్రాలను నిఖత్ జరీన్ తండ్రి మహమ్మద్ జమీల్ అహ్మద్‌కు రాష్ట్ర క్రీడా, పర్యాటక శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ సోమవారంనాడు అందజేశారు. జూబ్లీహిల్స్‌లో ఇచ్చిన 600 గజాల స్థలం 15కోట్ల రూపయాల నుంచి రూ. 20 కోట్ల రూపాయిల విలువ ఉంటుందని మంత్రి చెప్పారు. అలాగే నిఖత్ జరీన్ కోరిక మేరకు త్వరలో ఆమెకు గ్రూప్-1 కేడర్ కింద డిఎస్పీ ఉద్యోగం కూడా ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో నిషా సింగ్‌కు కూడా రూ. 2 కోట్ల రూపాయల నగదు 600 గజాల స్థలం ఇచ్చినట్లు మంత్రి గుర్తు చేశారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన నిఖత్ జరీన్... సామాన్య కుటుంబం నుంచి వచ్చి... ప్రపంచ చాంపియన్‌గా నిలిచిందని అన్నారు. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు,నియోజకవర్గంలో ట్రైనర్‌లను నియమిస్తున్నట్లు మంత్రి తెలిపారు. భవిష్యత్‌లో ఎంతో మంది క్రీడాకారులను తయారు చేసేందుకు కొత్త క్రీడా పాలసీ తీసుకొస్తున్నట్లు వివరించారు. తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలువబోతుందని మంత్రి స్పష్టం చేశారు. తమ కూతురు ప్రతిభను గుర్తించి కోట్ల రూపాయలను విలువ చేసే స్థలం ఇచ్చినందుకు మహ్మద్ జమిల్ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. సిఎం కెసిఆర్, క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఎంతో ప్రోత్సాహం ఇవ్వడం వల్ల తమ కుమార్తె క్రీడల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు.

## తెలంగాణలో మరో ఉపఎన్నిక, అప్పుడే రాజకీయ చర్చ

**పభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 20:** కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మృతి చెందడంతో రాష్ట్రంలో మరో ఉప ఎన్నిక వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. రాష్ట్ర అసెంబ్లీకి ఈ ఏడాది చివర్లో సాధారణ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఒక ఎమ్మెల్యే రాజీనామా చేసినా, చనిపోయిన సమయానికి సాధారణ ఎన్నికలకు 6 నెలల కంటే ఎక్కువ సమయం ఉంటే ప్రజాప్రతినిధ్యం చట్టం ప్రకారం ఎన్నిక నిర్వహించాల్సి ఉంటుంది. దీని ప్రకారం కంటోన్మెంట్ ఉప ఎన్నిక ఈ ఏడాది ఆగస్టు లోపు జరగాల్సి ఉంటుంది. అయితే అంతకు ముందే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు మేలో జరగనుండటంతో వాటితో పాటే కంటోన్మెంట్ ఉప ఎన్నికను కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహించే అవకాశాలు లేకపోలేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఒకవేళ మేలో కంటోన్మెంట్‌కు ఉప ఎన్నిక జరిగితే ఆ తర్వాత గెలిచిన అభ్యర్థి పదవీ కాలం కేవం నవంబరు దాకే ఉంటుండటంతో ఈలోపు ఎన్నికల కమిషన్ ఉప ఎన్నికను నిర్వహిస్తుందా లేదా అన్నది స్పష్టత రావాల్సి ఉంది. ఈ ఏడాదే రాష్ట్ర అసెంబ్లీకి సాధారణ ఎన్నికలు ఉండటంతో ఈ ఎన్నికలకు కొంచెం ముందుగా కంటోన్మెంట్ ఉప ఎన్నిక జరిగితే రాష్ట్రంలో రాజకీయ వేడి తారాస్థాయికి చేరడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నికే అసెంబ్లీ సాధారణ ఎన్నికలతో ముడిపెట్టి అన్ని ప్రధాన పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని జోరుగా ఎన్నికల ప్రచారం చేసుకున్నాయి. ఇక సాధారణ ఎన్నికలకు కాస్త వ్యవధిలోనే కంటోన్మెంట్ ఉప ఎన్నిక జరిగితే ఇక్కడ ఏ పార్టీ విజయం సాధిస్తే ఆ పార్టీకే అసెంబ్లీ ఎన్నికల్లో విజయావకాశాలు ఎక్కువగా ఉంటాయని భావించే వాతావరణం నెలకొంటుందని తెలిపారు. కంటోన్మెంట్ ఉప ఎన్నిక సాధారణ ఎన్నికల్లో ప్రజల మూడ్‌ను కూడా ప్రభావితం చేసే అవకాశాలు లేకపోలేదని తెలుస్తోంది. హైదరాబాద్,సికంద్రాబాద్ జంట నగరాల్లో ఇటు బిఆర్ఎస్ అటు బిజెపికి గట్టి పట్టుండటంతో ఈ ఉప ఎన్నిక కూడా రెండు పార్టీల మధ్య హోరాహోరీగా మారే అవకాశం ఉంటుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## జీవితచరిత్ర రాయడం గొప్ప కళ

### అధికార భాషా సంఘం అధ్యక్షురాలు మంత్రి శ్రీదేవి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** సాహితీ వ్యాసంగం కళ ఐతే జీవిత చరిత్ర రాయటం గొప్ప కళ అని తెలంగాణ అధికార భాషాసంఘం అధ్యక్షురాలు మంత్రి శ్రీదేవి అన్నారు. సోమవారం రాత్రి వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, ఘంటసాల ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ట్రస్ట్(గిఫ్ట్) సంయుక్త ఆధ్వర్యంలో ఘంటసాల శతజయంతి సందర్భంగా డాక్టర్ పిఎస్.గోపాలకృష్ణ రచించిన' మన ఘంటసాల' గ్రంథావిష్కరణ కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వాహక సంస్థ వైస్‌చైర్మన్ డాక్టర్ తెన్నేటి సుధాదేవి, ట్రస్టీ శైలజ సుంకరపల్లి ఆధ్వర్యంలో జరిగింది. వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రిశ్రీదేవి హాజరవగా గ్రంథాన్ని సినీగేయకవి జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు ఆవిష్కరించి ప్రసంగించారు. మంత్రి శ్రీదేవి మాట్లాడుతూ నాడు ఘంటసాల పాటలు విని ఎంతో ఉత్తేజం పొందానని, నేడు అట్టి పాటలు తక్కువగా వస్తున్నాయని, అందుకే ఆయన పాటలే ఇప్పటికీ వింటున్నారని అన్నారు.



నకిలీ నోట్ల తయారీ ముఠా అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న సిసిఎస్ డిసిపి డాక్టర్ శబరీష్

## నకిలీనోట్ల తయారీ ముఠా గుట్టురట్టు

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** కంప్యూటర్, లాప్‌టాప్ సహాయంతో కొద్దిపాటి సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడి నకిలీ నోట్లను తయారు చేస్తున్న ఓ అంతరాష్ట్ర ముఠా గుట్టును టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ముఠాలోని ఇద్దరిని అరెస్టు చేయడంతో పాటు వారి వద్ద నుంచి 27 లక్షల రూపాయల నకిలీ నోట్లు (500 రూపాయలవి) కొన్ని పరికరాలు, రంగు సీసాను జప్తు చేశారు. ఈ ముఠా ఇంతకు ముందు గుజరాత్‌తో పాటు తెలంగాణలో పలుచోట్ల ఇదే తరహాలో నకిలీ నోట్లను తయారు చేస్తూ పట్టుబడింది. దీనికి సంబంధించిన వివకాలను సిసిఎస్ డిసిపి డాక్టర్ శబరీష్ సోమవారం మీడియాకు వెల్లడించారు. నారాయణ్‌పేట్ జి ల్లా కోస్గి ప్రాంతానికి చెందిన కస్తూరి రమేష్ బాబు ఓ కార్ మెకానిక్. కరోనా సమయంలో లాక్ డౌన్ కారణంగా పనులు లేక కుటుంబ పోషణకు నకిలీనోట్ల తయారీని ఎంచుకున్నాడు. ఇందుకోసం నకిలీ నోట్లను ఎలా తయారు చేయాలనే దానిపై కొంత పరిజ్ఞానం సంపాదించాడు. దీని ఆధారంగా లాప్‌టాప్, కంప్యూటర్, కలర్ స్కా నర్, రంగులు, నాణ్యమైన తెల్లటి కాగితం, ప్రింటర్‌ను కొనుగోలు చేశాడు. దీని తరువాత 500 రూపాయల నకిలీ నోట్లను తయారు చేసి మార్కెట్లో చలామణి చేస్తుం డగా 2022 సెప్టెంబర్ నెలలో గోపాలపురం పోలీసులు పట్టుకున్నారు. ఈ సమయంలో రమేష్ బాబు సోదరి రామేశ్వరి కూడా అరెస్టయ్యింది. ఈ కేసులో చంచల్ గూడ జైల్లో వుండగా హత్య కేసులో జైల్లోనే వున్న పాతబస్తీకి చెందిన హసన్ బిన్ హామూద్‌తో పరిచయం పెంచుకుని తన నకిలీ నోట్ల పథకాన్ని రమేష్ బాబు వివ రించాడు. నకిలీ నోట్ల తయారీ, చలామణికి సహకరిస్తే కమీషన్ ఇస్తానని రమేష్ బాబు చెప్పగా అందుకు హామూద్ అంగీకరించాడు. దీని తరువాత రమేష్ బాబు బె యిలుపై జైలు నుంచి విడుదల అ య్యాక తన కుటుంబాన్ని నారాయణ్‌పేట్ నుంచి తాండూరుకు మార్చాడు. అనంతరం తాండూరులో కూడా ఇదే తరహాలో నకిలీ నోట్లను తయారుచేసి వీటిని గుజరాత్‌లో చలామణి చేశాడు. ఈ క్రమంలో గుజరాత్ పోలీసులు అతన్ని 2023 జనవరిలో అరెస్టు చేసి జైలుకు తరలించారు. దీని త రువాత రమేష్ బాబు సోదరి రామేశ్వరి తన సోదరుడి స్నేహితుడు హామూద్‌తో భేటీ అయి మకాంను పాతబస్తీలోని చాంద్రాయణగుట్టకు మార్చి అక్కడ నకిలీ నోట్లను తయారు చేయసాగింది. కాగా రామేశ్వరి, హామూద్‌ల దొంగ నోట్ల తయారీపై పక్కా సమాచారం అందుకున్న దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర నేతృ త్వంలోని పోలీసు బృందంతో పాటు స్థానిక చాంద్రాయణగుట్ట పోలీసులు ఆదివారం రాత్రి దాడిచేశారు. ఈ సందర్భంగా రామేశ్వరితో పాటు హామూద్ పట్టుబడగా వీరి వద్ద నుంచి 27 లక్షల రూపాయల 500 రూపాయల నకిలీ నోట్లు, ఒక లాప్‌టాప్, రెండు ప్రింటర్లు, లామినేటర్, పేపర్ కటర్, రంగు సీసా, రంగు పేపర్ రోల్‌ను జప్తు చేశారు. ఈ గోల్‌మాల్ వ్యవహారంలో రమేష్ బాబు సూత్రధారి కాగా అతను ప రారీలో వున్నాడు. కాగా ఇదే కేసులో అరెస్టయిన హామూద్‌పై పాతబస్తీలోని పలు పోలీసు స్టేషన్‌లలో హత్య, ప్రత్యర్థులపై దాడితో పాటు మరికొన్ని కేసులున్నాయి. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం చాంద్రాయణగుట్ట పోలీసులకు అప్పగించారు.

# ఎన్టీఆర్ 30మూవీ లాంచ్ వాయిదా

యంగ్‌టైగర్ ఎన్టీఆర్ కెరీర్‌లో30వచిత్రం లాంచ్ ఈవెంట్ వాయిదా పడింది. స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో ఈ చిత్రం షూటింగ్ ఈనెల24న ప్రారంభంకావాల్సి






ఉంది.. కాగా నటుడు తారకరత్న హఠాన్మరణంతో మేకర్స్ ఈ ఈవెంట్‌ను వాయిదా వేయటానికి నిర్ణయించారు.. త్వరలో కొత్త తేదీని ప్రకటిస్తామని తెలిపారు.కాగా మేకర్స్ నివేదిక ప్రకారం, బాలీవుడ్ నటి జాన్వీకపూర్ ఇందులో హీరోయిన్‌గా నటించనుందని తెలిసింది.. మృణాళ్ ఠాకూర్‌కూడ ఈచిత్రంలోనటించనుందని సమాచారం.. అనిరుధ్ సంగీతం అందించబోతున్నారు. యువ సుధ ఆర్ట్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై ఈచిత్రం రూపొందనుంది.. మరింత అధికారిక సమాచారం కోసం వేచిచూడాల్సిందే.


# పవర్‌ఫుల్ రోల్‌తో 'రామబాణం'



గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్‌కాంబినేషన్‌లో హ్యాట్రిక్ మూవీగా రాబోతోంది రామబాణం..ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లో ఈచిత్రంరూపొందుతోంది.. టీజీ విశ్వప్రసాద్ , వివేక్ కూచిభొట్ల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇందులోగోపీచంద్ సరసన డింపుల్ హయతి నటిస్తోంది. జగపతిబాబు, ఖుష్బూ ప్రధానపాత్రల్లో కన్పించనున్నారు. ఈచిత్రంలో గోపీచంద్ విక్కీ అనే పవర్‌ఫుల్ పాత్రలో కన్పించ నున్నారు. మహాశివరాత్రికానుకగా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయగా, అనూహ్య స్పందన వస్తోంది.. ప్రత్యేక వీడియో ఆకట్టుకుంటోంది.. ఈసందర్భంగా దర్శకుడు శ్రీవాస్ మాట్లాడుతూ, ఇది యాక్షన్‌ఫిల్మ్ కాదని, తమ గత చిత్రాలతరహాలో ఎంటర్‌టైన్‌మెంట్ కూడ ఉంటుందన్నారు.. వీడియోలో హీరోపాత్రను చూపించిన వ్యత్యాసానికి తగ్గట్టుగా మిక్కీ జే మేయర్ నేపథ్యం సంగీతం అందించారు.

# 'ధమ్కీ'యూనిట్ న్యూ ప్లాన్

ఫలక్‌నుమా దాస్ మూవీతో మాస్‌కా దాస్‌గా పేరొందిన యంగ్ హీరో విశ్వక్‌సేన్.. ఒకవైపు హీరోగానటిస్తూనే మరోవైపు దర్శకత్వం వహించిన చిత్రం ధమ్కీ.. ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో విపరీతమైనక్రేజ్ ఏర్పడింది. ఈచిత్రాన్ని పాన్‌ఇండియస్థాయిలో రూపొందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.అంతేకాదు విశ్వక్ సేన్‌షూటింగ్ పనుల్లో బిజీగాఉన్నారు. ఈచిత్రంలో నివేధాపేతురాజ్



హీరోయిన్‌గా నటిసప్తోంది.. ఈచిత్రానికి సంబంధించి తాజా అప్‌డేట్ వచ్చింది. ఏడాది ఫిబ్రవరి 17న రిలీజ్ చేయాలని మొదట భావించారు. అయితే కొన్నికారణాలతో రిలీజ్ వాయిదా పడింది.. ఇదిలా ఉండగా, ఈచిత్రానికి సంబంధించి ఒకపాట డబ్బింగ్ పనులు పూర్తికాలేదని, అందుకే సినిమా విడుదల వాయిదా వేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. ఈసినిమాను సమ్మర్‌లో అంటే ఏప్రిల్‌లో విడుదల చేసేందుకు సన్నాహాలుచేస్తున్నారని తెలిసింది. అయితే అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.. విశ్వక్‌సేన్ సినిమాస్ బ్యానర్‌లో ఈచిత్రం నిర్మాణం జరుగుతోంది.. వివిధ భాషల్లో రిలీజ్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారు.

# యాక్షన్ థ్రిల్లర్‌గా 'నో ఎంట్రీ'

కోలీవుడ్‌లోని మల్టీటాలెంటెడ్ హీరోయిన్లలోఆండ్రియా జెరెమియా ఒకరు. ఆమెఇప్పటి వరకు ఫ్యామిలీ, లవ్ కామెడీ చిత్రాల్లో నటించారు..అయితే ఈసారి ఆండ్రియా యాటన్ హీరోయిన్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. అటవీ నేపథ్యంలో రూపుదిద్దుకుంటున్న నో ఎంట్రీ చిత్రంలో ఆమె సరికొత్త పాత్రలో అలరించ నున్నారు. ఈమూవీలో ఆండ్రియా ఎంతో సాహసంతోకూడిన యాక్షన్‌థ్రిల్లర్ పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్లకు మంచిస్పందన వచ్చింది. తాజాగా నోఎంట్రీ మూవీకి సంబంధించి ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే, దట్టమైన అటవీ ప్రాంతానికి విహార యాత్రకు వెళ్లిన కొంత మంది స్నేహితులు అడవిలో కొండ శిఖరంలో ఉన్న లగ్జరీ విల్లాలో బసచేస్తారు. ఆ ఇంటిని క్రూరమైన అడవి కుక్కలు చుట్టుము డతాయి.. ఆ కు క్కల బారినుంచి వారు ఏవిధంగా తప్పించుకున్నా రనేది ఈచిత్రం కథగా ఉందని తెలుస్తోంది.. ఎంతోథ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో, రోమాలు నిక్కబొడుకునేలా ఇందులోని సన్నివేశాలు తెరకెక్కించినట్టు దర్శకుడు ఆర్., అళగు కార్తీక్ వెల్లడించారు.. జంబోసినిమాస్ బ్యానర్‌పై శ్రీధర్ అరుణాచలం ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నారు.. అదవ్ కణ్ణదాసన్, రన్యరావ్, మానస్,. జయశ్రీ, జాన్వీ ఇతర కీలక పాత్రల్లో నటించారు. త్వరలోనే ఈచిత్రం తెలుగు,తమిళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



# హీరోలోనే విలన్ తరహా పోరాటం

బాలీవుడ్ బాద్షా షారూఖ్‌ఖాన్ తాజామూవీ 'పఠాన్'తో బ్లాక్‌బస్టర్ విజయం అందుకున్నారు.. కాగా ఆయన మరో తాజా చిత్రం 'జవాన్' చిత్రంలోదర్శకుడు అట్లీ ఆయన్ని ఎలా చూపించ బోతున్నారనే విషయం ఆసిక్తికరంగా మారింది.. ఇదిలా ఉండగా షారూఖ్‌ఖాన్ అభిమానులకు అట్లీ మంచి సర్‌ప్రైజ్ ఇవ్వబోతున్నారు.. జవాన్ మూవీలో షారూఖ్‌ను పూర్తివిభిన్నంగా చూపించ




బోతున్నారని తెలిసింది. ఇది హాలీవుడ్ తరహా యాక్షన్ సన్నివేశాలతో కొన సాగినప్పటికీ పఠాన్ చిత్రంతో ఏమాత్రం పోలిక ఉండదని తెలిసింది.. ఇందులోహీరోనే విలన్‌తరహా పోరాటాలతో జవాన్ సినిమా ఆద్యంతం రక్తికట్టించనుందని తెలిసింది.. ఈసినిమాలో హీరోఒక్కడే విలన్ ఒక్కడే అన్నతరహాలో ఉండబోతోంది.. షారూఖ్‌ఖాన్ తనతో తానే పోరాడితే ఎలా ఉంటుంది? అనేది తెరపై విజువల్ ట్రీట్‌గా ఉండనుందని సమాచారం.



న్యూ ఫొటోలుక్
రాశీఖన్నా

# ఇండియన్ స్టార్ డైరెక్టర్లు కలుసుకున్న వేళ

ఇండియన్ మూవీ నుంచి ప్రపంచవ్యాప్తంగా పేరొందిన చిత్రాలను అందించిన దిగ్గజ దర్శకులు రాజమౌళి, సంజయ్ లీలా బన్సాలీ... వీరిద్దరూ ఇండియన్ చలన చిత్ర పరిశ్రమ ఖ్యాతిని విశ్వవ్యాప్తంగా చేశారు. ఆర్‌ఆర్‌ఆర్‌చిత్రాన్ని రాజమౌళి, పద్మావత్, రామ్‌లీలీ, బాజీరావ్ బస్తానీ



,గంగూభాయ్ వటి వంటి చారిత్రాత్మకచిత్రాలనుప్రేక్షకులకు అందించారు.. తాజాగా వీరిద్దరూ ఒకే ఫ్రేమ్ కన్పించారు.. ముంబైలో నెట్‌ఫ్లిక్స్ ఇండియా నిర్వహించిన ఓ భారీ ఈవెంట్‌లో ప్రముఖ బాలీవుడ్ ప్రముఖులు, సౌత్ ఇండియన్ స్టార్స్ పాల్గొన్నారు.. ఈసందర్భంగా వీరిద్దరూ కలిసి సందడి చేశారు.

# 'సార్'పై భారతీరాజా ప్రశంసల జల్లు

ప్రముఖ భారతీయ దర్శకుడు భారతీరాజా తాజాగా స్టార్ హీరో ధనుష్ నటించిన చిత్రం సార్(తెలుగు), వాతి(తమిళ) పట్ల అభిమానం వ్యక్తంచేశారు. దశాబ్దాలుగా భారతీయ చలనచిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేసిన ఆయన ఈచిత్రాన్ని ఒక ప్రత్యేకమైన చిత్రంగా అభివర్ణించారు.. 'నా సినీ జీవితంలో ఎన్నోమైలురాళ్లుచూశాను.. కొన్ని విషయాలు నన్ను ఆశ్చర్యపరుస్తున్నాయి.. అలాంటి వాటిలో సార్ ఒకటి.. నేనుచాలా సినిమాలు చూస్తున్నాను. నేను ఇందులో భాగమైందున ఇది ప్రత్యేకమైంది. సినిమాలు వినోదం పంచటం కంటే ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి.. అలాంటి సినిమాల్లో సార్ ఒకటి ఈ చిత్రంలో విద్య ప్రాధాన్యత గురించి నొక్కిచెప్పారు.. ' అని పేర్కొన్నారు.. ధనుష్ యొక్క బాధ్యతాయుతమైన దృష్టిని భారతీరాజా ప్రశంసించారు. ఈచిత్రానికి సంగీతం అందించే అవకాశం జివి ప్రకాష్‌కు రావటం ఆయనకు ఆశీర్వాదం అన్నారు. ఆయన ఈ ఏడాది అద్భుతమైన సంగీతం అందించారన్నారు. ఈ ఏడాది ఆయన జాతీయ అవార్డు అందుకోవటం ఖాయం అన్నారు. నేను ఇపుడే సినిమా చూసి వచ్చాను.. ప్రేక్షకులు సినిమాను ఆదరిసుతన్న తీరు బాగుంది.. ఇటీవల కాలంలో వచ్చిన అత్యు త్తమ చిత్రాల్లో ఇదొకటి.. థియేటర్లలో తప్పక చూడాల్సిన సినిమా అన్నారు. కాగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషల్లో రూపొందిన ఈచిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్త సితార ఎంటర్‌టైన్‌మెంట్‌స, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి.. ఇందులో ధనుష్, సముద్రఖని,సంయుక్త మీనన్ ప్రధానపాత్రలు పోషించారు.



# 'విక్టరీ' వెంకటేష్ 'సైందవ్' ముచ్చట్లు

విక్టరీ వెంకటేష్ తాజాచిత్రం సైందవ్ టైటిల్‌తో ఓ సరికొత్త ప్రయత్నంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈచిత్రానికి శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. వైవిధ్యమైన థ్రిల్లర్ చిత్రాలతో దర్శకుడిగా తనకంటూ ఓ ప్రత్యేకతను తెచ్చుకున్న శైలేష్‌కొలను ఈచిత్రంలో వెంకటేష్‌ను సరికొత్తగా ప్రజెంట్ చేయబోతున్నారు. ఇప్పటికే భారీ తారాగణం ఈచిత్రంలోనటిస్తున్న సంగతి తెలిసిందే. బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీని ఓ కీలక పాత్రకు ఎంపిక చేశారు. ఆయన ఎంట్రీతో సినిమాకు మంచి హైప్‌క్రియేట్ అవ్వబోతోంది..



తాజా సమాచారం ప్రకారం ఈచిత్రంలోతమిళస్టార్ హీరో ఆర్య కూ0డ చేశారని తెలిసింది. ఇందులో ఆయన ఓ కీలకపాత్రలోకన్పించనున్నట్టు సమాచారం.. ఈచిత్రంలో ఆయన పాత్ర చాలా శక్తివంతంగా ఉంటుందని ఇప్పటి వరకూ ఆర్య ఇలాంటి పా త్ర చేయలేదని తెలిసింది.. ఇప్పటికే లాంఛనంగా ప్రారంభమైన షూటింగ్ మార్చినెలాఖరు, ఏప్రిల్ తొలి వారంలో రెగ్యులర్ షూటింగ్ జరుపుకోనుంది.. వెంకటేష్ కెరీర్‌లోనేభారీ బడ్జెట్ మూవీగా రూపొందుతోంది.. దక్షిణాది అన్ని భాషలతోపాటు హిందీ లో కూడ చిత్రాన్ని రిలీజ్ చేయటానికి ప్లాన్ చేస్తున్నారు.

# 'ఖుషీ' ఖుషీగా షూట్‌కు బిజీ

స్టార్ హీరోవిజయ్ దేవరకొండ హీరోగా ప్రముఖ దర్శకుడు శివనిర్వాణ దర్శకత ంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఖుషీ'.. ఇప్పటికే 50శాతం చిత్రీకరణ పూర్తిచేసుకుంది.. ఈచిత్రంలో స్టార్ హీరోయిన్ సమంత రూత్‌ప్రభు హీరోయిన్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే..ఇటీవల ఆమె హెల్త్ ఇబ్బందులతో షూటింగ్ నిలిచిపోయింది..ఆ తర్వాత ఆమె కోలుకోవటం వేర్వేరు షూట్‌లో బిజీ అయినప్పటికీ ఈచిత్రానికి సంబంధించి షూటింగ్ పున: ప్రారంభంకాలేదు.ఇదిలా ఉండగా, ఖుషీ



చిత్రం కొత్త షెడ్యూల్ ఫిక్స్ అయినట్టు సమాచారం. .ఈనెల 27 నుంచి విజయ్ సెట్స్‌కు హాజరుకానున్నారని వారంపాటు ఆయనతో ఏకధాటిగా షూటింగ్ జరుగుతుందని తెలిసింది. కాగా మార్చి 8 నుంచి సమంత సెట్‌కు హాజరుకానున్నారని తాజా సమాచారం.. ఈ షెడ్యూల్‌మొత్తం దాదాపు నెలరోజులపాటు హైదరాబాద్‌లోనే ఉంటుందని తెలిసింది.. విజయ్, సమంతపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తారని తెలిసింది.. ఈచిత్రంలపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.. ఈ షెడ్యూల్ అనంతరం కేరళలోకొత్త షెడ్యూల్ ప్రారంభంకానుందని తెలిసింది..

# స్టైలిష్ లుక్‌లో సీత!



సీతారామం మూవీతో నటి మృణాల్ ఠాగూర్ యువత కలల రాణిగా మారింది..ఒక్క సినిమాతోనే స్టార్‌హీరోయిన్‌గా ఎదిగింది.. ఆన్ స్క్రీన్‌పై ఈ బ్యూటీ హోమ్లీ లుక్ ఆఫ్ స్క్రీన్‌లో ట్రెండీగా కన్పిస్తుందనే విషయం తెలిసిందే.అయితే బయట మాత్ర మోడరన్ లుక్‌లో అదర గొడుతుంది.. తాజాగా ఈ భామ ట్రెండీ లుక్‌లోకన్పించింది. గన్‌ను చేతితో పట్టుకుని షర్ట్ ప్యాంట్ వేసుకుని పోలీసు ఆఫీసర్గఆ కన్పించింది.. దీనికి నెటిజన్లు 'సీత ఇన్ మల్లీ యూనివర్స్ మృణాల్ ఎంటర్ ఇన్ పబ్జీ అనికామెంట్లు పెడుతున్నారు. ఇదిలా ఉండగా ఈ భామ అక్షయ్‌కుమార్ ఇమ్రాన్ హాష్మీ కలిసినటిస్తున్న సెల్ఫీమూవీ నుంచి సాంగ్‌ను విడుదలచేశారు.. ఈ సాంగ్‌లోఅమ్మడు నటించింది.. గ్లామర్‌షో ప్రదర్శించింది.. గతంలో ఎన్నడూ లేని విధంగా మోడ్రన్ లుక్‌లో అదరగొట్టింది.. కాగా, ఈ భామ ప్రస్తుతం నానితో కలిసి ఓ సినిమా చేస్తోంది.

# యంగ్ బ్యూటీకి లక్కీ ఛాన్స్



యంగ్‌బ్యూటీ మళవికా మోహనన్. ఈ మలయాళీ భామ కేరళలోపుట్టి ముంబై పెరిగింది.. మల యాళ,కన్నడ చిత్రాల్లో హీరోయిన్‌గా నటించి మెప్పించింది.. చాలా కాలం తర్వాత తెలుగులోచిత్రాలు చేసేందుకు ముందుకొచ్చింది.. ఇదిలా ఉంగా ఈ బ్యూటీ తెలుగులో త్వరలో డార్లింగ్ ప్రభాస్‌తో సినిమా చేయ బోతోందని టాక్ విన్పిస్తోంది.. మారుతి దీనికి దర్శకత్వం వహించ నున్నారు. ముగ్గురు హీరోయిన్లలోమాళవిక ఒకటిగా ఎంపికైందనే రూమర్స్ విన్పిస్తున్నాయి. అయితే ఈవిషయంపై అధికారికంగా ఎలాంటి క్లారిటీ రాలేదు.. అయితే ఈమెఎంపిక దాదాపుగా ఖరారైనట్టే అని సినీవర్గాల టాక్‌గా ఉంది.. తాజా సమాచారం ప్రకారం వచ్చేవారం రెగ్యులర్ షూటింగ్ జరగనుందని ఇందులోనే ఆమె ఎంట్రీ ఇవ్వనుందని అంటున్నారు. కెరీర్ గురించి విషయాలు పక్కనపెడితే సోషల్‌మీడియాలో ఈ భామ బోల్డ్ ఫొటోలతో కుర్రకారు మదిలో కుంపట్లు రాజేస్తుందనే సంగతి తెలిసిందే. తన గ్లామరస్ ఫొటోలను ఎప్పటికపుడు సోషల్‌మీడియాలో పోస్ట్‌చేస్తూఫ్యాన్స్‌కు అందాల విందు వడ్డిస్తూ నిత్యం ఫ్యాన్స్‌కు టచ్‌లోనే ఉంటుంది.

# అమ్మభాషే మధురామృతం

**మాతృభాషాదినోత్సవం సందర్భంగా..**

సృష్టి ఆవిర్భావం తర్వాత ఎన్నో యేండ్లకుగాని మనిషికి జ్ఞానం అలవాడలేదు. అంతకుముందు నోరులేనటువంటి మూగజీవాల్లాగే ప్రవర్తించేవాడు. వందల సంవత్స రాల తరువాత తమ అవసరాలు ఎలా తీర్చుకోవాలో, ఎలా జీవించాలో తెలుసుకున్నాడు. కనీసం మాట్లాడు కునే పరిస్థితి కూడా ఉండేదికాదు. కేవలం సైగల ద్వారానే జీవించాడు కొంతకాలం. నోరుతెరిస్తే జంతువుల మాదిరికూడా అరుపులు రాలేని పరిస్థితి. అప్పటి పరిస్థి తుల్లో మనిషి ఎవ్వర్నీ




చూసి అనుసరించి/ అనుకరణ ద్వారా నేర్చుకునే రోజులుకావు. నోరు తెరిస్తే 'ఆ' అప్పుడు భీకరశబ్దం తప్ప ఇంకొక మాట ఉండక పోయేది. అలాంటిది కొన్ని వందల ఏండ్లకుగానీ మాటలు అలవడలేదు. మనిషికి భావం తప్ప భాషలేని రోజులవి. ఎదుటివారికి తమ మనస్సులో ఉన్నటువంటి విషయాన్ని ఏ విధంగా వ్యక్తపరచాలో కూడా తెలియదు. భావ వ్యక్తీకరణ కష్టమయ్యేది. చాల వందల సంవత్సరాల వరకు కూడా ఎక్కువ శాతం సైగల మీదనే ఆధారపడి ఉండేవారు. మాట్లాడటమే కష్టం. ఇక భాష అనేదానికి అవకాశమే లేకుండేది. నోరు తెరిచిన ట్లయితే అడవిలని జంతువులు అరిచినట్లే ఉండేది. జ్ఞానంలేదు కాబట్టి భయం కూడా ఉండేదికాదు. ఆకలయితే జంతువులను వేటాడి తినడమే. ఆకలి తీర్చుకునే ప్రయత్నంలో కృర మృగాలతో పోట్లాడే సమయంలో ఎవరి ప్రాణం పోయేదో కూడా తెలియదు. తన చేతిలో జంతువు చనిపోతే దాన్ని కొన్ని రోజులు మనిషి తినేవాడు. అదే మనిషి కృర జంతువు చేతిలో మనిషి బలయపోతే ఆ జంతువు పీక్కుతినేది. అలాంటిది శతాబ్దాలు, వేలసంవత్సరాలకుగానీ మాట నేర్చుకోవడం తోపాటు నాగరికతను అలవాటచేసుకున్నాడు. తదనుగుణంగా ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ వ్యవసాయం/పంటలు పండించటం, ఆ తరపున విద్య ఇవాన్నీ నేర్చుకున్నాడు. తనకు, తనవారికి రక్షణకోసం ఒక వ్యవస్థనే ఏర్పాటుచేసుకున్నాడు. మాటలు నేర్చుకొని దానికి ఒక భాషగా నామకరణం చేశాడు. మాటలురాని కాలం నుండి ఇప్పుడు ప్రపంచంలో దేశానికోభాషగా మారి పోయింది. ఒక్కోప్రాంతం వారు ఒక్కో భాషను వారియొక్క అధికారిక భాషగా ఏర్పాటుచేసు కున్నారు. ప్రతి ఒక్కభాషకు ఒక్కో ప్రాముఖ్యత ఉంది. ప్రాంతీయభాషలు కొన్నయితే, జాతీయ, అంతర్జాతీయ భాషలు మరి కొన్ని ఉన్నాయి. ప్రపంచంలో ఏ ఒక్క భాషనూ తక్కువ చేయలేం. అంతటి గొప్పవి మనం మాట్లాడుతున్న భాషలు. ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా కూడా ఆంగ్ల భాష కన్పిస్తుంది. ఏ దరఖాస్తు నింపాలన్నా, పరీక్షలు నిర్వహించినా, పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో తప్పనిసరిగా ఆంగ్ల భాష ఉంటుంది. ఇంగ్లీష్ భాష ప్రపంచ భాష. అతిపెద్ద భాష. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం నిర్వహించాలని యునెస్కో ప్రకటించింది ఐక్యరాజ్యసమితి మద్దతుతో 17-11-1999 యునెస్కో ఈ ప్రకటన చేసింది. 1999 యునెస్కో సభ్యత్వ మండలికి ఎన్నికయినటువంటి బంగ్లాదేశ్ ఈ దినోత్సవం యొక్క నిర్వహణను గురింఇన ప్రతిపాదన చేసింది. 1952లో అప్పటి తూర్పు పాకిస్థాన్ (ఇప్పటి బంగ్లాదేశ్)లోని భాషాభిమానులు తమ మాతృ భాష అయిన బెంగలీ భాషను రక్షించుకోవటానికి పోరాటం కూడా చేశారు. ఈ పోరాటం ఉద్యమరూపం దాల్చింది. పాకిస్థాన్ ప్రభుత్వం ఈ ఉద్యమాన్ని అణిచివేయడానికి ప్రయత్నించింది. ప్రభుత్వ దమనకాండలో 21.02.1952 రోజున అనేకమంది ఉద్యమకారులు మరణించారు., ఇంకొందరు గాయపడ్డారు. మరికొందరికి జైలుశిక్ష పడింది. అందువలన ఫిబ్రవరి 21న దినోత్సవాన్ని నిర్వహించాలన్న బంగ్లాదేశ్ ప్రతిపాదనను యునెస్కో అంగీకించింది. ప్రపంచీకరణ నేపథ్యంలో కొన్ని భాషలకు మాత్రమే అధికంగా ప్రాధాన్యతలభిస్తుండటం వల్ల ఒకట్రెండు దశాబ్దాలలో వేలాది భాషలు అంతరించిపోయేటటువంటి ప్రమాదం ఏర్పడింది. ప్రజలు తమ తమ మాతృభాషలోని మాధుర్యాన్ని గుర్తు చేసుకోవాలని, ఆయా భాషల సాంస్కృతిక, వారసత్వాన్ని నిలబెట్టుకోవాలని యునెస్కో పేర్కొన్నది. భాషవైవిద్యాన్ని ప్రోత్సహించటం, విద్యాబోధనలో మాతృభాషకున్నటువంటి ప్రాధాన్యాన్ని గుర్తించటం మాతృభాషాదినోత్సవం యొక్క లక్షణాలు. ఒక్కోవ్యక్తి అభిలాష, మేధస్సు ఉంటుంది. కొంతమంది ఏకసంతా గ్రహులుంటారు. కొందరికి కొన్ని విషయాలు మాత్రమే వస్తాయి. అందులో కూడా పూర్తిగా ప్రావీణ్యం ఉండకపోవచ్చు. ఇంకొందరిలో అయితే ఎన్నో విషయాలు, ఎంతో అనర్ఘలంగా మాట్లాడగల్గుతారు. ఇవన్నీ వారివారి మెదడు పనితనాన్నిబట్టి ఉంటాయి. అయితే ఇక్కడ భాషల విషయాని కొచ్చినట్లయితే కొందరికి పదికిపైనే భాషలు రాయడం, చదవడం, మాట్లాడటం వచ్చినవారున్నారు. వారికి ఎన్ని భాషలు వచ్చినా కూడా ముందుగా తల్లి ఒడిలో తాము మాతృభాషను నేర్చుకుంటారు. మిగతా భాషల్లో ఎంత ప్రావీణ్యం ఉన్నప్పటికీ, మాతృభాష అంతగా నేర్చుకోన ప్పటికీ, తల్లి విద్యావంతురాలు కానప్పటికీ, కుటుంబంలో పెద్దగా చదువు కున్నవారు లేనప్పటికీ ముందుగా శిశువులుగా ఉన్నప్పుడే తమ తల్లులు/ మాతృమూర్తులు తమ పిల్లలకు మాతృభాషలో ముద్దుముద్దు మాటలు చెబుతూ వారికి బుద్దులు చెబుతారు. ఆ విధంగా పిల్లలకు మాతృభాషను అలవాటుచేస్తారు. అది భారతదేశంలోకావచ్చు. అమెరికాలాంటి ఇంగ్లీష్ దేశాల్లో కావచ్చు. మరే ఇతర దేశాల్లోనయినా కావచ్చు. ఎంత గొప్ప విద్యావంతుల కుటుంబంలో జన్మించినా, విద్యావంతుల ఇంట్లో పుట్టి పెరిగినా మాతృభాషనే ప్రతీ ఒక్కరు తొలిగా నేర్చుకున్న భాషే అవుతుంది. మాతృమూర్తే తొలిగురువు అవుతుంది. మాతృభాషలను రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలి. పరభాషపై మోజుతో మన భాషను మరిచిపోయినట్లయితే చర్తిలో కొంతకాలానికి ఫలానా భాష ఉండేదని మనముందు తరాలవారు చరిత్ర చదివ తెలుసుకునే పరిస్థితి కన్పిస్తుంది. తల్లి పాలు ఎంత మధురంగా ఉంటాయో, మాతృభాషలోనూ అంతటి మాధుర్యం ఉంటుంది. తల్లిపై బిడ్డకు ఎంత యిష్టం ఉంటుందో మాతృభాషపై మనిషికి అంతటి ప్రేమ ఉండాలి. అవసరాల కోసమే ఎన్నో భాషలు ఉన్నాయి ప్రపంచంలో.కానీ శిశు పలికే తొలిపలుకు మాతృభాషలోనే అనేదితెలుసుకోవాల్సిన అవసరం, బాధ్యత ప్రతి ఒక్కరికి ఉంది. ❑

## బాదంతో భలే అందం !



అందంగా కనిపించాలని ఎవరికి ఉండదు? అందుకే రకరకాల క్రీములు ఉపయోగిస్తాం, అనేక గృహ చిట్కాలనూ పాటిస్తా. అందులో బాదంపప్పు మరీ మంచిదని తేలింది. ఇది అతి తక్కువ సమయంలోనే తళుక్కున మెరిసేలా చేస్తుంది. ఇంతకీ బాదంపప్పుతో సౌందర్య పోషణ ఎలాగంటారా.. పెద్ద కష్టమేం లేదు. ఇలా చేసి చూడండి..

- గుప్పెడు బాదం గింజల్ని మెత్తగా రుబ్బి కాస్త నిమ్మరసం, పావుకప్పు బొప్పాయి గుజ్జు, నాలుగు చెంచాల బ్రౌన్‌షుగర్ కలపండి. ఆ మిశ్రమాన్ని ఒంటికి పట్టించి నలుగు పెట్టండి. ఇలా పది నిమిషాలు చేశాక గోరువెచ్చటి నీళ్లతో స్నానం చేయండి. మృతకణాలు తొలగి, చర్మం మృదువుగా మారుతుంది.
- మసాజ్ చేయడం వల్ల వచ్చే మెరుపు అంతా ఇంతా కాదు. ముఖం, మెడ, చేతులకు బాదంనూనె రాసి మృదువుగా మర్దన చేయండి. ఇలా పావుగంటసేపు చేయగలిగితే చాలు.. రక్తప్రసరణ సక్రమంగా జరిగి ముఖానికి తేటదనం, తేజస్సు వస్తాయి.
- ముద్దగా నూరిన బాదం పేస్టులో కాసిన పాలు, చెంచా తేనె, చెంచా పెసరపిండి కలిపి పేస్ట్‌లా చేయండి. దాన్ని ఫేస్‌ప్యాక్‌లా వేసి ఆరాక చల్లటి నీళ్లతో కడిగేస్తే చర్మం తాజాగా మారుతుంది. ❑

## మహనీయుల వాక్కులు

**ఆధ్యాత్మికం**

శ్రీకృష్ణ పరమాత్మ అర్జుననకు గీతాజ్ఞానాన్ని బోధిస్తూ దానిని 'గుహ్యాతమం' అని 'రాజ విద్యారాజ గుహ్యం' అని పేర్కొంటారు. అంటే అందరి బోధన ఎంతో లోతైనదని, నిఘంటువులకు అందేది కాదని తెలుస్తుంది. పైకి కనపడే అర్థం ఒకటైతే మరొక్క అర్థం అందులో దాగి ఉంటుంది.

ఒకసారి రమణ మహర్షి వద్దకు ఒక వ్యక్తి వచ్చిన నమస్కరించి 'స్వామీ నేను మీ బోధవినుటకూ చాలా దూరం నుంచి వచ్చాను. దయచేసి నాకు ఆత్మ జ్ఞానాన్ని ప్రసాదించండి'. అని కోరాడటం. అప్పుడు మహర్షి ఆయనతో 'నాయనా! వచ్చిన త్రోవనే వెళ్ళు అన్నాడట. ఆ వ్యక్తి నిరాశతో పోతూ స్వామి వారి శిష్యునికి జరిగిన సంగతినంతా చెప్పాడట. అప్పుడు ఆ శిష్యుడు 'అయ్యా! మహర్షి నీకు గొప్ప ఉపదేశము చేశాడు. నీవు సచ్చిదానంత స్వరూపుడవు అవిద్యచే నీ స్వరూపమును వీడి చాలా దూరం వచ్చావు. దేహేంద్రియాదులు ఆత్మకాదని నిషేధించుచు వెను తిరిగి నీ స్వరూపమును నీవు గ్రహించవలెనన్నది మహర్షి మాటల సారాంశము' అని విశదీకరించ్చాడు.

తావోమతగురువు లావోట్జూ, తత్తవేత్త కన్‌ఫ్యూజియస్ ఇద్దరూ సమ కాలికులు లావోట్జూకు ఉండినది అనుభవంతో కూడిన జ్ఞానమైతే కన్‌ఫ్యూజియస్‌కు ఉండినది చింతనతో కల్గిన జ్ఞానం నది సమీపంలో ఒక గుహలో లావోట్జూ ఉండిన విషయం తెలిసి వెళ్ళి అతన్ని కలవాలని అనుకొన్నాడు కన్‌ఫ్యూజియస్. గుహలోకి వెళ్ళి నన్ను ఇప్పుడు ఏమి చేయమంటారు? అని ప్రశ్నించాడు. లోపలికి పో, చేతకాకపోతే బయటికి పో అని గద్దించాడు లావోట్జూ కన్‌ఫ్యూజియస్ అటు, ఇటు చూసి ఈ గుహయే చిన్నగది, ఇక లోపలికి పోవటమెలా అనుకొని బయటికి పారిపోయాడు. అంతర్ముఖుడివి కా అన్నది లావోట్జూ

- రాచమడుగు శ్రీనివాసులు

## ప్లాస్టిక్ రహిత సమాజం కోసం..

ప్రపంచం మొత్తం జపిస్తున్న ఆధునిక పర్యావరణ మంత్రం 'ప్లాస్టిక్ రహిత సమాజం' ఈ సూత్రాన్ని మూడు దశాబ్దాల క్రితమే ఆకళింపు చేసుకున్నారు శ్రీకాకుళం జిల్లా బెజ్జిపురం యూత్‌క్లబ్ సభ్యులు. గోగునార ఉత్పత్తులతో అద్భుతాలు చేస్తూ.. ఏడాదికి రూ.80 లక్షల వ్యాపారం చేస్తున్నారు. వేలమంది మహిళలకు శిక్షణ ఇచ్చిన ఈ సంస్థ ఎందరినో వ్యాపార వేత్తలుగా మలుస్తోంది.



బెజ్జిపురం యూత్‌క్లబ్ సభ్యులు.. ఒకప్పుడు వంటిల్లే ప్రపంచంగా బతికిన సాధారణ మహిళలు వీరంతా. కానీ ఇప్పుడో.. గోగునారతో అద్భుతాలు చేస్తున్న నిపుణులు. ఆ నైపుణ్యమే వారిని జాతీయస్థాయిలో నిలబెట్టింది. అదెలా అంటే.. శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం బెజ్జిపురంలో.. వ్యసాయ కుటుంబాలే ఎక్కువ. అతివృష్టి, అనావృష్టితో పంట చేతికి వస్తుందో, రాదో తెలియని పరిస్థితి, భవిష్యత్ తరాలకూ ఇలాంటి జీవితాలనే ఇవ్వాలా? అని మదన పడ్డారు అక్కడి మహిళలు. 'ఏం చేయాలి?' అని ఆలోచించినప్పుడు స్థానికంగా దొరికే గోగునార ఓ వరంలా కనిపించింది. వాటితో రకరకాల ఉత్పత్తులు చేసి అమ్మాలనుకున్నారు. 15 మంది మహిళలతో ఏర్పడ్డ ఈ బృందం త్వరలోనే మరో మందమందిని చేర్చుకొని 'గాయత్రి జ్యూట్ క్రాఫ్ట్' పేరుతో సంఘంగా ఏర్పడింది. అలా 1993లో మొదలైన వీరి ప్రయాణం మరింత మంది మహిళలని తోడు చేసుకొంటూ విస్తరించింది. గోగునార ఉత్పత్తుల తయారీలో మాస్టర్ ట్రెనీలుగా మారిన బృంద సభ్యులు వారు స్వయం ఉపాధి సాధించడమే కాక ఆసక్తి ఉన్నవారికీ నేర్పి ఉపాధి బాటపట్టించారు.



మొదట్లో సంప్రదాయ శైలి ఉయ్యాలలు, చేతిసంచులే చేసిన వీళ్లు ప్రస్తుతం ఆధునిక అవసరాలకు తగ్గట్టు ల్యాప్‌టాప్ బ్యాగులు, గృహోపకరణాలు, మ్యాట్‌లు లాంటి 80 రకాల వినూత్న ఉత్పత్తులను రూపొందిస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు.

**ఆరువేలమందికి శిక్షణ...** కేవలం బెజ్జిపురం మహిళలే కాదు ఎవరైనా ఇక్కడ శిక్షణ తీసుకోవచ్చు. అలా రాష్ట్రవ్యాప్తంగా 6500 మంది మహిళలకు శిక్షణ ఇచ్చారు. వారిలో 150 మంది వ్యాపారవేత్తలుగా స్థిరపడ్డారు. శ్రీకాకుళం, తూర్పుగోదావరిల్లో 769 మందికి హస్తకళలు, జ్యూట్ క్రాఫ్ట్, తోలు బొమ్మల తయారీని నేర్పించారు. 2 వేల మందికి గోగునార ఉత్పత్తుల్లో మాస్టర్ నైపుణ్యాలని అందించారు. బృంద సభ్యులంతా జాతీయ స్థాయి ఎగ్జిబిషన్లలో పాల్గొంటూ మన్ననలు పొందుతున్నారు. ఢిల్లీ, ముంబాయి, కోల్‌కతా, హైదరాబాద్, తమిళనాడు, విజయవాడ, విశాఖపట్నాలలో గోగునార ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. వీళ్లలో చాలామందిఇ సొంతంగా మార్టులు పెట్టి రాణిస్తున్నారు. కొత్తవారు కాస్త తీరిక దొరికతే చాలు యూత్‌క్లబ్‌కు వెళ్లి అక్కడ జ్యూట్‌బ్యాగుల తయారీలో శిక్షణ పొంది నెలకు రూ.8 నుంచి 10 వేల వరకు సంపాదిస్తున్నారు. నాబార్డు, డిఆర్‌డిఎ, కేంద్ర అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆర్థిక సాయంతో దేశవ్యాప్తంగా స్టాళ్లు ఏర్పాటు చేసి ఏడాదికి రూ.80 లక్షల టర్నోవర్‌ని సాధిస్తున్నారు. సభ్యుల లాభాలు పోను. కొంత క్లబ్ వసతులు మెరుగుపరచడానికి ఉపయోగిస్తున్నారు. ఇక్కడే పని నేర్చుకున్న ఆర్.శర్వాణి ప్రస్తుత ఛైర్‌పర్సన్, 'పిన్నింటి లక్ష్మి భర్త పదేళ్ల క్రితం చనిపోయాడు. ఇద్దరాడపిల్లలని ఈ నారపని చేసే పోషించింది. అందులో ఒక అమ్మాయి. ఇప్పుడు సచివాలయ ఉద్యోగి, అప్పల నరసమ్మకి ఇద్దరబ్బాయిలు, ఇద్దరూ ఇంజినీరింగ్ చదివారు. ఒకబ్బాయి స్టీల్ ప్లాంట్ ఉద్యోగి, పార్వతి భర్త చనిపోయాక ఈ వృత్తినే నమ్ముకుని ముగ్గురు పిల్లల్ని పోషించింది. ఇద్దరి పిల్లలకి ఉద్యోగాలు వచ్చాయి. ఇలా ఎంతోమంది తమ జీవితాలు మార్చుకున్నారు. ప్లాస్టిక్‌పై నిషేధం అమలవుతున్నప్పట్నుంచీ మా ఉత్పత్తులకు గిరాకీ పెరుగుతోంది. జనపనార సంచులు, బొమ్మలకు గిరాకీ పెరుగుతుంద'ని అంటున్నారు శర్వాణి. ❑

## ఎగ్ చపాతీ



**కావలసినవి :** గోధుమపిండి-ఒకటిన్నక కప్పులు, (ఓ అరగంట ముందు గోరువెచ్చటి నీళ్లు, ఉప్పు వేసుకుని బాగా కలిపిపెట్టు కోవాలి) గుడ్డు-4 లేదా 5, ఉల్లిపాయ ముక్కలు-1 టేబుల్ స్పూన్ (చిన్నగా కట్ చేసుకోవాలి). 3. పచ్చిమిర్చి ముక్కలు - అర టీస్పూన్ (చిన్నగా కట్‌చేసుకోవాలి) ఉప్పు-తగినంత, పసుపు-చిటికెడు, కారం - 1 టీస్పూన్, చిక్కటిపాలు - 1 టేబుల్ స్పూన్

**ఎగ్ చపాతి తయారీ విధానం :....** ముందుగా గుడ్లు, ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు, కారం, ఉప్పు, పసుపు, పాలు పోసుకుని బాగా కలిపి పెట్టుకోవాలి. తర్వాత చపాతీలు చేసి పెట్టుకోవాలి. అనంతరం రెండు స్టవ్‌లు ఆన్‌చేసుకుని, రెండింటిపైన రెండు పెనాలు పెట్టుకుని, ఒకవైపు చపాతీ కాలుస్తూ.. మరోవైపు అమ్లెట్ వేసుకోవాలి. ఇరువైపులా దొరగా కాలిన చపాతిని ఒకవైపు కాలని ఆమ్లెట్‌పై వేసుకుని రెండు అతుక్కున్నాక అటు, ఇటు తిప్పి.. సర్వ్ చేసుకోవాలి.

**చెలి చిట్కా**

దుస్తులపై కుంకుమ మరకలు పడితే.. ఆ ప్రాంతాన్ని ముందుగా చల్లని నీటితో తడ పండి. తర్వాత మొక్కజొన్న పిండితో రుద్ది కాసేపయ్యాక ఉతికేయండి.

## పిల్లల పెంపకం ఒక కళ

సంతోషకరమైన బాల్యం బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుంది. క్రమశిక్షణ తోడైతే జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలబెడుతుంది. అయితే మాంటిస్సోరీ విధానాన్నీ ప్రయత్నించేయమంటున్నారు నిపుణులు. పిల్లలను కొత్త విషయాలను అన్వేషిస్తూ నేర్చుకునేలా ప్రోత్సహించడమే ఈ పద్ధతి ప్రత్యేకత. ఇంతకీ ఇదేంటో తెలుసుకుందాం.

**తప్పులు చేయనివ్వాలి...** పిల్లలన్నాక తప్పులు చేయడం సహజమే! నేర్చుకునేప్పుడు ఇంకా ఎక్కువగా దొర్లుతాయి. అంతమాత్రాన వాళ్లను శిక్షించొద్దు. తప్పులు చేయటానికి, తద్వారా నేర్చుకోవడానికి వారికి అవకాశమివ్వాలి. పిల్లలు ఎవరికి వారే ప్రత్యేకం. వాళ్ల ఎదుగుదలలో అవసరమైన సాయం అందించడమే మన బాధ్యత.



**మనమూ గౌరవించాలి...** పిల్లలు.. వాళ్లకి గౌరవమేంటి అనుకోవద్దు. వాళ్లనీ గౌరవించాలి. ఉదాహరణకు వాళ్లకి సంబంధించిన కొన్ని విషయాల్లో నిర్ణయాలు తీసుకుంటే కొప్పడొద్దు. చేయనివ్వండి. ఇక్కడ మనం అనుసరించాల్సిందల్లా ఇతరులకు ఇబ్బంది కలగనివ్వక పోతే చాలన్న సూత్రమే. కాబట్టి, కనీసం చిన్న చిన్న అంశాల్లోనైనా ఆ సౌలభ్యాన్ని వాళ్లకి ఇవ్వండి.

**తల్లిదండ్రులే ఆదర్శం...** బాల్యంలో పిల్లల మెదడు వేగంగా అభివృద్ధి చెందుతుంది. ఆ సమయంలో వాళ్లు ఎదుర్కొన్న పరిస్థితులు, అనుభవాలు వారి వ్యక్తిత్వ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తాయి. పిల్లలు నేర్చుకునేదేమో మనల్ని.. అంటే తల్లిదండ్రులను చూసే. కాబట్టి వాళ్ల ఎదుట మీ ప్రవర్తన ఎలా ఉందో గమనించుకుంటూ ఉండాలి.

**తర్కంతో కూడిన క్రమశిక్షణ...** పిల్లల తప్పుచేసినప్పుడు దండించేస్తాం. బదులుగా సమస్య పరిష్కార మార్గాలు అన్వేషించేలా ప్రోత్సహించండి. స్వేచ్ఛగా ఆలోచించినప్పుడే తప్పొప్పులు గ్రహించగలుగుతారు. గుడ్డిగా ఎవరినీ అనుసరించరు.

**భావోద్వేగాల్లో...** పిల్లల మనసు మరీ సుకుమారం. పరిస్థితులకు వెంటనే ప్రతిస్పందిస్తారు. అలాంటి సమయాల్లోనే మనం వారికి స్థితప్రజ్ఞతను అలవరచు కునేలా చేయాలి. భావో ద్వేగాలు నియంత్రించుకునే నైపుణ్యాలు పెంపొందించాలి. అందుకు అవసరమైన సానుకూల వాతావరణాన్ని మనమే కల్పించాలి. ❑

## నిద్ర పట్టడం లేదా?




మెనోపాజ్‌లో చాలామంది సమస్య.. నిద్ర పట్టకపోవడం ! ఆఫీసు, పిల్లల పెంపకం, సకాలంలో పనులు పూర్తవవేమోనన్న కంగారు వెరసి.. ముప్పైల్లోనూ కునుకు దూరమవుతోందనే వారెందరో? దీనికి పరిష్కారమేంటంటే హిప్నాటిజం అంటున్నారు నిపుణులు.. అదీ మీకు మీరే ప్రయత్నించాలంటున్నారు. అదెలాగంటే..

- విశ్రాంతినిచ్చే భంగిమలో పడుకోండి. ఒళ్లంతా సేదతీరుతున్నట్లుగా భావించాలి. ఆపై పూర్తిగా శ్వాస మీద దృష్టి నిలపాలి. శ్వాసప్రక్రియ విషయంలో 4-7-8 విధానాన్ని అనుసరించాలి. అంటే నాలుగు సెకన్ల పాటు దీర్ఘశ్వాస తీసుకొని ఏడు సెకన్లపాటు నిలిపి ఉంచాలి. ఆపై ఎనిమిది సెకన్లపాటు నెమ్మదిగా శ్వాస వదలాలి. ఇలా నాలుగైదుసార్లు చేయాలి.
- పచ్చదనంతో నిండిన ప్రకృతి ఒడిలోకి వెళుతున్నట్లుగానో, ప్రశాంతమైన సముద్రతీరానికో పర్వతాలున్న ప్రదేశానికో.. వెళుతున్నట్టుగా ఊహించుకోవాలి. బయట ఏ శబ్దాలనీ మీ దరికి రానివ్వొద్దు.
- 20-30 నిమిషాల్లో శరీరం కలలాంటి స్థితిలోకి వెళుతుంది. ఇప్పుడు మీకు మీరు ఏదైనా మెసేజ్.. ఉదాహరణకు 'నేను గాఢనిద్రలోకి జారుకుంటున్నా,' నేను ప్రశాంతంగా నిద్రపోతా' లాంటివిపదే పదే చెప్పుకోండి, మనసులో అది బలంగా నాటుకుపోతుంది.
- ఆపై కళ్లు తెరిచి పొట్టలోపలికి పోయేంతగా దీర్ఘశ్వాస తీసుకొని వదలాలి. మీకు మీరే ఈ ప్రక్రియంతా పూర్తిచేసుకున్నదుకు కృతజ్ఞతలు చెప్పుకోవాలి. కళ్లు తెరిచి గది మొత్తానీ ్న చూడండి. మళ్లీ కళ్లు మూసుకొని తెరవండి. ఆపై కళ్లు మూసుకొని నిద్రకు ప్రయత్నిస్తే సరి. నిద్ర సమస్యలున్నవారు దీనిని సరిగా తరచూ ప్రయత్నిస్తే.. రాబోయే రోజుల్లో మంచి నిద్ర దరిచేరడం ఖాయం. ❑

## వీటితోనే ఇంటిని శుభ్రం ..

కిచెన్ ప్లాట్‌ఫామ్, ఫ్లోరింగ్, గృహోపకరణాలు.. ఇలా ఇంటిని, ఆయా వస్తువుల్ని శుభ్రం చేయడానికి మార్కెట్లో దొరికే విభిన్న క్లీనింగ్ ఉత్పత్తుల్ని కొనుగోలు చేయడం మనకు అలవాటే! ఇందుకు బ్రాండ్ పేరుతో బోలెండంత డబ్బు ఖర్చు పెట్టే వారూ లేకపోలేదు. అయితే వంటింట్లోనే సహజసిద్ధమైన క్లీనర్లుండగా బయటి వాటితో పనేముందంటున్నారు నిపుణులు. ఇంట్లో లభించే కొన్ని పదార్థాలనే ఇంటిని శుభ్రం చేయడానికీ ఉపయోగించచ్చుంటున్నారు. ఇంతకీ, ఏంటవి? రండి.. తెలుసుకుందాం.




- కిచెన్ సింక్, ప్లాట్‌ఫామ్, కత్తులు, చాపింగ్ బోర్డు.. వంటి వాటిపై నిరంతరం తేమ ఉండడం వల్ల ఒక్కోసారి నీచు వాసన వస్తుంటాయి. అలాంటప్పుడు నిమ్మచెక్కతో వాటిని రుద్దితే అవి శుభ్రపడతాయి. చక్కటి సువాసనా వెదజల్లుతాయి. అలాగే ఇత్తడిని మెరిపించడంలో దీనిలోని ఆమ్ల గుణాలు సహకరిస్తాయి.
- వెనిగర్, నీటిని సమపాళ్లలో తీసుకొని స్ప్రే బాటిల్‌లో నింపుకోవాలి. శుభ్రం చేయాలనుకున్న వస్తువులపై ఈ మిశ్రమాన్ని స్ప్రే చేసి పొడిగుడ్డతో తుడిచేస్తే సరిపోతుంది.



- ఇక కుళాయి, షవర్‌హెడ్.. వంటివి మూసుకుపోయినప్పుడు.. వెనిగర్‌ను నేరుగా వాటి ఓపెనింగ్ దగ్గర స్ప్రే చేసి కాసేపు అలా వదిలేస్తే ప్రయాజనం ఉంటుంది.
- బేకింగ్ సోడా, నీళ్లు కలిపి పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. దీన్ని జిడ్డుగా ఉన్న ప్రదేశాల్లో, దుస్తులపై పడిన గ్రీజు మరకలపై అప్లై చేసుకొని కాసేపటి తర్వాత శుభ్రం చేసుకోవాలి. తద్వారా వాటి జిడ్డుదనం తొలగిపోవడమే కాదు.. దుర్వాసనలూ మాయమవుతాయి.




- కొన్ని పాత్రలు మాడిపోయినప్పుడు వాటిని ఎంత తోమినా ఆ మరకలు తొలగిపోవు. అలాంట ప్పుడు కాఫీ పొడిని వాటిపై చల్లి.. కాసేపటి తర్వాత సాధారణంగా తోమితే ఫలితం ఉంటుంది.
- అల్లం, వెల్లుల్లి, ఉల్లిపాయ.. వంటివి కట్ చేసినప్పుడు చేతుల నుంచి అదో రకమైన వాసన వస్తుంది. అలాంటప్పుడు కాస్త కాఫీ పొడి రుద్దుకుంటే ఫలితం ఉంటుంది.
- పాత్రలు మాడిపోయినా, వాటిపై జిడ్డు మరకలైనా.. ఒకట్రెండు టీబ్యాగ్స్ నానబెట్టిన నీటిలో వాటిని వేసి రాత్రంతా అలాగే ఉంచాలి. మరుసటి రోజు తోమితే అవి శుభ్రపడతాయి.
- గాలి తగలడం వల్ల కొన్నాళ్లకు రాగి వస్తువులు నల్లగా మారతాయి. అక్కడక్కడా మరకలు పడినట్లుగా తయారవుతాయి. ఇలాంటప్పుడు కొద్దిగా టొమాటో కెచప్‌ను ఒక టిష్యూ పేపర్‌పై వేసి దాంతో ఆయా వస్తువులపై రుద్ది.. ఆపై సాధారణ నీటితో శుభ్రం చేయాలి.



- బేకింగ్ సోడాను వేడి నీళ్లలో కలిపి మిశ్రమంగా తయారుచేసుకోవాలి. దీన్ని కిచెన క్యాబినెట్స్, ప్లాట్‌ఫామ్.. వంటివి శుభ్రం చేయడానికి ఉపయోగించచ్చు. ❑




# ఐపిఎల్ ఇన్‌క్రెడిబుల్ అవార్డులు!

## ఉత్తమ కెప్టెన్ రోహిత్‌శర్మ
## ఉత్తమ బ్యాటర్ కింగ్‌కోహ్లీ

**న్యూఢిల్లీ:** తొలి ఐపిఎల్ వేలం 2008 ఫిబ్రవరి 20న జరిగి 15 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా స్టార్‌స్పోర్ట్స్ ఇఎస్‌పిఎస్ క్రిక్ ఇన్ఫో భాగస్వామ్యంలో ఐపిఎల్ ఇన్‌క్రెడిబుల్ అవార్డులను ప్రకటించింది.మొత్తం ఆరువిభాగాల్లో విజేతలను ప్రకటించిన స్టార్‌స్పోర్ట్స్ క్రిక్ ఇన్ఫో ఐపిఎల్‌చరిత్రలో ఉత్తమ కెప్టెన్‌గా ముంబయి ఇండియన్స్ కెప్టెన్ రోహిత్‌వర్మను ప్రకటించింది. 2013:22 మధ్యలో ముంబై ఇండియన్స్‌ను ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిపినందున ఆతడిని ఈప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపికచేసారు. కెప్టెన్‌గా రోహిత్ 143 మ్యాచ్‌ల్లో 79సార్లు ముంబయి ఇండయన్స్‌ను విజేతగా నిలిపాడు. ఈ విభాగంలో గౌతమ్, గంభీర్, ఎంఎస్‌ధోని, లేట్‌షన్ర్‌వార్న్ నామినేట్ అయినా హిట్‌మ్యాన్‌నే అవార్డు వరించింది. ఉత్తమ బ్యాటర్ కేటగిరిలో ఎబి డివిలియర్స్, క్రిస్‌గేల్, డేవిడ్ వార్నర్, సురేశ్‌రైనా నామినేట్‌కాగా ఎబిడిని అవార్డువరించింది. మిస్టర్ 360 డిగ్రీస్‌ప్లేయర్ 2008:21 మధ్యకాలంలో 184 మ్యాచ్‌ల్లో మూడు సెంచరీలు 40 అర్ధశతకాలు సాయంతో 39.71సగటున 5162 పరుగులుచేసాడు. ఎబిడి 2016 సీజన్‌లో ఆర్సీబి తరపున 168.97 స్ట్రైకరేట్‌తో 687 పరుగులు చేసాడు.

ఉత్తమ బ్యాటింగ్ కేటగిరిలో విరాట్‌కోహ్లీ, క్రిస్‌గేల్, డేవిడ్‌వార్నర్, జోస్‌బట్లర్‌పోటీపడగా కోహ్లీ విజేతగా నిలిచాడు. 2016 సీజన్‌లో ఆర్సీబి తరపున 152.03 స్ట్రైకరేట్‌తో 973 పరుగులుచేసాడు ఉత్తమప్రభావవంతమైన క్రికెటర్‌కేటగిరీలో సునీల్ నరైన్ ఆండ్రీ రస్సెల్,షేన్ వాట్సన్, రషీద్‌ఖాన్‌లు నామినేట్‌కాగా ఆండ్రీ రస్సెల్‌ను అవార్డు వరించింది. ఉత్తమ బౌలర్‌కేటగిరిలో రషీద్‌ఖాన్, జస్ప్రీత్‌బుమ్రా, సునీల్ నరైన్; యుజ్వేంద్రచాహల్‌లు నామినేట్‌కాగా బుమ్రా విజేతగా నిలిచాడు. ఇక ఐపిఎల్ సీజన్‌లో ఉత్తమప్రదర్శన కేటగిరతలో సునీల్‌నరైన్ 2012లోను, రషీద్‌ఖాన్ 2018లోను, జోఫ్రా ఆర్చర్ 2020లోను, యుజ్వేంద్రచాహల్ 2022లోను నామినేట్‌కాగా చాహల్‌ను ఈ అవార్డువరించింది.

# శుభ్‌మన్ ఇన్.. రాహుల్ ఔట్!


## కెఎస్ భరత్ డౌట్! ఆసీస్‌తో మూడో టెస్ట్ ఆడే భారత జట్టు



**హైదరాబాద్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియా మరో రసవత్తరపోరుకు సిద్ధమవుతోంది. వరుసగా రెండు టెస్టుల్లో గెలిచి 2,0తో ఆధిక్యంలో నిలిచిన టీమిండియా డబ్ల్యూటిసి ఫైనల్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. మార్చి 1న ఇండోర్ వేదికగా ప్రారంభమయ్యే మూడో టెస్ట్‌లోనూ గెలిచి ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకోవాలనుకుంటుంది. మరోవైపు భారత్ చేతిలో ఘోర పరాజయాలు చూసిన ఆసీస్ విజయం కోసం తండ్లాడుతోంది. భారత స్పిన్‌ను సమర్ధవంగా ఎదుర్కొనడంపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. రెండు టెస్ట్‌ల్లో జరిగిన తప్పులపై రివ్యూ చేస్తున్న ఆసీస్ మేనేజ్‌మెంట్ ఇండోర్‌లో ఇండియాకు షాకివ్వాలనుకుంటోంది.

# మూడో టెస్టులో రాహుల్‌కు నో ఛాన్స్

## తేల్చేసిన మాజీ లెజెండ్!



**ముంబయి:** ఆసీస్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో కెఎల్ రాహుల్ పేలవ ఫామ్ కొనసాగుతోంది. అతని బ్యాటింగ్ చూసిన వాళ్లంతా విమర్శలు చేస్తున్నారు. అతన్ని జట్టులో నుంచి తొలగించి ఫామ్‌లో ఉన్న శుభ్‌మన్ గిల్‌కు అవకాశం ఇవ్వాలని అంటున్నారు. అయితే రాహుల్ ఈ జట్టులో వైస్ కెప్టెన్ కావడంతో అతన్ని తొలగించడం అసాధ్యంగా కనిపించింది. ఇప్పుడు సెలెక్టర్లు కూడా చివరి రెండు టెస్టులకు ప్రకటించిన జట్టులో అతన్ని వైస్ కెప్టెన్ బాధ్యతల నుంచి తప్పించారు. దీంతో ఈ చర్చ మరింత జోరుగా కొనసాగుతోంది. కెఎల్ రాహుల్ విషయంపై టీమిండియా మాజీ లెజెండ్ హర్భజన్‌సింగ్ తన అభిప్రాయం వెల్లడించారు. ఆసీస్‌తో జరిగే మూడో వన్డేలో రాహుల్ దాదాపుగా ఆడడని తేల్చేశాడు. ఇప్పుడు అతను వైస్ కెప్టెన్ కూడా కాదు కదా. జట్టు ప్రకటన సమయంలో రాహుల్‌ను వైస్‌కెప్టెన్‌గా ప్రకటించలేదు. దీనికి కారణం నాకు కనిపిస్తోంది ఒకటే తర్వాతి మ్యాచ్‌లో గిల్‌ను ఆడించడానికి. వన్డేలు, టీ20లు అన్నింట్లో గిల్ తన ఫామ్ చూపించుకున్నాడు. తన సత్తాతో గిల్ ఇప్పుడు సూపర్ హీరో అయిపోయాడు. అందుకైనా అతనికి అవకాశం ఇస్తారని నేను అనుకుంటున్నా అని భజ్జీ తేల్చేశాడు. ఇక రాహుల్ విషయానికొస్తే ఢిల్లీలో రెండో ఇన్నింగ్స్‌లో అతను అవుటైన తీరు చూస్తుంటే కాలం కూడా అతనికి అనుకూలంగా లేదని స్పష్టం అవుతోందని భజ్జీ చెప్పాడు. రాహుల్ మంచి క్వాలిటీ ఆటగాడని, ఒక గొప్ప ఆటగాడని ఒప్పుకున్న భజ్జీ కానీ రాహుల్ గణాంకాలు ఇంకా మెరుగ్గా ఉంటే బాగుండేదన్నాడు. అలాగే రాహుల్ కొంత కాలం అంతర్జాతీయ మ్యాచులకు దూరంగా ఉండాలని, దేశవాళీలు ఆడి తన ఆటకు మెరుగులు దిద్దుకోవాలని భజ్జీ సూచించాడు. అదే సమయంలో రాహుల్ చాల సత్తా ఉన్న ఆటగాడని, ప్రపంచ క్రికెట్‌లోని టాప్ బ్యాటర్లలో ఒకడని కొనియాడారు. అయితే ప్రస్తుతం అతనికి కొంత సమయం కావాలని చెప్పాడు. ఒక్క భారత్‌లోనే కాదు ప్రపంచంలోనే బెస్ట్ బ్యాటర్లలో రాహుల్ ఒకడని నేను నమ్ముతా. అందుకే చెప్తున్నా రాహుల్ అంతర్జాతీయ క్రికెట్ నుంచి బ్రేక్ తీసుకుని దేశవాళీలు ఆడితే మంచిది. ఆ మ్యాచుల్లో రాణించి మళ్లీ కాన్ఫిడెన్స్ పొందిన తర్వాత అతన్ని మళ్లీ తీసుకోవాలి. అతనో క్వాలిటీ ప్లేయర్ అనే విషయంలో ఎలాంటి సందేహం లేదు అని భజ్జీ తేల్చేశాడు.



# సిరీస్‌మధ్యలోనే స్వదేశానికి ఆసీస్‌కెప్టెన్

**న్యూఢిల్లీ:** భారత పర్యటనలో ఉన్న ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ అత్యవసరంగా స్వదేశానికి బయలుదేరి వెళ్లాడు. కుటుంబసభ్యుల అనారోగ్యం కారణంగానే కమిన్స్ స్వదేశానికి వెళ్లినట్లు తెలుస్తోంది. ఆదివారమే సిడ్నీ బయలుదేరి వెళ్లిన కమిన్స్ మూడోటెస్టు ప్రారంభంలోగా భారత్ వచ్చే అవకాశం ఉంది.సిడ్నీలో ఉన్నప్పటికీ కమిన్స్ ఆటగాల్లతో టచ్‌లో ఉంటాడని, ఇండో టెస్టుకోసం ప్లానింగ్‌లోనూ భాగంగా ఉంటాడని ఆసీస్‌కోచ్‌మెక్ డొనాల్డ్ తెలిపాడు. మరోవైపు పేసర్ జోష్ హేజిల్‌వుడ్ గాయంకారణంగా భారతపర్యటనకు దూరం అయ్యాడు. హేజిల్‌వుడ్ కూడా రీహాబిలిటేషన్‌కోసం ఆస్ట్రేలియాకు తిరిగి వెళ్లాడని ఆ జట్టుకోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ తెలిపాడు. హేజిల్‌వుడ్ ఇటీవల శిక్షణ సెషన్‌లో పాల్గొన్నా తొలిరెండు టెస్టుల్లో ఆడలేదు. ఆల్‌రౌండర్ కామెరాన్‌గ్రీన్, మిచెల్‌స్టార్క్ ఆస్ట్రేలియా జట్టులోచేరే అవకాశం ఉంది. మూడో టెస్టునాటిక ఇగ్రీన్ నూరుశాతం ఫిట్‌నెస్ సాధిస్తాడని కోచ్‌తెలిపాడు. గ్రీన్,స్టార్క్ ఇద్దరి వేలికీ గాయాలైన సంగతి తెలిసిందే. ఒక వేళ కమిన్స్ మూడో టెస్టు ప్రారంభంలోగా భారత్ తిరిగి రాకపోతే వైస్‌కెప్టెన్ స్టీవ్‌స్మిత్ జట్టును నడిపే ఛాన్స్ ఉంది. కమిన్స్ కెప్టెన్సీ చేపట్టాక అందుబాటులోలేని రెండు సందర్భాల్లో స్మిత్ జట్టుకు నాయకత్వం వహించాడు. భారత్ ఆస్ట్రేలియా మధ్య మూడో టెస్టు ఇండోర్ వేదికగా మార్చి ఒకటిన ప్రారంభం అవుతుంది.

# రొనాల్డో సీక్రెట్స్ బయటపెట్టిన జోస్ బ్లీసా



**న్యూఢిల్లీ:** పోర్చుగల్ ఫుట్‌బాల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డోకు అభిమాన గణం ఎక్కువే. ఆరడుగుల అందగాడు ఏం తింటాడు, ఫిట్‌నెస్ ఎలా మెయింటెన్ చేస్తున్నడన్న సీక్రెట్స్ తెలుసుకోవాలని అతన్ని ప్రేమించే అభిమానులకు కుతూహాలం ఉండటం సహజం. అంతేకాదు మ్యాచ్‌లో కనిపించిన ప్రతిసారి రొనాల్డో చేతులకు రెండు రింగులు కనిపిస్తాయి. అందులో ఒకటి ఫిట్‌నెస్ రింగ్ అయితే మరొకటి బ్రేస్‌లెట్. బ్రేస్‌లెట్ అనేది తన పర్సనల్ కాబట్టి దాని గురించి మాట్లాడుకోనవసరంలేదు. కానీ రొనాల్డో ఫుట్ సీక్రెట్ ఏంటి, ఫిట్‌నెస్ రింగ్ ఎందుకు ధరించాడనే దానిని ఒక వ్యక్తి బట్టబయలు చేశాడు. ఆ వ్యక్తి ఎవరో కాదు ప్రస్తుతం రొనాల్డో ప్రాతినిథ్యం వహిస్తున్న అల్ నసర్ క్లబ్ న్యూట్రిషనిస్ట్ జోస్ బ్లీసా. ఒక ఇంటర్వ్యూలో రొనాల్డో ఫుట్ సీక్రెట్స్‌తో పాటు అతని ఫిట్‌నెస్ రింగ్ రహస్యాన్ని పంచుకున్నాడు. రొనాల్డో తన ఫుడ్‌లో కొవ్వు తక్కువగా ఉండే పదార్థాలకు ఎక్కువ చోటిస్తాడు. అతను పాటించే స్ట్రిక్ట్ డైట్ ఫిట్‌గా ఉంచేందుకు దోహదపడుతుంది. తినే ఆహారాన్ని బట్టి ఆ రోజు ఎన్ని కేలరీలు కరిగించాలనేది రొనాల్డో ముందుగానే నిర్ణయించుకుంటాడు. అందుకు తగ్గట్టుగానే తనను తాను ప్రిపేర్ చేసుకుంటాడు. ప్రస్తుతం రొనాల్డో ప్రాతినిధ్యం వహిస్తున్న అల్ నసర్ క్లబ్‌లోని ఆటగాళ్లంతా రొనాల్డో కఠినమైన డైట్‌ను ఫాలో అవుతున్నారు. దీనివల్ల ఆటగాళ్లలో 90 శాతం మార్పు కనిపిస్తోంది. కొవ్వు తక్కువున్న పదార్థాలను తీసుకుంటూ ఆటగాళ్లు గంటల తరబడి ఎక్సర్‌సైజులు చేస్తూ తమ ఫిట్‌నెస్‌ను రోజురోజుకు మరింత మెరుగుపరుచుకుంటున్నారు. ఇక రొనాల్డో చేతులకు రెండు రింగులు ఉంటాయి. ఒకటి బ్రేస్‌లెట్, మరొకటి ఫిట్‌నెస్ రింగ్. ఈ ఫిట్‌నెస్ రింగ్ రొనాల్డో ఎంతసేపు నిద్రపోతున్నాడు. ఎంతసేపు ఫిజికల్ యాక్టివిటీస్‌లో చురుగ్గా ఉన్నాడనేది లెక్కిస్తుంది. అతను పడుకున్నా, కదలికలు ఉన్నా ఫిట్‌నెస్ రింగ్ పని చేస్తూనే ఉంటుంది. అంతేకాదు హార్ట్‌బీట్‌తోపాటు శ్వాసరేటును, శరీర ఉష్ణోగ్రతను, కదలికలను గుర్తించడానికి ఉపయోగపడుతుంది. ఇక బ్రేస్‌లెట్ అతని పర్సనల్ విషయం. దాని గురించి ఆరా తీయలేదు. ఇక రొనాల్డో గతేడాది డిసెంబర్‌లో జరిగిన ఫిఫా వరల్డ్‌కప్‌లో పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. పోర్చుగల్ జట్టును విజేతగా నిలపడంలో విఫలమైన రొనాల్డో కేవలం ఒకే ఒక్క గోల్ కొట్టి దారుణ ప్రదర్శన చేశాడు. అటుపై మాంచెస్టర్ యునైటెడ్ క్లబ్‌తో జరిగిన వివాదం తెగదెంపులకు దారి తీసింది. అయితే రొనాల్డో క్రేజ్ మాత్రం ఏం తగ్గలేదు. అల్‌నసర్ ఫుట్‌బాల్ క్లబ్‌తో రొనాల్డో రెండేళ్ల కాలానికి భారీ ఒప్పందం చేసుకున్నాడు.

# భారత్‌లో మెరుగైన మొబైల్ స్పీడ్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** దేశంలో 5జి సేవలు విస్తృతం కావడంతో మొబైల్ స్పీడ్‌లో భారత్ మెరుగుపడింది. ప్రపంచవ్యాప్తంగా సగటు మొబైల్ వేగంలో మన దేశం జనవరిలో 10 స్థానాలు ఎగబాకింది. డిసెంబర్‌లో 79వ స్థానంలో ఉన్న భారత్ జనవరిలో 69వ స్థానానికి చేరుకున్నట్లు ఊక్లా నివేదిక పేర్కొంది. ఫిక్స్‌డ్ బ్రాడ్‌బ్యాండ్ స్పీడ్ లోనూ భారత్ తన ర్యాంకింగ్‌ను మెరుగుపరుచుకుంది. డిసెంబర్‌లో 81వ స్థానంలో ఉండగా, జనవరిలో 79వ స్థానానికి చేరుకుందని నెట్‌వర్క్ ఇంటెలిజెన్స్, కనెక్టివిటీ ఇన్‌సైట్స్ ప్రొవైడర్ ఊక్లా నివేదించింది. ఫిక్స్‌డ్ మొబైల్ స్పీడ్ సగటు డిసెంబర్‌లో 49.14 ఎంబిపిఎస్ ఉండగా జనవరిలో 50.02 ఎంబిపిఎస్‌కి స్వల్పంగా పెరిగింది. కాగా ఓవరాల్ మొబైల్ స్పీడ్ సగటులో భారత్ నవంబర్‌లో 105వ స్థానంలో ఉండేది. ఈ ఓవరాల్ మొబైల్ స్పీడ్ సగటు గత డిసెంబర్‌లో 25.29 ఎంబిపిఎస్ ఉండగా, జనవరిలో 29.85 ఎంబిపిఎస్‌కు మెరుగుపడింది. జనవరి స్పీడ్‌టెస్ట్ గ్లోబల్ ఇండెక్స్ ప్రకారం, ప్రపంచ ఓవరాల్ సగటు మొబైల్ స్పీడ్ చార్ట్‌లో యుఎఇ అగ్రస్థానంలో ఉంది. ఇదే సమయంలో పపువా న్యూగినియా ర్యాంకు ఏకంగా 24 స్థానాలు మెరుగుపడడం విశేషం. ఇక ఫిక్స్‌డ్ మొబైల్ స్పీడ్ సగటులో సింగపూర్ మొదటిస్థానంలో ఉండగా సైప్రస్ 20 స్థానాలను మెరుగుపరుచుకుంది.

# అదానీకి రుణాలు కొనసాగుతాయి: బిఒబి చీఫ్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** హిండెన్‌బెర్గ్ రీసెర్చ్ సంస్థ నివేదిక అనంతరం అదానీ గ్రూప్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టిన ఇన్వెస్టర్లకు గట్టి షాక్ తగిలింది. స్టాక్ మార్కెట్లలో ఆ గ్రూప్ షేర్లు పేకమేడల్లా కుప్పకూలాయి. ఇప్పటికే స్టాక్ మార్కెట్లో ఆ కంపెనీల షేర్లు ఒడుదుడుకులకు లోనవుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో అదానీ గ్రూపునకు రుణాలు ఇచ్చిన బ్యాంకుల గురించీ చర్చ జరిగింది ఏయే బ్యాంకు ఆ గ్రూప్‌నకు ఎంత రుణం ఇచ్చిందీ బయటపెట్టాయి. ఈ నేపథ్యంలో అదానీ గ్రూప్‌నకు రుణాలు కొనసాగుతాయంటూ బ్యాంకు ఆఫ్ బరోడా చీఫ్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వ రంగానికి చెందిన బ్యాంకు ఆఫ్ బరోడా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజర్ డైరెక్టర్ సంజీవ్ చద్దా అదానీ గ్రూప్‌నకు రుణాలు ఇచ్చే అంశంపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. పూచీకత్తు ప్రమాణాలు సక్రమంగా పాటిస్తే రుణాలు ఇచ్చేందుకు అభ్యంతరం లేదని తెలిపారు. అదానీ గ్రూప్ షేర్లలో ఒడుదుడుకులను తాను పట్టించుకోనని పేర్కొన్నారు. అదానీ గ్రూప్‌నకు ఎంత రుణం ఇచ్చిందీ మాత్రం వెల్లడించలేదు. ముంబైలోని అతిపెద్ద మురికివాడ అయిన ధారావి పునరుద్ధరణ ప్రాజెక్ట్‌ను అదానీ గ్రూప్ దక్కించుకున్న విషయం విదితమే. రూ.5వేల కోట్లకు ఈ ప్రాజెక్ట్‌ను అదానీ గ్రూప్ దక్కించుకుంది. ఈ ప్రాజెక్టు కోసం అదానీ గ్రూప్‌నకు బ్యాంకు ఆఫ్ బరోడా రుణం ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తోందని చద్దా తెలిపారు. కొన్ని పరిమితులకు లోబడే రుణాలు మంజూరు చేస్తామని చెప్పారు. హిండెన్‌బెర్గ్ షాక్‌తో ఇప్పటికే 500 మిలియన్ డాలర్ల రుణాన్ని రీఫైనాన్స్ చేయడానికి అదానీ గ్రూప్ సిద్ధమైన వేళ చద్దా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అయితే ప్రపంచ కుబేరుల్లో టాప్-3కి చేరిన గౌతమ్ అదానీ సంపద భారీగా క్షీణించింది. ఓ నెల క్రితం 120 బిలియన్ డాలర్లతో మూడో స్థానంలో ఉన్న అదానీ సంపద విలువ ఇప్పుడు 50 బిలియన్ డాలర్ల దిగువకు చేరింది. దీంతో ఈ సూచీలో 25వ స్థానానికి చేరారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ 83.6 బిలియన్ డాలర్ల సంపదతో 11వ స్థానంలో కొనసాగుతున్నారు.

# వైశ్యాబ్యాంకు వడ్డీరేట్లు పెంపు



**ముంబై, ఫిబ్రవరి 20:** ప్రైవేట్ రంగ కరూర్ వైశ్యా బ్యాంకు (కెవిబి) తన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను పెంచుతున్నట్లు ప్రకటించింది. రూ.2 కోట్ల కంటే తక్కువ మొత్తం డిపాజిట్లపై వడ్డీని పెంచామని, సవరించిన రేట్లు సోమవారం నుంచి అమల్లోకి వచ్చాయని తెలిపింది. కెవిబి అధికారిక వెబ్‌సైట్ వివరాల ప్రకారం, సాధారణ ఖాతాదారులకు 7 రోజుల నుంచి 6యేళ్ల కాల వ్యవధి కలిగిన డిపాజట్లపై వడ్డీ 4 శాతం నుంచి 6.25 శాతం వరకు లభిస్తుంది. కొన్ని ఎంపిక చేసిన కాలవ్యవధులపై గరిష్టంగా 7.50 శాతం వడ్డీని బ్యాంకు ఇస్తుంది. సీనియర్ సిటిజన్లకు అన్ని కాలవ్యవధులపై అదనంగా 0.50 శాతం ఎక్కువ వడ్డీ వర్తిస్తుంది. 7-30 రోజుల డిపాజిట్లపై 4శాతం వడ్డీ, 31-90 రోజులకు 5.25శాతం వడ్డీ, 91-180 రోజులకు 6 శాతం, 181-270 రోజులకు 6.25 శాతం, 271 రోజుల నుంచి యేడాది డిపాజిట్లపై 6.50శాతం, యేడాది నుంచి 443 రోజుల డిపాజిట్లపై 7శాతం వడ్డీని బ్యాంకు ఇస్తుంది. అత్యధికంగా 444 రోజుల కాలవ్యవధి కలిగిన డిపాజిట్లకు 7.50శాతం వడ్డీ ఇవ్వనుంది. 445-554 రోజుల డిపాజిట్లకు 7శాతం, 555 రోజుల డిపాజిట్లకు 7.25శాతం, 556 రోజుల నుంచి 3యేళ్లకు 7శాతం, 3-6 యేళ్లకు 6.25శాతం వడ్డీని బ్యాంకు ఇవ్వనుంది.

# ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ యూజర్లకు షాక్..

**శాన్‌ఫ్రాన్సిస్కో, ఫిబ్రవరి 20:** ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్‌ల మాతృసంస్థ మెటా సంచనల నిర్ణయంతో ముందుకు వచ్చింది. ట్విట్టర్ మాదిరిగానో ప్రీమియం వెరిఫికేషన్ సేవను ప్రకటించింది. సోషల్ మీడియా దిగ్గజం ప్రీమియం సేవలను ప్రారంభించడంతో ఇకపై యూజర్లకు భారం పెరగనుందని తెలుస్తోంది. అయితే ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వినియోగదారులు బ్లూ టిక్ వెరిఫైడ్ అకౌంట్ పొందాలంటు ఇంటర్నెట్ బ్రౌజర్ యూజర్లు 11.99 డాలర్లు అంటే రూ.993 చెల్లించాల్సి ఉంటుంది. ఇదే సమయంలో ఐఒఎస్ యూజర్ల కోసం రుసుము 14.99 డాలర్లు అంటే రూ.1,241గా మెటా నిర్ణయించింది. మెటా తన ప్రీమియం వెరిఫికేషన్ సేవలను ప్రస్తుతం ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో అందుబాటులోకి తెచ్చింది. త్వరలోనే ప్రపంచవ్యాప్తంగా ఇతర దేశాల్లో ఈ సర్వీసులను ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ నుంచి దీనికి సంబంధించి ఇప్పటికే ఒక సందేశం వెలువడింది. మైక్రో-బ్లాగింగ్ ప్లాట్ ఫామ్ ట్విట్టర్ ఇప్పటికే రెవెన్యూ పెంచుకునేందుకు సబ్‌స్క్రిప్షన్ సర్వీసులను అందుబాటులోకి తెచ్చింది. క్రియేటర్లు, బిజినెస్‌లు, దాని కమ్యూనిటీతో సహా ప్రతి ఒక్కరి కోసం విలువైన సబ్‌స్క్రిప్షన్‌ను రూపొందించాలనుకుంటున్నట్లు మెటా పేర్కొంది. పాత పద్ధతి ద్వారా ధృవీకరించబడిన వినియోగ దారులు వారి బ్యాడ్జ్‌ని కలిగి ఉంటారని మెటా స్పష్టం చేసింది. ఈ వారం మెటా వెరిఫైడ్‌ని ప్రారంభించింది. ఇందుకోసం స్థానిక ప్రభుత్వ ఐడితో యూజర్లు తమ ఖాతాను ధృవీకరించుకునేందుకు వెసులుబాటు కల్పించింది.



# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు వారం ప్రారంభంలోనే నష్టాల్లో ముగిసాయి. ఉదయం లాభాల్లో కొనసాగిన సూచీలు, మధ్యాహ్నం కాస్త నష్టాల నుంచి కోలుకున్నప్పటికీ, ప్రధాన సూచీలు కీలక మద్దతు స్థాయిలకు దిగువనే ముగిసాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ మరోసారి వడ్డీరేట్లు పెంచుతుందన్న భయాలు ఇన్వెస్టర్ల అప్రమత్తతకు కారణమయ్యాయి. దీంతోదేశీయంగా ఆటో, ఐటిరంగాలు మినహా మిగిలిన రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి కారణంగా సూచీలు నేలచూపులు చూశాయి. సోమవారం చివరికి సెన్సెక్స్ 311 పాయింట్లు క్షీణించి 60,692 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ 100 పాయింట్లు క్షీణించి 17,845పాయింట్ల వద్ద ముగిసింది. దివీస్ ల్యాబ్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, టెక్ మహీంద్రా, హిండాల్కో, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, సిప్లా, బిపిసిఎల్, బ్రిటానియా, మారుతి సుజుకీ, హెచ్‌డిఎఫ్‌సి, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకుయుపిఎల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఆటో, ఐటి షేర్లు మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లు నష్టాలను చవిచూశాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ 9పైసలు పుంజుకొని రూ.82.73గా ఉంది.



## వాణిజ్యం

# పాక్‌లో ఆటోమొబైల్ పరిశ్రమలు మూసివేత!

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 20:** ఇప్పటికే తీవ్ర ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న పాకిస్థాన్ పరిస్థితి మరింత దిగజారుతోంది. ఇప్పటికే నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతుండగా, ఇప్పుడు పరిశ్రమలు కూడా మూతపడుతున్నాయి. దీంతో వేలమంది ఉద్యోగాలు కోల్పోయే ముప్పు ఏర్పడింది. ఆర్థిక ఇబ్బందుల వల్ల ముడి పదార్థాలు దిగుమతి చేసుకోలేక పలు కంపెనీలు ఇప్పటికే పాకిస్థాన్‌లో కార్యకలాపాలు నిలిపివేశాయి. సుజుకీ మోటార్ కార్పొరేషన్ మరికొన్ని రోజుల పాటు కార్యకలాపాలు నిలిపివేస్తున్నటు ప్రకటించింది. తాజాగా టైర్లు, ట్యూబ్‌లు తయారు చేసే ఘంధారా టైర్, రబ్బర్ కంపెనీ తమ ప్లాంట్‌ను మూసివేస్తున్నట్లు చెప్పింది. ముడిసరుకు దిగుమతికి ఇబ్బందులు, వాణిజ్య బ్యాంకుల నుంచి కన్‌సైట్‌మెంట్ క్లియరెన్స్



పొందడానికి అడ్డంకులు ఎదురవుతున్న కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఈ రెండు కంపెనీలు కేవలం ఉదాహరణలే. ఫెర్టిలైజర్స్, స్టీల్, టెక్స్‌టైల్స్ రంగాలకు చెందిన అనేక పరిశ్రమలు పాకిస్థాన్‌లో కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశాయి. పాకిస్థాన్ విదేశీ కరెన్సీ నిల్వలు 3.19 బిలియన్ డాలర్లే ఉండడంతో దిగుమతులకు నిధులు సమకూర్చలేకపోతుంది. నౌకాశ్రయాల్లో వేలాది కంటైనర్ల సరఫరా నిలిచిపోయింది. పరిశ్రమల ఉత్పత్తి ఆగిపోయింది. వేల మంది ఉద్యోగాలు ప్రమాదంలో పడ్డాయి. పరిశ్రమలు మూతపడితే నిరుద్యోగం పెరిగి ఆర్థిక వృద్ధిపై మరింత ప్రతికూల ప్రభావం పడుతుందని పాక్‌నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ స్థాయిలో పరిశ్రమలు మూతపడడం గతంలో ఎప్పుడూ జరగలేదన్నారు. సుజుకీతోపాటు హోండామోటార్,టొయోటా మోటార్ కూడా కొద్ది వారాల క్రితమే కార్యకలాపాలు నిలిపివేశాయి. దీంతో పాకిస్థాన్‌లో కార్ల సేల్స్ జనవరిలో 65శాతం క్షీణించాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.